మన సమగ్ర ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY




| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 07.08.2026 | సంపుటి : 01 | సంచిక : 216 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 07.08.2026 | Volume : 01 | Issue :216 | Pages : 12 | Cost : 2/- |



## 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

**అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యం**

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణలో నూతన పీడీఎస్ రేషన్ కార్డుల పంపిణీకి ప్రభుత్వం తుది ముహూర్తం ఖరారు చేసింది. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ

మిగతా2లో...

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

- నైనీ గనుల నుంచి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గురాక
- రజైపూర్ వద్ద రైలుకు స్వాగతం పలికిన అధికారులు
- బొగ్గు రాకపై డిప్యూటి సిఎం భట్టి ఆనందం



**మంచిర్యాల,ఆగస్టు 6:** సింగరేణి చరిత్రలో మరో మైలురాయి చేరింది. ఒడిశాలోని సింగరేణి నైనీ గని నుంచి తొలి బొగ్గు రైల్వే వ్యాగన్ తెలంగాణకు చేరింది. మంచిర్యాల జిల్లా జైపుర్ సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రానికి బొగ్గు రైలు చేరుకుంది. సింగరేణి అధికారులు రైలుకు ఘన స్వాగతం పలికారు. 59 వ్యాగన్ల ద్వారా 4 వేల టన్నుల జీ-10 గ్రేడ్ బొగ్గు వచ్చింది. ఈసందర్భంగా సింగరేణి యాజమాన్యం, కార్మికులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిగతా2లో...



## సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్,ఆగస్టు 6 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా2లో...

## కృష్ణా నీటి వాటాలను తేల్చంది

**అమరావతి,ఆగస్టు 6 :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ ఎంబీ) ఛైర్మన్‌కు ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. కృష్ణా జలాల అంశంపై చర్చించేం దుకు బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కోరారు. శ్రీశైలం, సాగర్‌లో అందుబాటులో ఉన్న నీటిలో ఏపీ,

మిగతా2లో...




**- బోర్డు సమావేశం ఏర్పాటు చేయాలని కోరిన ఎపి**

## అగ్ని-4 పరీక్ష విజయవంతం

**భువనేశ్వర్,ఆగస్టు 6 :** భారత్ మరో కీలక క్షిపణి పరీక్షను విజయవంతంగా పూర్తి చేసింది. అగ్ని-4 బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా ప్రయోగించింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ పరీక్షా కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించినట్లు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ గురువారం (ఆగస్టు 6) వెల్లడించింది ఈ ప్రయోగాన్ని స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఆధ్వర్యంలో

మిగతా2లో...



# విద్య వ్యాపార వస్తువుగా మారింది

- ఎల్‌కెజికే లక్షల్లో ఫీజులు దండుకుంటున్నారు
- నిరుద్యోగం, ఫీజుల దోపిడీ,ప్రభుత్వ వ్యవస్థల నిర్వీర్యంపై పోరు
- క్యా బోల్తీ  పబ్లిక్ పేరిట...దేశ వ్యాప్త పర్యటనలు
- ప్రెజర్ గ్రూపుగా పనిచేసేందుకే నిర్ణయం
- కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే



**ముంబై,ఆగస్టు 6 :**కాక్రోచ్ జనతా పార్టీవ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే దేశవ్యాప్తంగా 'క్యా బోల్తీ పబ్లిక్' అంటే ప్రజలు ఏమంటున్నారు... పేరుతో కొత్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. నిరుద్యోగం, విద్యా సంస్కరణలు, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రజల వద్దకు తీసుకెళ్తామని ఆయన తెలిపారు. విద్యార్థి నిరసనలతో దేశం దృష్టి

మిగతా2లో...



## బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

- రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 :**ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల '

మిగతా2లో...

## తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

- కెసిఆర్ పట్టుదలపై నమ్మకంతో వెన్నంటి వచ్చారు
- జయంతి సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్



**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్‌కు మించి దక్షత, కమిట్‌మెంట్, తెలంగాణ సాధించాలనే మొండితనం ఉన్న నాయకుడిని ఒక్కరిని చూపించండి.. నేను మీ వెంబడి నడుస్తా అని అనేవారని, ఆయన మొహమాటం కూడా పడేది కాదని గుర్తు చేసుకున్నారు.దేవేందర్ గౌడ్ పార్టీ పెడితే వెళ్లి మీరు పోవొద్దు సార్ కేసీఆర్‌తో అసోసియేట్ అయి ఉన్నరని అంటే జయశంకర్ సార్ ఒక మాట చెప్పిండు.. ఎన్ని పార్టీలు వస్తే అంత మంచిది ఏం కాదు.. తెలంగాణ రాష్ట్రం రావాలే.. ఆ రాష్ట్రం వచ్చే క్రమంలో

మిగతా2లో...

# ి ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

## - గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి



**ఖమ్మం,ఆగస్టు 6 :**ల్లా ఏదులాపురం మున్సిపాలిటీ గుదిమళ్లలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేశారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆసరా పెన్షన్లు అందజేస్తామని ఆయన కీలక ప్రకటన చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, అర్హత కలిగిన ప్రతి లబ్దిదారుడికి నెలకు నిర్ణీత ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వ పథకం ద్వారా వృద్ధులు, విధవలు, నేత కార్మికులు, కల్లు గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ బాధితులకు నెలకు రూ. 2,016 చొప్పున పింఛను అందజేస్తున్నారు. అలాగే దివ్యాంగులకు, తీవ్రమైన శారీరక రుగ్మతలు ఉన్నవారికి నెలకు రూ. 4,016 లభిస్తోంది. అంతేకాకుండా ÷ల్ల÷లేరియా బాధితులకు కూడా ప్రతి నెలా రూ. 2,016 ఆర్థిక సాయం అందుతోంది. సమగ్ర భూ సర్వే చేపట్టి 'భూ భారతి' ద్వారా లబ్దిదారులకు డిజిటల్ మ్యాప్‌తో సహా భూమి హక్కు పత్రాలు అందజేసే బాధ్యతను

మిగతా2లో...




## విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

**- అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్**



## జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,ఆగస్టు 6 :** ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ

మిగతా2లో...

# సింగరేణి చరిత్రలో మరో మైలురాయి

(మొదటి పేజీ తరువాయి)

శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైందన్నారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి ఒడిశాలోని నైనీ బ్లాక్ నుంచి బొగ్గు చేరుకుంది. ఈ పరిణామంప పట్ల తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మక ఘట్టమని అభివర్ణించారు. గురువారం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు నైనీ బ్లాక్ నుంచి బొగ్గు లోడ్‌తో రైల్వే వ్యాగన్ వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందించారు. రాష్ట్రంలో విద్యుత్ లోటు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.దేశ అవసరాలకూ సింగరేణి బొగ్గు కీలకమని గుర్తు చేశారు. కొత్త కోల్ బ్లాకుల కోసం ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణిని కాపాడుకుం టామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నైనీ గనుల నుంచి బొగ్గు రాకతో సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌కు ఆ కొరత తీరిందని వివరించారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కి రైలు వ్యాగిన్ చేరుకోగానే.. ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. 9 బాక్స్ వ్యాగన్లలో మొత్తం 4,000 టన్నుల జీ–10 రకం బొగ్గు ఒడిశాలోని నైనీ గని నుంచి గురువారం ఉదయం జైపూర్‌కు చేరుకుంది. సింగరేణి కాలరీస్ నుంచి 136 ఏళ్ల చరిత్రలో తొలిసారిగా రాష్ట్రం వెలుపల ఉన్న గని నుంచి బొగ్గు ఉత్పత్తిని సాధించి సొంత థర్మల్ ప్లాంట్‌కు రవాణా చేయడం ఇదే తొలిసారి. ఈ ప్రాజెక్టు విజయవంతం కావడం వెనుక రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అలుపెరగని కృషి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. అనుమతుల సాధనలో ఎదురైన ఎన్నో అడ్డంకులను పటాపంచలు చేస్తూ ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారని పేర్కొంది. అనుమతుల కోసం భట్టి విక్రమార్క స్వయంగా రెండుసార్లు ఒడిశా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 2024 జులైలో ఒడిశా ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి, ఆటంకాలన్నీ తొలగించారని సర్కార్ స్పష్టం చేసింది. అనంతరం 2025 ఏప్రిల్ 16న నైనీ గనిలో బొగ్గు ఉత్పత్తిని వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం ప్రారంభించారు. ఆ శ్రమ ఫలితంగా నైనీ గని నుంచి బయలుదేరిన తొలి రైలు 1,131 కిలోమీటర్లు ప్రయాణించి తెలంగాణ గడ్డపైకి చేరుకుంది. 59 బాక్స్ వ్యాగన్ల ద్వారా ఏకంగా 4 వేల టన్నుల అత్యుత్తమ జీ–10 గ్రేడ్ నాణ్యమైన బొగ్గు సింగరేణి థర్మల్ కేంద్రానికి చేరింది. కేంద్ర బొగ్గు శాఖ 2015 ఆగస్టు 13న సింగరేణికి కేటాయించిన ఈ నైనీ గని, మొత్తం 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వల సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ గని జీవితకాలం 36 సంవత్సరాలు కాగా, ఏడాదికి కోటి టన్నుల (10 మిలియన్ టన్నులు) ఉత్పత్తి సామర్థ్యంతో నడవనుంది. నైనీ నుంచి నాణ్యమైన బొగ్గు రాకతో తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో ఇకపై ఎలాంటి ఆటంకాలు ఉండవని, భవిష్యత్తు తరాలకు నిరంతర ఉచిత, నాణ్యమైన విద్యుత్ అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని స్పష్టమవుతోంది. సింగరేణి కీర్తి కిరీటంలో ఈ నైనీ బొగ్గు గని మరో వజ్రంగా నిలిచిపోనుంది.

# తెలంగాణ కోసం కడవరకు తపించిన జయశంకర్ సార్

(మొదటి పేజీ తరువాయి)

నేను వాళ్లకు తెలంగాణ కోసం స్పర్థ లేకుండా, సమాంతరంగా పనిచేయండి.. ఒకరికి ఒకరు కలహిం చుకోకండి.. ఎవరు చేసిన అల్టిమేట్‌గా మీరందరూ కోరుతున్నది తెలంగాణెళి కదా..చెప్పి వస్తనన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఎన్ని కొత్త పార్టీలు పుట్టినా, వారికి తాత్కాలిక భావసారూప్యత లేకపోయి నా, లక్ష్యసారూప్యత ఉండాలని బలంగా వాదించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో మళ్లీ నీళ్లకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణకు సంబంధించిన 7 ప్రాజెక్టులను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ప్రభుత్వం అడుగుతుంది. ఢిల్లీ పార్టీ చేతుల్లో జుట్టు ఉంటే వాళ్లు ఆడించినట్లే ఆడాలి. అదే తెలంగాణ కోసం పుట్టిన పార్టీ అధికారంలో ఉంటే ఆ పరిస్థితి ఉంటుందా..? అని కేటీఆర్ అడిగారు. లోక్‌సభలో తెలంగాణ విభజనను పాకిస్తాన్‌తో పోలిస్తే ఒక్క బీజేపీ, కాంగ్రెస్ ఎంపీ అయినా మాట్లాడిండా..? అదే మనవాడు ఉంటే గల్లా పట్టి అడిగేవాడని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత 75వ సారి ఇవాళ ఆయన ఢిల్లీలో ఉన్నడు. ముఖ్యమంత్రి అయి 32 నెలలు కూడా కాలేదు.. రేపటితోనో, ఎల్లుండితోనో అవుతయి. కానీ 13 రోజులకోసారి ఢిల్లీ పోతడు.. 2,3 రోజులు అక్కడు ంటడు. దేహీ దేహీ అని ఈ రోజు అక్కడ యాచిస్తున్నడు. అందుకే జయశంకర్ సార్ ఢిల్లీకి సామంతులుగా ఉండొద్దు.. స్వతంత్రులుగా ఉండాలే అని కోరుకున్నరని అన్నారు. ఎన్నటికైనా స్వీయ రాజకీయ అస్థిత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష. తెలంగాణ కోసం ఒక స్వీయ రాజకీయ అస్థిత్వ పతాక ఉండాలే. ఎన్నటికైనా తెలంగాణ కోసం ఎలాంటి రాజీ లేకుండా ఎవరితో కాంప్రమైజ్ కాకుండా గొంతు విప్పితే ఒక సింహం లాగా గర్జించే విధంగా కేసీఆర్ తీరుగా గొంతు ఉండాలే.. అందుకే కాంగ్రెస్‌లో కలవొద్దు అని గట్టిగా వాదించిన నాయకుడు, మహానుభావుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కేటీఆర్ అన్నారు.

# బస్తీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ

**బీసీలను మభ్యపెడుతున్న కాంగ్రెస్, బీజేపీ**

**బీసీ బిల్లుకు చట్టబద్ధత వచ్చే వరకు**

**పల్లె నుంచి ఢిల్లీ దాకా పోరాటం:**

**టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత**

**దిల్‌సుఖ్‌నగర్,ఆగస్టు 6 :** సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి హైదరాబాద్ బస్తీల్లో కుస్తీ.. ఢిల్లీ గల్లీల్లో దోస్తీ చేస్తున్నారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం టీఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) ఆధ్వర్యంలో 'సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ' నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ.. బీసీ రిజర్వేషన్లపై క్రెడిట్ కొడదామనుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా పార్లమెంట్‌లో చట్టం చేయించొచ్చని, అలా చేయకుండా బీసీలను మభ్యపెడుతున్నారని అన్నారు.

తెలంగాణలో బీసీల జనాభా 60 శాతానికి పైగా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికే పరిమితం చేయడం ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించకుండా అన్ని పార్టీల అగ్రవర్ణ నాయకులు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉన్నట్టే బీసీలకు కూడా రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లు చట్టబద్ధత వచ్చే వరకు తెలంగాణ రక్షణ సేన పల్లె నుంచి పట్టణం దాకా, హైదరాబాద్ గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరుబాట పడుతుందని స్పష్టం చేశారు.సామాజిక తెలంగాణ కోసం రాజకీయాలకతీతంగా బీసీలకు బేషరతుగా అందరూ మద్దతు తెలపాలన్నారు. సామాజిక ఉద్యమాలకు నాంది పలికిన సాహూల్ మహారాజు, సిద్ధార్థుడు, మహాత్మ జ్యోతిబా పూలే, అంబేద్కర్ తదితరుల ఆశయాల సాధన కోసం టీఆర్ఎస్ రాజీలేని పోరాటం చేస్తుందని చెప్పారు. అగ్ర కులాలే కాదు అణగారిన తరగతుల్లోనూ అధిక సంపన్నులు ఉన్నారని, అయితే అటువంటి వారితో ఆయా తరగతులకు కూడా న్యాయం జరగడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల్లో కొంతమంది సంపన్ను లున్నా 90 శాతం మంది పేదరికం అనుభవిస్తున్నారని తెలిపారు. మైనారిటీలు, క్రైస్తవులకు హక్కులు, సంక్షేమం కోసం పాలకులు కృషి చేయాలని డిమాండ్ చేశారు.

# విద్య వ్యాపార వస్తువుగా మారింది

(మొదటి పేజీ తరువాయి)

ఆకర్షించిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కీలక ప్రకటన చేసింది. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు 'క్యా బోల్తీ పబ్లిక్' పేరిట జాతీయస్థాయి ప్రచారం నిర్వహిస్తామని వెల్లడించింది. ప్రజల ఆందోళనలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవడం, అభిప్రాయాలను తీసుకోవడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని స్పష్టం చేసింది. సెప్టెంబర్ నుంచి దేశవ్యాప్తంగా పర్యటించి ప్రతి ఒక్కరితోనూ మమేకమవుతామని తెలిపారు. సీజేపీ ఒక రాజకీయ పార్టీగా మారకుండా ఒక ఒత్తిడి బృందంగానే కొనసాగుతుందని దీప్కే ప్రకటించారు. మహారాష్ట్రలో నిర్వహించిన పార్టీ ప్రధాన బృంద సమావేశం అనంతరం దీప్కే ఈ ప్రకటన చేశారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేయాలనే ఉద్దేశం లేదని, ప్రజల తరఫున ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చే ప్రెషర్ గ్రూప్‌గా పనిచేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. దేశ యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, ప్రభుత్వ పాఠశాలల నాణ్యత, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో తగ్గుతున్న విశ్వాసం వంటి అంశాలపై ఉద్యమాన్ని మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో విద్యార్థులు, యువత, సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రోజు మన దేశంలో సంస్థాగత జవాబుదారీతనం ప్రమాదకర స్థితిలో ఉంది. ఇది మన ప్రజాస్వామ్యానికి ఒక ప్రమాదకర సంకేతం. గతంలో ఓటర్లు ప్రభుత్వాన్ని ఎన్నుకునేవారు. ఈ రోజు ఎవరు ఓటు వేయాలో ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. ప్రజాస్వామ్యం ఇలా పనిచేయదు. మనం ఎన్నికల సంఘం జవాబుదారీతనాన్ని సరిదిద్దాలి. మనం ఇది చేసేంత వరకు దేశంలో ఎన్నికల అవకతవకలు కొనసాగుతాయి' అని దీప్కే పేర్కొన్నారు. నిరుద్యోగం దేశంలో ఒక ప్రధాన సమస్య అని, దీనిని దేశవ్యాప్త సమస్యగా పరిగణిస్తామని దీప్కే తెలిపారు. భారతీయ కుటుంబాలకు నాణ్యమైన విద్య రోజురోజుకూ భారంగా మారుతోందని, అందుకే ఆ అంశంపైనే తొలుత తాము దృష్టిసారిస్తామని సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే తెలిపారు. సెప్టెంబర్ నుంచి ప్రజల్లోకి వెళ్తామని మీడియా వేదికగా తెలియజేశారు. ఒకటో తరగతికే ఫీజులు రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల వరకు చెల్లించాల్సి వస్తోంది. కొన్ని పాఠశాలల్లో ఇంకా ఎక్కువే ఫీజులు ఉంటున్నాయి. మధ్యతరగతి కుటుంబాలు ఆ మొత్తాన్ని ఎలా భరిస్తాయి. ఈ ఖర్చుల వల్ల ప్రజలు అప్పులు చేయాల్సిన పరిస్థితి వస్తోంది.

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ చెప్పిన ప్రకారం.. విద్య ప్రాథమిక హక్కు. గత కొన్నేళ్లుగా అది ఒక వ్యాపారంగా మారిపోయిందని దీప్కే ఆందోళన వ్యక్తంచేశారు. తమ ప్రచారంలో పాల్గొనాలనుకునేవారు అధికారిక క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేయాలని సూచించారు. ఆ క్యూఆర్ కోడ్‌లను మీడియా సమావేశంలో ప్రదర్శించారు. సభ్యత్వం పూర్తిగా ఉచితమని చెప్పారు. మోసపూరిత చెల్లింపు అభ్యర్థనల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవస్థలు ప్రజలకు జవాబుదారీగా ఉండేలా... ఒత్తిడి తెచ్చే సంస్థగా సీజేపీ పనిచేస్తుందని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు. రాజకీయ పార్టీల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రజలు ఉదయం ఒక పార్టీకి ఓటేస్తే సాయంత్రంకల్లా మరో పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని ఆయన అన్నారు.

# విద్యార్థులతో రాహుల్ సభకు ఆటంకం

**- అనుమతి రద్దుపై మండిపడ్డ రాహుల్**

**న్యూఢిల్లీ,ఆగస్టు 6 :** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించాల్సిన సమావేశానికి అనుమతి రద్దు కావడం వివాదంగా మారింది. ఆగస్టు 8న జరగాల్సిన 'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి రెండు రోజుల ముందే వేదిక అనుమతిని రద్దు చేశారు.

ఈ కార్యక్రమం జరగాల్సిన కేపీ గ్రౌండ్ యజమాని అయిన కాయస్థ పాఠశాల ట్రస్ట్.. అలహాబాద్ హైకోర్టు ఆదేశాలను కారణంగా చూపిస్తూ అనుమతిని వెనక్కి తీసుకుంది.

'ఛాత్రోంకి గూంజ్' కార్యక్రమానికి అనుమతి రద్దు చేయడంపై రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తనను అడ్డుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అయితే, తనను ఎవరూ ఆపలేరని, విద్యార్థుల సమస్యలపై తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అలహాబాద్ విశ్వవిద్యాలయంలో ఫీజుల పెంపు, సీట్ల తగ్గింపుకు వ్యతిరేకంగా విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం పోరాడుతున్నారని రాహుల్ తెలిపారు. వారి సమస్యలను వినకుండా వారిపై కేసులు పెడుతు న్నారని ఆరోపించారు.

యువత గొంతును అణచివేయడమే ప్రభుత్వ విధానమని, ప్రశ్నిస్తే లాఠీ దెబ్బలు, నిరసన చేస్తే కేసులు, మాట్లాడితే కఠిన చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకోవడానికి తాను ప్రయాగ్‌రాజ్‌కు రావాలని నిర్ణయిం చుకున్నప్పటి నుంచి తన కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. విద్యార్థుల గొంతుకు ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా విద్యార్థులకు అండగా ఉంటానని రాహుల్ స్పష్టం చేశారు.

# కృష్ణా నీటి వాటాలను తేల్చండి

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ వాటాలు ఖరారు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరముందని ఏపీ ప్రభుత్వం అభిప్రాయపడింది. రెండు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరింది. నీటి వాటాల సింగిల్ పాయింట్ అజెండాతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. బోర్డు లేదా త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని విజ్ఞప్తి చేసింది.

# అగ్ని-4 పరీక్ష విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. పరీక్ష సందర్భంగా క్షిపణికి సంబంధించిన అన్ని ఆపరేషనల్, సాంకేతిక ప్రమాణాలను విజయవంతంగా అందుకున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. అగ్ని శ్రేణి క్షిపణులు భారత వ్యూహాత్మక రక్షణ సామర్థ్యంలో కీలకమైనవి. అగ్ని–4 సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను చేరుకోగల సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణి.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

(మొదటి పేజీ తరువాయి)

గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026–27 నుంచి 2035–36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.

# జయశంకర్ సార్‌కు సిఎం రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అర్హులకు ఆహార భద్రతను విస్తరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బృహత్తర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1.05 కోట్ల కొత్త, ల్యామినేటెడ్ రేషన్ కార్డులను అర్హులకు అందించనున్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి స్వయంగా ఈ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ పక్రియ మొదలవుతుంది. స్వాతంత్య్ర దినోత్సవం రోజున మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఈ పంపిణీ కార్యక్రమాలు సాగుతాయి. కార్యక్రమం సజావుగా సాగేందుకు ప్రతి నియోజకవర్గంలో పంపిణీ పర్యవేక్షణ బాధ్యతలను ప్రభుత్వం ఆర్డీవోలకు అప్పగించింది. స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ వేడుకలు జరగనున్నాయి. కార్డుల సేకరణకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేదికల వద్ద మౌలిక వసతులు, తాగునీరు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పంపిణీ పూర్తయిన వెంటనే సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

# సచివాలయం ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీ సంజయ్ జాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సచివాలయ ఆవరణలోని శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన పూజల్లో ప్రధాన కార్యదర్శి పాల్గొని రాష్ట్ర ప్రజలు సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బోనాలను సమర్పించగా, పోతరాజుల విన్యాసాలు, డప్పుల వాయిద్యాలు, వివిధ వేషధారణలతో కళాకారుల ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో ఉద్యోగులు, అధికారులు ఉత్సవాల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ప్రధాన కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రంలో సుభిక్షం, శాంతి, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇళ్లు పేదలకు వరం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వమే తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనర్హుల వద్ద ఉన్న పాస్ పుస్తకాలను రద్దు చేస్తామని, అర్హులైన పేదలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు. అలాగే రెండు మూడు రోజుల్లోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పక్రియను ప్రారంభిస్తామని పేర్కొన్నాడు. అంతే కాకుండా.. రాబోయే మొదటి పంటకే సాగునీరు అందిస్తామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం పేదల భరోసా కోసం నిరంతరం శ్రమిస్తుందని ప్రజలు ఎవరూ అధైర్యపడకూడదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు.

# కొత్త తెల్ల రేషన్ కార్డులకు ముహూర్తం ఖరారు




**హైదరాబాద్,ఆగస్టు 6 :** తెలంగాణలో తెల్లరేషన్ కార్డుల పంపిణీకి ముహూర్తం ఖరారైంది. ఆగస్టు 15 నుంచి కొత్త తెల్ల రేషన్ కార్డుల పంపిణీ చేయనున్నట్లు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.అర్హులైన 1.05 కోట్ల మంది పేదలకు కొత్త రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. ఆగస్టు 15న సంగారెడ్డిలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అదే రోజున మొత్తం 119 నియోజకవర్గాల్లో ఒకేసారి రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని చెప్పారు.

## అందోల్--జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు





**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 06 (జోగిపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమ ప్రధాన భావజాల కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా అందోల్--జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి, స్వాభిమానానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరువలేనివని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహిస్తూ ఆయన సేవలను స్మరించుకుంటున్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణ రెడ్డి, వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మున్సిపల్ కమీషనర్ తిరుపతి కౌన్సిలర్లు రామకృష్ణ,నేనావత్ మేఘరాణి,నాగారత్నము గౌడ్,జ్యోతి ప్రదీప్ గౌడ్,మంజుల శ్రీకాంత్, రేఖ ప్రవీణ్, శోభ నారాయణ గౌడ్ శశిరేఖ అనిల్,కో ఆప్షన్ మెంబెర్స్ ముంతాజ్ బేగం అగ్బర్, జీషన్ ,టీపీవో నిహాల్ రెడ్డి, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ సార్ జయంతి వేడుకలు







**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 6:**పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్మన్ నూగిల్ల మల్లయ్య మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంత బలాన్ని అందించిన మహనీయుడని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంతో పాటు అంతకుముందు జరిగిన ముల్కీ ఉద్యమంలోనూ ఆయన చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా అనేక గ్రంథాలు రచించి, తన జీవితాన్ని ఉద్యమానికే అంకితం చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని చూడకముందే 2011 జూన్ 21న ఆయన మరణించడం రాష్ట్ర ప్రజలకు తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, సీనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, అకౌంటెంట్ నాగమణి, జూనియర్ అసిస్టెంట్లు జనార్ధన్, రమాకాంత్, సురేందర్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ఆచార్య ప్రొ.కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు

- తెలంగాణా సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ -ఎస్ ఐ వెంకట్రాజం



**ప్రజావాణి వేములవాడ టౌన్ 6 ఆగస్టు 2026** వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్లో ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం ఆయన చిత్ర పటానికి పోలీస్ సిబ్బందితో కలసి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ.. సిద్ధాంతకర్తగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం తన జీవిత కాలం రాష్ట్ర సాధనకే త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను ప్రపంచానికి చాటిచెప్పి ఉద్యమ స్ఫూర్తితో ప్రజలను చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం, స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్స్ బాపు రెడ్డి,శంకర్ కానిస్టేబుల్ లు నరహరి,రాజశేఖర్,సంతూ,లతీఫ్, వినయ్, దేవరాజం హోమ్ గార్డ్ ఇలియాస్ పాల్గొన్నారు..

## జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : మున్సిపల్ కమిషనర్ లోకేష్

- వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 6 ఆగస్టు 2026:**వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆచార్య జయశంకర్ సార్ చేసిన కృషి, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలు, సిద్ధాంతాలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జయశంకర్ సార్ కలలు కన్న సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన మహనీయుడిగా జయశంకర్ సార్‌ను కొనియాడిన అధికారులు, ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారా నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్‌పూర్--బంధంకొమ్ము రోడ్డుకు మోక్షం ఎప్పుడూ?.. మంజూరైనా ముందుకు కదలని పనులు

- మౌలిక సదుపాయాల కొరత.. గుంతలతో దయనీయమైన రహదారి, వీధి దీపాలు లేక ప్రజల అవస్థలు





**అమీన్‌పూర్, ఆగస్టు 6 (ప్రజావాణి):**వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో అమీన్‌పూర్ ఒకటిగా గుర్తింపు పొందుతోంది. ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో పనిచేసే ఉద్యోగులు అధిక సంఖ్యలో ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నప్పటికీ, కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా అమీన్‌పూర్--బంధంకొమ్ము ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారింది. ప్రభుత్వం ఈ రహదారి అభివృద్ధి పనులను నిధులు మంజూరు చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డంతా భారీ గుంతలతో నిండిపోయి, వాహనదారులు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇదే రహదారిపై తగిన వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణం మరింత ప్రమాదకరంగా మారింది. గుంతలు కనిపించక తరచూ ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. ప్రతిరోజూ వేలాది మంది ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు ఈ రహదారిని వినియోగిస్తున్నప్పటికీ, సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగుతుండటంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్‌కు తగిన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించడంతో పాటు గుంతలను పూడ్చి, వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## తల్లిదండ్రుల ఋణం- ఎన్నటికీ తీర్చలేనిది...

- యం మాతా పితరో క్లేశం సహేతే సంభవే నృణామ్।
- నతస్య నిష్కృతిఃశక్యా కర్తుం వర్షశతైరపి॥
- ఈ సృష్టిలో మనకు ప్రత్యక్ష దైవాలు తల్లిదండ్రులే.
- మాతృదేవో భవ..పితృ దేవో భవ.
- స్వర్ణగిరి ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు.






**ఆగస్టు 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**మనకు జన్మనివ్వడం మాత్రమే కాదు , సద్గు ణాలను అలవర్చడం , సంస్కారాన్ని నేర్పించడం, ధర్మమార్గంలో నడి పించడం , సమాజంలో గౌరవ ప్రదమైన జీవితాన్ని గడపడానికి అవసరమైన విలువలను అందించడం వారి పవిత్రమైన కర్తవ్యం. తల్లి తన ప్రేమతో , తండ్రి తన బాధ్యతతో సంతానాన్ని సంరక్షిస్తారు.సంతానం సుఖ సంతోషాలు , అభ్యున్నతి , శ్రేయస్సు కోసం వారు తమ స్వార్థాన్ని పక్కనబెట్టి ఎన్నో త్యాగాలు చేస్తారు. వారి ప్రేమకు హద్దు లుండవు.
వారి ఆప్యాయతకు అంతులేదు..వారి ఆశీర్వాదానికి సాటిలేదు...
అందుకే శ్రీకృష్ణ పరమాత్మ ఈ శ్లోకం ద్వారా "తల్లి దండ్రులు సంతానం కోసం అనుభవించిన కష్టాలకు ప్రతిగా వంద సంవత్స రాలు సేవ చేసినా వారి ఋణాన్ని పూర్తిగా తీర్చడం సాధ్యం కాదు" అని ఉపదేశించాడు.
వేదం మనకు "మాతృదేవో భవ। పితృదేవో భవ।" అని ఆజ్ఞాపించింది...
తల్లిని దేవతగా , తండ్రిని దేవుడిగా భావించి సేవించడం సనాతన ధర్మం. తల్లి దండ్రుల సేవలోనే దైవసేవ దాగి ఉంది. వారిని గౌరవించడం , వారి మాటను ఆదరించడం , వృద్ధాప్యంలో ప్రేమతో సేవించడం ప్రతి సంతానపు పరమధర్మం.
ధర్మశాస్త్రాలు చెబుతున్న ప్రకారం , తల్లిదండ్రుల మనస్సును సంతోష పరిచిన వారిపై దేవతల అనుగ్రహం , పితృదేవతల కృప , భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ నిలిచి ఉంటాయి. తల్లి దండ్రుల ఆశీర్వాదం జీవితం మొత్తం శుభ మార్గంలో నడిపించే దివ్యశక్తి. మనం దేవాలయాలకు వెళ్లి దేవుణ్ణి ఆరాధిస్తాం. అయితే మన ఇంట్లోనే ఉన్న తల్లిదండ్రులను గౌరవించి , సేవించడం కూడా అదే దైవారాధన అని సనాతన ధర్మం బోధిస్తోంది. వారి సంతోషంలోనే మన శ్రేయస్సు ఉంది..వారి ఆశీర్వాదంలోనే మన జీవిత విజయానికి బలమైన పునాది ఉంది.
ఆధ్యాత్మిక సందేశం...
తల్లి గర్భమే మనకు మొదటి దేవాలయం.
తండ్రి భుజమే మనకు మొదటి రక్షణ. వారి ప్రేమే మనకు మొదటి వరం.వారి ఆశీర్వాదమే మన జీవితానికి మొదటి సంపద.
తల్లి దండ్రులను గౌరవించడం ధర్మం.వారిని సేవించడం పుణ్యం.
వారిని సంతోష పరచడం భగవంతుని ఆరాధించడం వంటిదే.
ఈ జన్మలో మనం వారికి చేయగలిగే గొప్ప ఉప కారం , వారిని ప్రేమతో చూసుకోవడం , గౌర వించడం , వారి హృదయాన్ని నొప్పించ కుండా జీవించడం.
నేర్చుకోవలసిన నీతి...
తల్లిదండ్రుల ప్రేమకు ధర లేదు. వారి త్యాగానికి కొలమానం లేదు. వారి ఋణానికి తీర్చుబాటు లేదు. వారి ఆశీర్వాదానికి సమానమైన సంపద ఈ లోకంలో మరొకటి లేదు.తల్లి దండ్రుల ను గౌర విద్దాం. వారిని ప్రేమతో సేవిద్దాం.వారి ఆశీర్వాదం తో మన జీవితాన్ని ధన్యం చేసుకుందాం. మాతృదేవో భవ..పితృ దేవో భవ అని మన పురాణాలు , ఇతి హాసాలు చెబుతున్నాయి.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు సమాజానికి స్ఫూర్తి

- అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు






**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి ఆగస్టు 06**జయంతి సందర్భంగా ఘన నివాళులు.. 'నషా ముక్తి భారత్' పోస్టర్ ఆవిష్కరణ, వ్యసన నిర్మూలనకు ప్రతిజ్ఞ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజాభివృద్ధికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు పిలుపునిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 'నషా ముక్తి భారత్' (డ్రగ్స్ రహిత భారత్) పోస్టర్‌ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించి, వ్యసన నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేసి నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు, సిద్ధాంతాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం 'నషా ముక్తి భారత్' పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన, మాదకద్రవ్యాలు, ఇతర వ్యసనాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలు, ఇతర చెడు అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన, వ్యసన రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టరేట్ అధికారులు, సిబ్బందితో కలిసి 'నషా ముక్తి భారత్' ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద, సీపీఓ రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ నియోజకవర్గం ఆలయాలకు 56 లక్షల బోనాల పండుగ నిధులు పంపిణి

- ఉప్పల్ నియోజకవర్గం లోని ఆలయాలకు నిధులు పంపిణి చేసిన
- వేములవాడ ఎమ్ ఎల్ ఏ ఆది శ్రీనివాస్ ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 6 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బోనాలకు భారీగా నిధులు మంజూరు ఉప్పల్ నియోజకవర్గంలో 190 ఆలయాలకు రూ.56.17 ,500 లక్షల నిధులు ఆలయ కమిటీలకు చెక్కుల పంపిణీ చేసిన వేములవాడ ఏమ్మెల్యే అది శ్రీనివాస్ ,ఉప్పల్ ఎమ్ ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ పరమేశ్వర్‌రెడ్డిబోనాలకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులను మంజూరు చేసిందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోనే రూ.20 కోట్ల నిధులకు పైగా కేటాయించిందన్నారు ప్రజలు భక్తిశ్రద్ధలతో బోనాలను జరుపుకునేందుకు ఆలయాల వద్ద కావాల్సిన ఏర్పాట్లకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే నిధులను మంజూరు చేస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని 190 ఆలయాలకు రూ.56,17,500 చెక్కులను గురువారం నాడు అది శ్రీనివాస్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఎంజిఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆయా ఆలయాల నిర్వాహకులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చెర్లపల్లి ,కాప్రా మాజీ కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి ఈ ఓ వెంకన్న ,ఆలయాల కమిటీ ప్రతినిధులు, దేవాదాయ ధర్మాదాయ శాఖాధికారులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమానికి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ దిక్సూచి

● పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 6:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ఉద్యమానికి ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ ఒక దిక్సూచిలా నిలిచారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు.ఆచార్య జయశంకర్ 92వ జయంతి సందర్భంగా గురువారం పెద్దపల్లిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణ ప్రాంతం సాగునీరు, తాగునీరు, నిధులు, ఉద్యోగ నియామకాల విషయంలో ఎదుర్కొన్న వివక్షను ప్రజలకు స్పష్టంగా వివరించి, ప్రత్యేక రాష్ట్ర అవసరాన్ని ప్రజల్లో బలంగా చాటిచెప్పిన



మహనీయుడు ఆచార్య జయశంకర్ అని పేర్కొన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే ఈ ప్రాంతం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందనే నమ్మకాన్ని ప్రజల్లో నింపి, ఉద్యమానికి సిద్ధాంతకర్తగా, మార్గదర్శిగా నిలిచారని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంతో పాటు అంతకుముందు జరిగిన నాన్ ముల్కీ ఉద్యమం, సాంబార్--ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) ఏర్పాటు సమయంలో పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావుకు సలహాదారుగా, మార్గదర్శిగా కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని వివరిస్తూ అనేక పుస్తకాలు రచించి యువతలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తిగా ఆచార్య జయశంకర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూనెటి సంపత్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, బీఆర్ఎస్ నాయకులు పెంచాల శ్రీధర్, పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, బాలసాని ఈశ్వర్ గౌడ్, కిషోర్, కాసిపాక వాసు, మొఖీం, కుంభం రాజు, బాబా మనోజ్, సంతు, రాకేష్, కుంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శబరి కొత్తగూడెం గ్రామం లో వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 6.**పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం శబరి కొత్తగూడెం గ్రామంలో ఇటీవల వచ్చిన వరదలకి ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామస్థులకు 1కేజీ కందిపప్పు, 1 కేజీ ఉల్లిపాయలు, 1కేజీ ఆలుగడ్డ 1కేజీ మంచినూనే, మరియు ప్రతి కుటుంబానికి ఒక దోమ తెర కొవ్వొత్తులు పంపిణీ చేయడం జరిగింది. ముంపుకి గురి అయిన రోజు నుండి వరద ప్రవాహం తగ్గే వరకు స్వర్ణ గ్రామ సచివాలయం సిబ్బంది గ్రామస్థులతోనే ఉంటూ హెల్త్ క్యాంపులు, శానిటేషన్ పనులు, నిత్యావసర సరుకులు , దోమ తెరలు పంపిణీ చేసినందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితి సెక్రటరీ చిన్నం విజయ గారు, విఆర్వో సరియం విజయగారు, చినార్కూర్ విఆర్వో ధర్మరాజు, ఏ ఎన్ ఎం సవలం హేమలత, వెల్ఫేర్ అసిస్టెంట్ సొడే నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తేజవత్ రవి, సర్వేయర్ అన్వేష్, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉదయ్, పేసా ఉపాధ్యక్షులు కారం కన్నరావు, పెసా కార్యదర్శి, కుంజా శ్రీను, టీడీపీ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ తుష్టి విద్యాసాగర్, కుంజా జోగయ్య, కుంజా బాలరాజు గ్రామస్థులు పాల్గొన్నారు

# గ్రామ సభ ద్వారానే...అభివృద్ధి పనులకు శ్రీకారం -సర్పంచ్ కుంటెల్లి నాగరాజు

**కొనరావుపేట : ప్రజావాణి ఆగస్టు 6):** గ్రామ అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టేందుకు సర్పంచ్ కుంటెల్లి నాగరాజు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యదర్శి అభిలాష్ గ్రామ సభ ఎజెండాను చదివి వినిపించారు , ఎజెండాకు అనుగుణంగా గ్రామ ప్రజలు పాల్గొని తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంటెల్లి నాగరాజ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడతామని. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యమే విజయానికి మూలమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తూ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాము అని హామీ ఇచ్చారు.అలాగే ఏ ఈ ఓ శ్రీదేవి



మాట్లాడుతూ ఎలినో సందర్భంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని పంటల మార్పిడి నమోదు చేసుకోవాలని వర్షపు నీరు ఆదా చేసుకునేలా బోర్ వేల్ రీఛార్జ్ లను, పంట కుంటలను ,ఇంకుడు గుంతలను ఉపయోగించుకోవాలని అన్నారు, అలాగే హెల్త్ ఆఫీసర్ చిరంజీవి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువ అవకాశం ఉన్నది కాబట్టి పరిశుభ్రత పాటించలని, వర్షపు నీటిని విలువ లేకుండా తొలగించాలని అన్నారు మలేరియా డెంగు ఫీవర్ లాంటి టెస్టులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు, జిపిఓ కనకయ్య మాట్లాడుతూ భూ సంబంధిత సమస్యలు ఉంటే నేరుగా మమ్మల్ని సంప్రదించి, సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు, హెడ్మాస్టర్ మంజుల దేవి మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న సమస్యలను తెలియజేశారు గ్రామ పాలకవర్గం ప్రజలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు ,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎర్రవెల్లి విజయ్ ,గ్రామస్థులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయి.. బీజేపీ లడాయి: విద్యార్థులతో సంతకాల సేకరణ

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 6, ప్రజావాణి:** పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీజేపీ చేపట్టిన "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో సరోజ గారికి ఇచ్చిన సమ్మె వినతి పత్రం



**గరిడేపల్లి ఆగస్టు 6 (ప్రజావాణి) :**ఈరోజు గరిడేపల్లి ఎంపీడీవో గారికి సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల పదో తారీకు నాడు జరిగే క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆలిండియా సిఐటియు పిలుపు మేరకు ఆగస్టు 10న జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే యాకూబ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని జిపి కార్మికులని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పిఆర్సి కలపా లని అర్హులైన జిపి కార్మికులని కారోబార్లుగా నియమించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇచ్చి జిపి కార్మికులను సమాజంలో ఓ సంఘ కర్తలుగా గుర్తించాలని కేంద్రాలు అధికారులు ఉన్న బిజెపి ప్రభుత్వం తమ ఇష్టం వచ్చిన పద్ధతులలో చట్టాలను చేసి నెలకు పదివేల వేతనం ఇచ్చి 14 గంటలు పని చేస్తున్నారని అందుకే కిట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్మికులందరూ ఈ నెల 10న జరిగే జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కార్మికులను కోరారు ఈ కార్యక్రమంలో జిపి కార్మిక సంఘం కార్యదర్శి అమరవరపు శ్రావణ్ కుమార్ ఉపాధ్యక్షులు మచ్చ వీరస్వామి బొంత వెంకట్ రెడ్డి చిటికల రాజు నల్లాల సైదులు గుర్రాల లక్ష్మమ్మ కొండ సైదులు మహేష్ పాల్గొన్నారు

## దివ్యాంగునికి కూనవరం జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం దివ్యాంగునికి అండగా నిలిచిన కూనవరం జనసేన పార్టీ నాయకులు మరియు జనసైనికులు 50 కేజీల బియ్యం కూరగాయలు 6100 రూపాయలు వితరణ

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 6.**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలం పైడిగూడెం గ్రామానికి చెందిన బత్తుల కొమరయ్య (38) కాలులో మేకు గుచ్చుకున్నందున మోకాలి పై భాగం వరకు కాలు తీసేయగా జీవనోపాధి కరువైంది. కడు పేదరికంలో ఉన్న కొమరయ్య జనసేన పార్టీని ఆశ్రయించగా ఆయనకి 50 కేజీల బియ్యం నిత్యావసర సరుకులు 6100/- జనసైనికులు అందరూ కలిసి ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అతనికి కాలు తీసేసి ఐదు సంవత్సరాలు అయినా కూడా పెన్షన్ రాకపోవడం ఆ కుటుంబాన్ని మరింత ఆర్థిక సంక్షోభంలోనికి నెట్టేసింది. పెన్షన్లు వచ్చిన వెంటనే త్వరితగతను పెన్షన్ వచ్చే విధంగా చేస్తామని జనసేన నాయకులు హామీ ఇవ్వడం జరిగింది. అతనికి వీల్ చైర్



వెహికల్ కూడా ప్రభుత్వం నుండి మాట్లాడి వచ్చే విధంగా చూస్తామని చెప్పడం జరిగింది. జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏ విధంగా అయితే కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలుస్తారు అదేవిధంగా ఆయన అడుగుజాడల్లో కూనవరం జనసేన పార్టీ పేదలకు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తూనే ఉంటుందని ఈ సందర్భంగా జనసేన నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా జనసైనికులు అందరూ చేయి చేయి కలిపి సంఘటనకు స్పందించి సహృదయంతో సహాయం చేసిన జనసైనికులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు దాసరి నరేంద్ర కుమార్, బందారు సాంబశివరావు, బుడుగుల బద్రి, మల్లంపల్లి హేమంత్, జన సైనికులు వాసు, కృష్ణార్జున రావు,శ్రీరామ్, సాయి, అప్పన్న, దీపక్, వెంకటేష్, అశోక్, విజయ్, పవన్, మౌళి, పండు, వంశి, రాంబాబు , చిన్ని,వెంకన్న, జన సైనికులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, గద్దర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**మంథని నియోజక వర్గ ప్రతినిధి, ఆగస్టు 6, ప్రజావాణి:** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి, ప్రజాయుద్ధనౌక గద్దర్ వర్ధంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు



సాదుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు జయశంకర్, గద్దర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన విశిష్ట సేవలను, సామాజిక చైతన్యానికి గద్దర్ అందించిన స్ఫూర్తిదాయకమైన సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చినుకు పడితే... అంబేద్కర్ నగర్ చౌరస్తా మురుగు చెరువు

- ఏళ్లుగా డ్రైనేజీ సమస్యతో కాలనీల ప్రజలకు చుక్కలు
- వేలాది మంది రాకపోకలకు అడ్డంకి..అత్యవసర సేవలకు అడ్డంకి
- అధికారులకు విన తులు.. ప్రజాప్రతినిధులకు మొరలు..
- కదలని యంత్రాంగం.....అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు

**మేడిపల్లి ఆగస్ట్ 06( మన ప్రజావాణి)** నగరాభివృద్ధి పేరుతో కోట్ల రూపాయల పనులు జరుగుతు న్నాయని అధికారులు చెబుతున్నా,బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ నగర్ చౌరస్తా మాత్రం నేటికీ డ్రైనేజీ సమస్యతో అల్లాడుతోంది. చిన్నపాటి వర్షం కురిసినా చాలు...డ్రైనేజీ పొంగిపొర్లి మురుగు నీరు రోడ్డంతా వ్యాపిస్తుంది.ప్రధాన కూడలి చెరువును తలపిస్తూ రాకపోకలు స్తంభించిపోతాయి. దేవేందర్ నగర్,రాజీవ్ నగర్,అంబేద్కర్ నగర్, గౌతమ్ నగర్,మల్లయ్య నగర్,క్వార్టర్స్,అంబేద్కర్ నగర్ ఫేస్3




కాలనీల ప్రజలు ప్రతిసారి ఇదే నరకయాతనను అనుభవిస్తున్నారు.ఈ చౌరస్తా మీదుగానే వేలాది మంది విద్యార్థులు, ఉద్యోగులు,వ్యాపారులు, మహిళలు,వృద్ధులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు.కానీ వర్షం కురిసిన ప్రతిసారి మురుగు నీరు రోడ్డంతా కప్పేయడంతో ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్నారు.పాదచారులు మురుగు నీటిలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి వాహనాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొం టున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్లుగా అదే కథ... మారని పరిస్థితి ప్రతి వర్షాకాలంలో ఇదే సమస్య పునరావృ తమవుతున్నా శాశ్వత పరిష్కారం మాత్రం కనిపించడం లేదు. స్థానికులు ఎన్నోసార్లు




మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినా, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పించినా ఫలితం శూన్యమేనని చెబుతున్నారు.తాత్కాలికంగా మురుగు తొలగించడం తప్ప సమస్య మూలాలను పరిష్కరించే చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు.

# మద్యం తాగొద్దని మందలించడంతో గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



**తంగళ్లపల్లి, ప్రజావాణి ఆగస్టు 6:** తంగళ్లపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు మద్యం సేవించడం మానుకోవాలని చెప్పడంతో మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి గడ్డి మందు తాగి, చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తంగళ్లపల్లి గ్రామానికి చెందిన అట్టె మల్లేశం (55), కురుమ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఆయన గత కొంతకాలంగా మద్యానికి బానిసగా మారినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మద్యం తాగొద్దని కుటుంబ సభ్యులు పలుమార్లు సూచించడంతో మనస్తాపానికి గురైన మల్లేశం, జూలై 30 మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగాడు.ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఎల్లారెడ్డిపేట మండలంలోని అశ్విని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ గురువారం ఉదయం సుమారు 4 గంటల సమయంలో మల్లేశం మృతి చెందాడు.మృతుడి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని ఆయన పెద్ద కుమారుడు అట్టె చంద్రశేఖర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

# మధ్యాహ్నం భోజనంలో పురుగులు సాంబారు నీళ్ల చారు

● మెనూ ప్రకారం కూరలు లేవు

**చిన్నశంకరంపేట, ఆగస్ట్06, మన ప్రజావాణి:**మండలంలోని శాలిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చిట్టెలు కట్టిన బియ్యం రావడంతో ఇవే బియ్యం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టెలు, పురుగులు పట్టిన బియ్యం సంచులను వాపసు చేయవలసి ఉండగా ఉపాధ్యాయులు కనీసం







మర్చిపోయి ఇట్టి బియ్యాన్ని చూడకుండా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం పట్ల విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెదలు పట్టిన, పురుగులు పట్టిన బియ్యంతో వంట చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా పురుగులు పట్టిన అన్నం తింటే విద్యార్థుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మెనూ ప్రకారం భోజనంలో కూరగాయలు అందించడం లేదని, మధ్యాహ్నం భోజనం లో పురుగులు వస్తున్నాయని, నాసి రకమైన కూరగాయలు నీళ్ల చారు పోస్తూ, ప్రతిరోజు మిల్ మేకర్ కర్రీలు చేస్తున్నారని ఆరోపించారు. దీంతో విద్యార్థులు ఇంటి వద్ద నుండి మామిడికాయ పచ్చడి తెచ్చుకొని తింటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



# పడకేసిన పల్లె దవఖాన.



**మన ప్రజావాణి. కమాన్పూర్ మండల ప్రతినిధి.** రామగిరి మండలం సింగరెడ్డి పల్లె గ్రామంలో నిర్మాణంలో ఉన్న పల్లె దావకాన భవన పనులు నత్తనడకన సాగుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కాంట్రాక్టర్ భవనానికి స్లాప్ వేసినప్పటికీ నిర్మాణ పనులను పూర్తిగా నిలిపివేశాడని ఆరోపిస్తున్నారు దీనితో నెలలుగా భవనం అసంపూర్తిగా ఉండిపోయి ప్రజలకు ఉపయోగపడకుండా ఉంది గ్రామ ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో ప్రారంభించిన పల్లె దవాఖాన నిర్మాణం ఆలస్యం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ పనులను వేగవంతం చేసి పల్లెదవ కా న భవనాన్ని త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు

# అంకుసాపూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్



**తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 06** మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించేందుకు గురువారం అంకుసాపూర్ ఉన్నత ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ అంచ శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సావనపల్లి బాలయ్య, పంచాయతీ కార్యదర్శి సంతోష్, జీపీఓ సాయి పాల్గొన్నారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని వారు తెలిపారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలు



**ప్రజావాణి, ముస్తాబాద్ :** ముస్తాబాద్ మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతోజు బాలయ్య, శ్రీనివాస్, చేపూరి సత్యం, శ్రీనివాస్, కిషన్, భాస్కర్, రవి, సతీష్, సంతోష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య జయశంకర్ ఆశయాలే తెలంగాణకు శాశ్వత స్ఫూర్తి

- 92వ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాళి





**రామచంద్రపురం,ఆగస్టు 6 (ప్రజావాణి):** తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రతీక ఆచార్య కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గంలోని భారతి నగర్ డివిజన్ ఎల్ఐజి బస్‌స్టాప్ ప్రాంగణంలో గురువారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన సేవలు, ఆయన త్యాగం, సిద్ధాంతాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అందించిన ఆలోచనలు, మార్గదర్శకత్వం భావితరాలకు సైతం స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జయశంకర్ ఆశయాల సాధనే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పరమేష్ యాదవ్, ఎల్ఐజి సొసైటీ అధ్యక్షుడు యాదగిరి రెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్, రాజా లింగం, సామ్యూల్ జాన్, బీఆర్ఎస్ నాయకులు అజీముద్దీన్, ఐలేష్ యాదవ్, అబ్బు, జకీర్, అరుణ జ్యోతి, వెంకట్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సరిత, రాణి యాదవ్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# పలాస సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో దేశము కోసమే మధ్యవర్తిత్వం కార్యక్రమం జరిగింది..

- పాల్గొన్న సివిల్ జడ్జి యు మాధురి...





**పలాస ప్రజావాణి ప్రతినిధి** మధ్యవర్తిత్వం దేశం కోసం అనే కార్యక్రమంలో భాగంగా గురువారము పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో అధ్యక్షులు, మండల న్యాయ సేవా సంఘం మరియు సివిల్ జడ్జి ( జూనియర్ డివిజన్) శ్రీమతి యు. మాధురి కక్షిదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సులభంగా మధ్యవర్తిత్వ చర్చల ద్వారా కేసులు పరిష్కారం చేసుకొని న్యాయాన్ని పొందవచ్చుని అందుకు శిక్షణ తీసుకున్న న్యాయవాద మీడియేటర్లు ఉన్నారని ఆమె తెలియజేశారు . ఈ కార్యక్రమంలో న్యాయవాద మీడియేటర్లు సీనియర్ న్యాయవాదులు మరియు జూనియర్ న్యాయవాదులు న్యాయవాద గుమస్తాలు, పోలీసులు మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొని మధ్యవర్తిత్వంపై కక్షిదారులకు కర పత్రాలను అందజేశారు.

# క్షేత్రస్థాయిలో పనిచేసి ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ముత్తారం మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల పనితీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్





**మంథని నియోజక వర్గ ప్రతినిధి ,ఆగస్టు-6 ప్రజావాణి:** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి అంచనాలు సిద్ధం చేసి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. గురువారం ముత్తారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని వ్యవసాయం,విద్య,వైద్యం,తాగునీరు, ఐ.సి.డి. ఎస్,పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, నీటిపారుదల, విద్యుత్, ఉద్యానవనం, రవాణా, ఆర్ అండ్ బీ, వీబీజీ--రామ్‌జీ పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు సమావేశంలో లేవనెత్తిన సమస్యలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు గ్రామాల్లో తరచూ పర్యటించాలని సూచించారు. మిషన్ భగీరథ గ్రిడ్, ఇంట్రా పైప్‌లైన్ వ్యవస్థలో ఉన్న లోపాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి, అవసరమైన నిధుల మంజూరుకు కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్న వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైతే కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, యూరియా సరఫరా పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ విధులకు హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. వీబీజీ--రామ్‌జీ పథకం కింద చేపడుతున్న జలసిరి కార్యక్రమంలోని ఇంకుడు గుంతలు, పంటకుంటలు, ఇతర అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి ఎం.రవీందర్, ఎంపీడీవో ఐ.ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధ నౌక గద్దర్ కు ఘనంగా నివాళి

- పాత పెట్రోల్ బంక్ సమీపంలో గద్ద ర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి గద్దర్ చౌరస్తాగా నామకరణం చేయాలి
- జాతీయ మాల మహానాడు మరియు ప్రజా సంఘాల డిమాండ్





**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 6, ప్రజావాణి:** మంథనిలోని పాత పెట్రోల్ బంక్ చౌరస్తాలో గద్దర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ కందుగుల రాజయ్య మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక రచయిత గద్దర్ నీ కొనియాడారు. కింద గోచి మీద గొంగడి వేసుకుని పాటనే తూటాగా మార్చు పీడిత వర్గాల గొంతు గా నిలిచాడని అన్నారు 1985 లోనే కారంచేడు లోనే దళితుల హత్యలకు వ్యతిరేకంగా పోరాడారు పాటలతోనే ప్రజలను చైతన్యవంతం చేసుకుంటూ వెళ్లారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. గద్దర్ గుర్తుగా మంథనిలోని పాత పెట్రోల్ బంక్ చౌరస్తాకు గద్దర్ చౌరస్తా గారి నామకరణం చేసి గద్దర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పల పోచమల్లయ్య,మండల అధ్యక్షుడు జంజర్ల రాజు, నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, జంజర్ల గట్టయ్య, జంజర్ల లింగయ్య, ఎడ్ల కిష్టయ్య ,పరుస బక్కయ్య, గోటికారి కిషన్, అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు ఆపదలో ఉన్న నిరుద్యోగి వేణుకు లక్ష రూపాయలు అందజేత



**ముదిగొండ ఆగస్టు 6 ప్రజావాణి ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటి చెప్పారు. ఉద్యోగాల భర్తీకి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేయకపోవడంతో మానసిక ఆందోళనకు గురైన గడ్డం వేణుకుమార్ గౌడ్ ఈనెల ఒకటవ తేదీన ఆత్మహత్యకు యత్నించిన విషయం తెలిసిందే. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం వాస్తవ్యులు గడ్డం భద్రయ్య కుమారుడైన వేణుకుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ పూర్తి చేసి ఉద్యోగం కోసం పోటీ పరీక్షలకు సంసిద్ధమవుతున్నారు. అయితే, నోటిఫికేషన్ల కోసం ఎదురుచూసి,అవి విడుదల కాకపోవడంతో తీవ్ర నిరాశా నిస్పృహలకు లోనై ఆత్మహత్యకు యత్నించి ఆస్పత్రి పాలయ్యారు. వేణు చిన్నగా కోలుకుని బుధవారం సాయంత్రం ఇంటికి చేరుకున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో తీరిక లేకుండా ఉన్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు వేణు ఉదంతం గురించి తెలిసి తీవ్ర విచారం ప్రకటించారు. అలాగే,వేణుకు తన వంతు సాయంగా ఎంపీ రవిచంద్ర జెడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంఛార్జి లింగాల కమల్ రాజ్ ద్వారా లక్ష రూపాయలు పంపించి దయార్ద్ర హృదయాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర పంపిన లక్ష రూపాయల నగదును వేణు,ఆయన తండ్రి భద్రయ్యలకు కమల్ రాజ్ గురువారం అందజేసి ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, సర్పంచ్ సలీమా ఖాసీం,ఉప సర్పంచ్ రమాదేవి,మాజీ ఎంపీటీసీ నానబాల కిరణ్,మాధవి,కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేటర్ గుణచరిత్,వేణు సోదరుడు వెంకటేష్, పాల్వంచ రాజేష్,నానబాల హరీష్, వీరాస్వామి,సెల్వరాజ్,కోటయ్య, సతీష్,ఉపేంద్రాచారి, నజీర్,నానబాల హరినాథ్ బాబు,షేక్ నబీ, షేక్ సలాం తదితరులు పాల్గొని ఎంపీ వద్దిరాజు దయాగుణాన్ని కొనియాడారు,ఆయనకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజాసమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వాలు గద్దె దిగాలి

- సిపిఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్
- కేంద్రంలోని బిజెపి ప్రజా వ్యతిరేక పాలనను నిరసించండి
- ఆగస్టు 6 నుండి 14 వరకు పాదయాత్రలు
- సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ గోడపత్రిక విడుదల





**మేడిపల్లి ఆగస్టు 06( మన ప్రజావాణి)** భారతదేశ వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని ఆసమస్యలను కేంద్ర ప్రభుత్వం తీర్చకుండా నిర్లక్ష్యం చేస్తుందని రచ్చ కిషన్ మండిపడ్డారు. ఈ మేరకు బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఇందిరా నగర్ కాలనీలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. రచ్చ కిషన్ బోడుప్పల్ సర్కిల్ ఇంద్రానగర్ కాలనీలో పాదయాత్ర తో ప్రతి ఇంటికి వెళ్లి వారు పడుతున్న సమస్యలను తెలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ధరల పెరుగుదలను తక్షణమే అరికట్టాలి,సార్వత్రిక విద్య,ఆరోగ్యం అందుబా టులోకి తేవాలి,ప్రతి యువకుడికి ఉద్యోగం కల్పించాల,మహిళా రిజర్వేషన్ను తక్షణం అమలు చేయాలి, పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి,కార్మికుల హక్కులను పరిరక్షించాలి, బ్యాలెట్ పేపర్ పద్ధతిలో ఎన్నికలను పునరుద్ధరించి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలిదళిత ఆదివాసీలపై అకృత్యాలను,దాడులను నిలిపివేయాలి. భారతదేశం ఒక కీలకమైన మలుపులో నిలిచి ఉంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్న ఈ దశాబ్దం క్రమంగా ఆందోళన,నిరాశ మరియు పెరుగుతున్న కష్టాలకు దారితీసింది. ఎన్నికల సందర్భంగా బిజెపి అభివృద్ధి,ఉపాధి,సంక్షేమం,సుపరిపాలన, మెరుగైన భవిష్యత్తును అందిస్తామని వాగ్దానం చేసింది. కానీ దానికి బదులుగా దేశంలో నేడు పెరుగుతున్న నిరుద్యోగం, భరించలేని ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల), విస్తరిస్తున్న అసమా నతలు,బలహీ నపడిన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ,కుచించు కుపోతున్న ప్రజాస్వామ్యం పెరుగు తున్న సామాజిక ఉద్రిక్తత లను ఎదుర్కొంటోంది. అయినప్పటికీ మోదీ ప్రభుత్వం నుండి ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలని కోరినప్పుడల్లా, ఈ చర్చను ఇతర అంశాల వైపులనకు మళ్లిస్తున్నారు. సామాన్య పౌరుల రోజువారీ సమస్యలను పరిష్కరించడానికి బదులుగా,బిజెపి మరియు ఆరెస్సెస్ పదేపదే మతపరమైన ధ్రువీకరణ, మానసిక విజ్ఞప్తులు మరియు సృష్టించబడిన వివాదాల వైపు మొగ్గ చూపుతున్నాయి.. జవాబుదారీతనం నుండి తప్పించుకోవడానికి మతాన్ని వాడుకుం టున్నారు. వైఫల్యాలను దాచడానికి ద్వేషాన్ని ప్రోత్సహిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసలైన సమస్యల నుండి దృష్టిని మరల్చడానికి విభజనను ప్రోత్సహిస్తున్నారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే యం యు మండల కార్యదర్శి ఉ అధ్యక్షులు కే మహాలక్ష్మి ఉ భూతం ఐలయ్య సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి,సరిత, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని 'నైన్ ఎడ్యుకేషన్ కళాశాల'పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్
- ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ సంయుక్త కార్యదర్శి వసుంధర కు ఫిర్యాదు.

**మేడిపల్లి ఆగస్టు 06( మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా నడుస్తున్న నైన్ ఎడ్యుకేషన్ కళాశాల పై తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి అధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం తీరును,జిల్లా విద్యా శాఖ అధికారుల అలసత్వాన్ని తీవ్రంగా ఎండగట్టారు. ప్రభుత్వ నిబంధనలు, ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా నైన్ ఎడ్యుకేషన్



కళాశాల యాజమాన్యం డే స్కాలర్,రెసిడెన్షియల్ పేరుతో తరగతులు నిర్వహిస్తూ,దాదాపు 300 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తోంది. ఈ అక్రమ కళాశాల గురించి జిల్లా ఇంటర్మీ డియట్ విద్యా శాఖ అధికారికి అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి తక్షణమే స్పందించి, బోడుప్పల్‌లోని నైన్ ఎడ్యుకేషన్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అక్కడ అభ్యసిస్తున్న విద్యార్థుల విద్యా సంవత్సరం దెబ్బతినకుండా వారి భవిష్యత్తును కాపాడాలి.

అనుమతులు లేకుండా యథేచ్ఛగా నడుస్తున్న ఇలాంటి అక్రమ కళాశాలలపై విద్యాశాఖ వెంటనే చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ - మల్కాజ్ గిరి జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్,ఉపాధ్యక్షుడు హరీష్,నాయకులు కృష్ణ, రాము,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి రాఖీ పరిశ్రమకు దేశవ్యాప్త గుర్తింపు

- వ్యవస్థాకుడు ఉప్పు కృష్ణమూర్తి

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 06** ఆరు దేశాలకు 'ఎస్ఆర్ఆర్' రాఖీల ఎగుమతి.. రక్షాబంధన్ మార్కెట్‌కు తెలంగాణలో కొత్త కేంద్రంగా పెద్దపల్లి రక్షాబంధన్ పండుగ నేపథ్యంలో పెద్దపల్లి రాఖీ పరిశ్రమ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. ఒకప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి రాఖీలు తెప్పించి విక్రయించే పరిస్థితి ఉండగా, ప్రస్తుతం పెద్దపల్లిలోనే భారీ స్థాయిలో తయారీ జరుగుతూ దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు విదేశాలకు కూడా రాఖీలు ఎగుమతి అవుతున్నాయి. ఎస్ఆర్ఆర్ రాఖీ సెంటర్ ఆధ్వర్యంలో ఈ ఏడాది ఏకంగా 100000 డిజైన్లలో రాఖీలను రూపొందించి మార్కెట్లోకి విడుదల చేశారు. రక్షాబంధన్ సందర్భంగా ప్రతి వర్గం వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని 10 పైసల నుంచి రూ.500 వరకు వివిధ ధరల్లో రాఖీలను అందుబాటులో ఉంచారు. సంప్రదాయ, ఆధ్యాత్మిక, పిల్లలకు నచ్చే కార్టూన్ డిజైన్లు, ఫ్యాన్సీ, ప్రీమియం మోడళ్లతో పాటు ఆధునిక ట్రెండ్‌కు అనుగుణంగా వేలాది నమూనాలు సిద్ధం చేశారు. దేశం నలుమూలల నుంచి వ్యాపారులు పెద్దపల్లికి చేరుకుని భారీగా కొనుగోళ్లు చేస్తుండగా, బార్‌కోడింగ్ విధానంలో బిల్లింగ్ నిర్వహిస్తూ ఆధునిక వ్యాపార విధానాన్ని అమలు చేస్తున్నారు.

**మూడు వేల మందికి ఉపాధి**



ప్రారంభంలో వంద మందికి మాత్రమే ఉపాధి కల్పించిన ఈ పరిశ్రమ ప్రస్తుతం మూడు వేల మందికి పైగా మహిళలు, యువతకు ప్రత్యక్ష ఉపాధి కల్పిస్తోంది. ఒక్కో మహిళ రోజుకు రూ.300 నుంచి రూ.800 వరకు ఆదాయం పొందుతూ కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నారు. సీజనల్ వ్యాపారంగా ప్రారంభమైన రాఖీ తయారీ నేడు వేలాది కుటుంబాల జీవనాధారంగా మారింది. ధర తగ్గింది.. ఉపాధి పెరిగింది ఎస్ఆర్ఆర్ రాఖీ సెంటర్ నిర్వాహకుడు ఇల్లందుల కృష్ణమూర్తి మాట్లాడుతూ, "గతంలో కలకత్తా నుంచి రాఖీలు తెచ్చి విక్రయించేవాళ్లం. ఇప్పుడు ఇతర రాష్ట్రాల నుంచి ముడి సరుకులు తెప్పించి పెద్దపల్లిలోనే తయారీ చేపడుతున్నాం. దీంతో ధరలు



తగ్గడమే కాకుండా స్థానికంగా మూడు వేల మందికి పైగా ఉపాధి లభిస్తోంది. ఒకప్పుడు మేం కలకత్తాకు వెళ్లేవాళ్లం.. ఇప్పుడు కలకత్తా వ్యాపారులే పెద్దపల్లికి వస్తున్నారు" అని తెలిపారు. వ్యాపారులకు లాభదాయకం బెంగళూరుకు చెందిన వ్యాపారి ప్రవీణ్ డి.కె మాట్లాడుతూ, "గతంలో కలకత్తా, ఢిల్లీ, ముంబయి నుంచి రాఖీలు కొనుగోలు చేసేవాడిని. గత నాలుగేళ్లుగా పెద్దపల్లి నుంచే కొనుగోలు చేస్తున్నాను. ఇక్కడ రాఖీలు ఇతర మార్కెట్లతో పోలిస్తే తక్కువ ధరలకు లభిస్తుండటంతో పాటు వేలాది డిజైన్లు ఒకేచోట అందుబాటులో ఉండటంతో వ్యాపారులకు మంచి లాభాలు వస్తున్నాయి" అని తెలిపారు. రక్షాబంధన్ మార్కెట్‌లో పెద్దపల్లి రాఖీలకు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణతో తెలంగాణలో రాఖీ తయారీకి పెద్దపల్లి ప్రధాన కేంద్రంగా అవతరిస్తోంది.

# క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో ఆగష్టు 10 న జరిగే జైల్ భరో కార్యక్రమం జయప్రదం చేయండి..

- విప్లవ వామపక్ష ,ప్రజాసంఘాలు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరుగు జైల్ బరో కార్యక్రమం జయప్రదం చేయాలని రైతు, కార్మిక, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జైల్ భరో జయప్రదానికి సన్నాహాక సమావేశం కోసంగిపురం జంక్షన్ లోనిగల సిపిఐ యంయల్ లిబరేషన్ కార్యాలయంలో సీఐటీయూ నాయకులు యన్ గణపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కె మోహనరావు, లిబరేషన్ నాయకులు టీ .సన్యాసి రావు, న్యూ డెమోక్రసీ నాయకులు జుత్తు వీరాస్వామి, పౌర హక్కుల సంఘం నాయకులు పి. దానేసు, ఎ ఐ కె యం నాయకులు మద్దిల రామారావు, సీఐటీయూ నాయకులు యస్ లక్ష్మీనారాయణ, పి డి యస్ యు నాయకులు యం. వినోద్ కుమార్, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు జి బాలకృష్ణ,సిపిఐ నాయకులు వి. ముకుందరావు ,జీడి రైతు సంఘం నాయకులు టి. అజయ్ కుమార్ జనశక్తి నాయకులు కోనేరు రమేష్ తదితరులు మాట్లాడుతూ అమెరికాతో భారత్ స్వేచ్ఛా వాణిజ్య వప్పొందం రద్దు చేయాలని,డిమాండ్ చేశారు. బలవంతపు భూసేకరణ ద్వారా రైతులకు అన్యాయం



చేస్తున్నారని,కార్మిక చట్టాలను కుదించి, లేబరు కోడ్ లను ప్రవేశపెట్టి కార్మికులకు, ఉద్యోగుల హక్కులను హరిస్తూ అన్యాయం చేస్తున్నారని అన్నారు. కనీస వేతనాలు చెల్లించడం లేదని, కార్పొరేట్ కంపెనీలకు మాత్రమే సేవ చేస్తున్నారని విమర్శించారు. స్వామీనాధన్ కమిటీ సిఫార్సులు అమలు చేసి రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. సాగు నీటి ప్రాజెక్ట్ లు పూర్తి చేసి సాగునీరు అందించాలని, జీడి పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు సక్రమంగా త్రాగునీరు కూడా అందించడం లేని పరిస్థితి ఉందని



అన్నారు. జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని, కరువు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇల్లు పట్టాలు, ఇళ్లు, పేదలు దున్నకున్న భూములకు పట్టాలు ఇవ్వడం లేదని, ప్రశ్నించేవారిని నిర్బంధించే పాలకుల విధానాలను వ్యతిరేకిస్తూ పలాసలో జరుగుతున్న ప్రదర్శన, ధర్నా లో పాల్గోనాలని, నాయకులు పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలోఎ పి రైతు సంఘం నాయకులు ఎంపళ్ళ కామేశ్వరరావు, టి భాస్కరరావు, టి రాజు పౌరహక్కుల నాయకులు పి వైకుంఠరావు,ఎ ఐ సి సి టీ యు నాయకులు పి నాగేశ్వరరావు, నాయకులు జి జగదీష్, యం రాజారావు, కె దుష్యంత,తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

**రాయికల్;ఆగస్టు 06(ప్రజావాణి)** :ఆంధ్ర పాలకుల పాలనలో తెలంగాణ ఎదుర్కొన్న బానిసత్వం, వలస విధానాల నుంచి విముక్తి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. గురువారం జయశంకర్ జయంతిని రాయికల్ మండలంలోని ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణకు నిధులు, నియామకాలు, ఉద్యోగాలు,నీటి వనరుల విషయంలో జరిగిన అన్యాయాన్ని దేశానికి తెలియజేస్తూ,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ తన జీవితాన్నే అంకితం చేశారని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి,ధ్యాన గురువులు విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ధ్యానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ,ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం,మానసిక ప్రశాంతత లభిస్తాయని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర



మోదీ ధ్యానాన్ని ఆచరిస్తూ రోజుకు సుమారు మూడు గంటలే నిద్రపోయినా దేశరక్షణ, అభివృద్ధే ధ్యేయంగా దేశసేవలో నిరంతరం నిమగ్నమై పని చేస్తున్నారని,డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాల సాధనకు మోదీజీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ జాతీయవాది అనుపురం లింబాద్రి గౌడ్, మాట్లాడుతూ,ధ్యానం శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, చదువులో ఏకాగ్రత కలుగుతుందని, విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని,ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో ధ్యానాన్ని



భాగంగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి,విడిసి చైర్మన్ జాతీయవాది అనుపురం లింబాద్రి గౌడ్,మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య--వేణు,లయన్స్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి తోట రాజేష్, రాంరెడ్డి,ధ్యాన గురువులు తులసి నర్సయ్య, లత, మమత, తేజశ్విని,సుమలత, రాజశ్రీ,పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజెంగి రాజేశం,హన్మంతరావు, ఎద్దండి రమేష్, జియావుద్దీన్, ముజాహిద్,నీరజ, సమత,రాజం తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి

- దివంగత నేతకు ఘన నివాళులు.. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా నివాళులర్పింపు





**నల్లబెల్లి, ఆగస్టు 6 (ప్రజావాణి న్యూస్):** దివంగత తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలోని వారి నివాసంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ఓదారుస్తూ, ఆయన మృతి తెలంగాణ ఉద్యమానికి, నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు తీరని లోటని అన్నారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసిన ప్రజానాయకుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి చిరస్థాయిగా గుర్తుండిపోతారని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని చల్లా ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడం ద్వారానే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని పేర్కొన్నారు. అదే సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జయశంకర్ సార్ చేసిన త్యాగాలు, ఆలోచనలు, మార్గదర్శనం చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన అందించిన సిద్ధాంతం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని పెద్ది సుదర్శన్ రెడ్డి, ప్రొఫెసర్ జయశంకర్ సార్‌లకు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజల ఆరోగ్యాన్ని హరిస్తున్న ప్రజా నివాసాల మధ్య ఉన్న రైస్ మిల్లు పై తక్షణ చర్యలు తీసుకోవాలి



**గరిడేపల్లి ఆగస్టు 6 (ప్రజావాణి):** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్లో ఉండే సునంద రైస్ ఇండస్ట్రీ అతి భారీ మిల్లు దాన్నుంచి వస్తున్న పొల్యూషన్, సౌండ్,డస్ట్, పురుగులు, వాసన ద్వారా ప్రజల ప్రాణాలకు హాని జరుగుతుందని, ప్రజల ప్రాణానికి ఆరోగ్యానికి హాని కలిగిస్తున్న మిల్లు పై తక్షణ చర్యలు తీసుకోవాలని, గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్, జై భీమ్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో వందమంది గ్రామ ప్రజల అభిప్రాయం మరియు సంతకాలతో, 08-06-2026 నాడు కంప్లైంట్ చేస్తే, కలెక్టర్ డిస్టిక్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి అట్టి మిల్లు పై తగు చర్యల నిమిత్తం ఎంక్వయిరీ చేసి సమస్యను పరిష్కరించాలని కోరగా, మరియు డిస్టిక్ సివిల్ సప్లై వారు 18-06-2026 న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారికి పంపించిన ఇంతవరకు సూర్యాపేట,రాజదీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, ఎంక్వయిరీకి కూడా రాలేదని, ఇదే విధంగా ప్రభుత్వ అధికారులు ప్రజలపై నిర్లక్ష్యం వహిస్తే ప్రజా ఉద్యమం చేస్తామని, ప్రజల ఆరోగ్య, ప్రాణా నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని,ఈరోజు గరిడేపల్లి మండల ఎంపీడీవో గారిని మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కలిసి, మిల్లు కు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలి అని, సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేయడం జరిగిందని గరిడేపల్లి మండల అధ్యక్షులు రవి పత్రికా ప్రకటనలో తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గరిడేపల్లి మండల ఎంఆర్పిఎస్ కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, గ్రామ అధ్యక్షులు పిట్ట వెంకటేష్, నకిరేకంటి రవి, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్, బచ్చలకూరి నాగార్జున, పిట్ట నాగరాజు, మచ్చ ఆదాం మరియు మొదలైన వారు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# బొడ్డపాడు గ్రామములో ఇంటింట తెలుగు దేశము ప్రచారము

**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస మండలము బొడ్డపాడు గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం ప్రచార కార్యక్రమం గురువారము జరిగింది. గ్రామము లోని ప్రతి ఇంటికి వెళ్లి కలుస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే కార్యక్రమము జరిగింది. కార్యక్రమంలో పలాస తెలుగు యువత అధ్యక్షులు



కిక్కర.డిల్లీరావు పలాస సహకార సంఘ డైరెక్టర్ బొడ్డు దుష్యంత్, 99 భూత్ కో - కన్వీనర్ తామాడ ధర్మారావు,బొడ్డపాడు దుర్యోధన,పోతనపల్లి రామారావు, తామాడ సింహాద్రి, బత్తిని నీలవేణి, తంగుడు దేవిక, పోతనపల్లి లక్ష్మి, పోతనపల్లి జువ్వమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పై నాలుగు రోజుల దీక్షలకు శ్రీకారం

- రాప్తాడులో వైఎస్సార్‌సీపీ నిరసన
- నిరుద్యోగులతో కలిసి తొలి రోజు దీక్ష





**అనంత పురం బ్యూరో ఆగస్టు 06 ప్రజా వాణి :** రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనల్లో భాగంగా రాప్తాడులో వైఎస్సార్‌సీపీ నాలుగు రోజుల రిలే నిరాహార దీక్షలను గురువారం ప్రారంభించింది. ఎస్కేయూ వద్ద మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాలతో జరిగిన దీక్షలకు పార్టీ నాయకులు, యువత, నిరుద్యోగులు సంఘీభావం తెలిపారు. వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస గోపాల్‌రెడ్డి, యువజన విభాగం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షుడు మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డితో పాటు వివిధ మండలాల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, పార్టీ శ్రేణులు, యువత వచ్చి సంఘీభావం తెలిపారు. 25 డీఎస్సీ నియామకాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. డీఎస్సీ పోస్టుల భర్తీలో పారదర్శకత లోపించిందని, అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. నాలుగు రోజుల రిలే దీక్షల్లో భాగంగా తొలి రోజు లింగారెడ్డి, హేమంత్‌కుమార్, శివ, షెక్షా, మహానంది, చిరంజీవి, అర్జున్, సురేష్, గౌతమ్, సుకుమార్, గోవర్ధన్‌రెడ్డి, నవీన్, మనప్రీత్‌రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష



రాయికల్:ఆగస్టు 06 (ప్రజావాణి)ద:ఆగస్టు 01 నుండి 07 వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామ అంగన్వాడీ కేంద్రంలో గురువారం తల్లి పాల వారోత్సవాల అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృత ప్రాయమని,అదే బిడ్డకు రక్షణ కవచంలా పనిచేస్తుందని అన్నారు.తల్లిపాలలోనే సంపూర్ణ పోషకాలు,రోగనిరోధక శక్తి పెరుగుతుందని, అందుకే బిడ్డ ఆరోగ్యంగా, బలంగా ఎదుగుతాడని పేర్కొన్నారు. తల్లి-బిడ్డ ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంగన్వాడీ టీచర్ గాజంగి గోదావరి మాట్లాడుతూ తల్లిపాలు తాగిన శిశువుకు అంటువ్యాధులు దరిచేరవని,రక్తహీనత రాదని తెలిపారు. తల్లిపాలు సులభంగా జీర్ణమై,భవిష్యత్తులో ఆస్తమా,అలర్జీ, శ్వాసకోశ,చర్మ వ్యాధుల నుండి బిడ్డను కాపాడుతుందని వివరించారు.అనంతరం 6 నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సల్ల మహేష్, పంచాయతీ కార్యదర్శి రమ్యకృష్ణ, ఏఎన్ఎం సుల్తానా, బాలింతలు, గర్భిణీలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గడ్డిపల్లి మోడల్ స్కూల్లో " బేటి బచావో-బేటి పడావో" కార్యక్రమం



గరిడేపల్లి 6 ఆగస్టు (ప్రజావాణి ): గరిడేపల్లి మండలం లోని పి.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ స్కూల్లో " జిల్లా మహిళా సాధికారత కేంద్రం" ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ శ్రీమతి చైతన్య గారు మాట్లాడుతూ, అమ్మాయిలు బాగా చదువుకొని, ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని,పుస్తకాలకు దగ్గరగా ఉండాలని, ఆడపిల్లలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేవరకు చదువుకోవాలని అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ అబ్బాయిలు 18 సంవత్సరాల లోపు అమ్మాయిల జోలికి పోయినా ఇబ్బంది పెట్టిన , జూశీఎంశీ ఎదుర్కోవాల్సి వస్తుందని,వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రేవతి గారు మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం(ఆర్థిక, సామాజిక)ఉండాలని అప్పుడే జీవితంలో ప్రయోజకులవుతారు అని పేర్కొన్నారు. వినోద్ గారు మాట్లాడుతూ సమాజంలో ప్రస్తుతం ఆడపిల్లలే కాకుండా మగపిల్లలకు వివక్ష ఎదుర్కుంటున్నారని సమాజం లో చైతన్యం వచ్చినప్పుడే మనదేశం బాగుపడుతుందని సూచించారు. సభాధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జె ప్రసన్న కుమారి గారు మాట్లాడుతూ క్రమశిక్షణతో మెలుగుతూ, చదువులో రాణిస్తూ, ఆర్థిక స్వాతంత్ర్యం కోసం పోరాడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు ప్రహరీ కమిటీ వైస్ చైర్మన్ డా. కందుల శివకృష్ణ గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, అవకాశాలకోసం ఎదురుచూడొద్దని అవకాశం సృష్టించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, వీరభద్రం,విష్ణువర్ధన్,దామ్లా, చిన్న బాలయ్య, వెంకటేశ్వర్లు,శాంతి ప్రియ మల్లికార్జున్ రెడ్డి,షాహిద్ అక్బర్,అనిల్, నాగులమీరా, నవాబ్, భూలక్ష్మి,శేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పానుగోడు విద్యుత్ విషాదం.. చికిత్స పొందుతూ కార్మికుడు మృతి

- లైన్ క్లియర్ లేకుండానే పనులు? అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆరోపణలు



గరిడేపల్లి 6 ఆగస్టు (ప్రజావాణి):గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో ఇటీవల విద్యుత్ మరమ్మతుల పనుల సందర్భంగా కరెంట్ షాక్కు గురై విద్యుత్ స్తంభం పై నుంచి కిందపడిన దిసించర్ల గ్రామానికి చెందిన ప్రైవేటు కార్మికుడు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు సమాచారం.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడికి వైద్యులు ప్రాణాలు కాపాడేందుకు ఒక కాలు, ఒక చేయి తొలగించి చికిత్స అందించినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు చికిత్స పొందుతూనే ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బాధిత కుటుంబ సభ్యుల ఆరోపణల ప్రకారం, విద్యుత్ లైన్కు సంబంధించిన భద్రతా నిబంధనలు పూర్తిగా పాటించకుండా పనులు చేపట్టడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని, సంబంధిత లైన్మెన్ కారింగుల అంజయ్య నిర్లక్ష్యం కారణమని ఆరోపించారు. ఘటన జరిగినప్పటి నుంచి విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు సంబంధిత సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నదని వారు పేర్కొన్నారు.ప్రైవేటు వ్యక్తులతో విద్యుత్ పనులు చేయించడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా, ఈ ఘటనపై విద్యుత్ శాఖ స్పందించకపోవడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. ఒక నిండు ప్రాణం బలైపోయిన తర్వాత కూడా బాధ్యులపై చర్యలు లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు

# నీటిమయమైన రహదారి.. పారిగాంలో ప్రజలకు తప్పని ఇబ్బందులు






ప్రజావాణి ప్రతినిధి, నక్క సునీల్ కుమార్ ఆగస్టు 06.సిర్పూర్ (టి): మండలంలోని పారిగాం గ్రామంలో ప్రధాన రహదారికి ఇరువైపులా వర్షపు నీరు నిల్వ ఉండటంతో గ్రామస్థులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రహదారి పక్కన నీరు నిలిచిపోయి రోజుల తరబడి అలాగే ఉండటంతో రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రహదారి అంచులు గుర్తించలేక ఇబ్బందులు పడుతున్నారు. నిల్వ నీటి కారణంగా దోమల వ్యాప్తి పెరిగి, డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం వేళల్లో దోమల బెడద ఎక్కువగా ఉండటంతో సమీపంలో నివసించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు పేర్కొంటున్నారు. సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం చూపలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి నిల్వ నీటిని తొలగించడంతో పాటు, రహదారికి ఇరువైపులా సరైన డ్రైనేజీ కాలువలు నిర్మించి శాశ్వత పరిష్కారం కల్పించాలని గ్రామస్థులు, వాహనదారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# నేరెళ్ల ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలన
- ప్రభుత్వ పాఠశాల ల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రత్యేక చర్యలు
- పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ







తంగళ్లపల్లి ప్రజావాణి ఆగస్టు 06 విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావడం, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు,మౌలిక వసతులను మెరుగుపరచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగెల రాజు అన్నారు.తంగళ్లపల్లి మండలంలోని నేరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించిన ఆయన, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి, పాఠశాల పరిస్థితులు, విద్యార్థుల అవసరాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మునిగెల రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే సంకల్పంతోనే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆరోగ్యకరమైన, పోషకాహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. పాఠశాలల్లో ఉన్న చిన్నచిన్న సమస్యలు, అవసరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ పాఠశాలలు కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ల గ్రామ సర్పంచ్ పొన్నాల లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం, డైరెక్టర్ పరశురాం, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల భరత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోల శంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# సామాజిక తెలంగాణ సంకల్ప సభని విజయవంతం చేసిన ప్రతి ఒక్క నాయకునికి కృతజ్ఞతలు

- శేరిలింగంపల్లి నుండి 1000 మందితో భారీ ర్యాలీ
- టీ ఆర్ ఎస్ ఇంచార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్





శేరిలింగంపల్లి,ఆగస్ట్ 06(మన సమగ్ర ప్రజావాణి): - శేరిలింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత తలపెట్టిన సామాజిక న్యాయ తెలంగాణ సంకల్ప సభ కార్యక్రమం ను ఆగస్టు 6న ఈ రోజు రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఈ రోజు జరిగిన సభకు శేరిలింగంపల్లి నుండి 1000 మంది టీ ఆర్ ఎస్ నాయకులు ర్యాలీ గా వెళ్లి సభను విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత కవితక్క మాట్లాడుతూ,బీసీలకు,ఎస్సీలకు,ఎస్టీలకు,మైనార్టీలకు అగ్రవర్ణాల పేదలకు నిజమైన సామాజిక తెలంగాణ సాధ్యపడాలంటే అది టీ ఆర్ ఎస్ పార్టీ తోనే సాధ్యం అని కల్వకుంట్ల కవిత చెప్పడం జరిగింది.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులను,అమరవీరుల కుటుంబాలను, మహిళలను,నిరుద్యోగ యువతను, రైతులను హక్కున చేర్చుకొని కల్వకుంట్ల కవిత కాపాడుకుంటుందని కవితక్క చెప్పడం జరిగింది.తెలంగాణ రాష్ట్రం వచ్చినంక ఏం మార్పు వచ్చిందని,సకల జనులంతా ఏమి కోల్పోయారని,ఏం చేస్తే స్వరాష్ట్ర స్వచ్ఛమైన పాలనలో సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు వస్తాయని తెలిపేందుకే ఈ సభ కార్యక్రమం అని కవితక్క తెలియచేసారు. అదేవిధంగా స్వాతంత్రం వచ్చి నేటికి 80 ఏళ్లు పూర్తయిన విద్య,వైద్యం వ్యాపారం గానే కొనసాగుతుంది,రైతులకు కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి,కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఒక్క నోటిఫికేషన్ లేకుండా శాపంగా మారింది, తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా తమ హక్కుల కోసం కొట్లాడేందుకు ప్రభుత్వంపై పోరాడేందుకు ఈ సామజిక న్యాయం సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియచేసారు.గ్రామ గ్రామాన మరియు ట్యాంకు బండ్ దగ్గర జయ శంకర్ సార్ విగ్రహం పెట్టాలని మరియు ప్రతి జిల్లాలో సామజిక న్యాయ తెలంగాణ గురించి మీటింగ్ పెట్టి అందరికి తెలియచేయాలనీ కవితక్క చెప్పడం జరిగింది.సంక్రాంతి తర్వాత వేల మంది కార్యకర్తలతో సామజిక న్యాయం కోసం ఢిల్లీ కి వెళ్లాలని ఈ సందర్భంగా కవితక్క పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ టీ ఆర్ ఎస్ నాయకులు అస్లాం, దయానంద్,కుమార్,విష్ణు,మురుగేసన్,ప్రవీణ్,సూర్యప్రకాష్ ,యాదగిరి,రాంభూపాల్ రెడ్డి,స్వామి గౌడ్,వలి,చందు,అసిఫ్,లక్ష్మి, మాధవి మరియు నాయకులు 1000 మంది వరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సభను విజయవంతం చేసిన ప్రతి టీ ఆర్ ఎస్ నాయకులుకు మరియు కార్యకర్తలకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియచేసారు.

# సీఎం బ్రేక్ఫాస్ట్ పథక కేంద్రం పనులు వేగవంతం చేయండి...డీఈఓ సత్యనారాయణమూర్తి

- కలెక్టర్ ఆదేశాలతో కేసముద్రం మార్కెట్ యార్డ్ గోదాం పరిశీలన.
- ఇంకా 70 శాతం ఖాళీ కావాల్సిందే.. లారీల సంఖ్య పెంచాలని ఆదేశం.
- త్వరలోనే ప్రతిష్టాత్మక పథకం ప్రారంభం.





కేసముద్రం, ఆగస్టు 6, ప్రజావాణి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం బ్రేక్ఫాస్ట్ (ముఖ్యమంత్రి అల్పాహార) పథకానికి సంబంధించిన సరఫరా కేంద్రం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) సత్యనారాయణమూర్తి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఉత్తర్వుల మేరకు ఆయన గురువారం కేసముద్రం కేంద్రంగా ఏర్పాటు కానున్న సరఫరా కేంద్రాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.హరికృష్ణ మూమెంట్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఇక్కడి నుంచే పాఠశాలలకు అల్పాహారం సరఫరా కానుంది. ఈ నేపథ్యంలో సరఫరా కేంద్రంగా ఎంపిక చేసిన కేసముద్రం మార్కెట్ యార్డ్ గోదాంను ఖాళీ చేయించే పనులను డీఈఓ పర్యవేక్షించారు.

లారీల సంఖ్య పెంచండి - డీఈఓ.

ప్రస్తుతం గోదాం ఖాళీ చేసే బాధ్యతలను చూస్తున్న సంధాని కంపెనీ ప్రతినిధులతో డీఈఓ సత్యనారాయణమూర్తి మాట్లాడారు. ఇప్పటివరకు కేవలం 30 శాతం మాత్రమే గోదాం ఖాళీ అయిందని, మిగిలిన 70 శాతం పనులను మరింత వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. రవాణా కోసం మరిన్ని లారీలను ఏర్పాటు చేసుకుని, గోదాంను త్వరగా ఖాళీ చేయిస్తే సీఎం బ్రేక్ఫాస్ట్ పథకం అత్యంత త్వరలోనే విద్యార్థులకు అందుబాటులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా అధికారులు, ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో డీఈఓతో పాటు జీఈసీఓ వై. గాయత్రి మరియు విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కీలక పాత్ర.

- జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి.





కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 6. తెలంగాణ సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకపాత్ర వహించారని పెద్దపెల్లి జిల్లా మార్కెటింగ్ అధికారి కమాన్ పూర్ మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల్లో వ్యక్తి జయశంకర్ అని అన్నారు.ఆదర్శంగా నిలిచిన వ్యక్తి జయశంకర్ అని 1969 ఉద్యమం నుండి 2009 వరకు ఆయన క్రియాశీల పాత్ర వహించారని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక,సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు,సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్,పోల్దాసరి వనిత సాయికుమార్,బొంగోని సదయ్య గౌడ్,బంగారు కళ్యాణి మహేష్,పల్లె మాధవి నారాయణ, షీలారపు మల్లయ్య, గుమ్మడి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నక్క సంపత్,రాజ్ కుమార్, ఖాజా అలీ,తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశా నుంచి తెలంగాణకు నైనీ బొగ్గు చేరిక

- సింగరేణి చరిత్రలో చారిత్రాత్మక ఘట్టం
- ఎస్టీపీపీకి చేరుకున్న తొలి బొగ్గు రైలు రేక్
- రాష్ట్ర విద్యుత్ అవసరాలకే తొలి ప్రాధాన్యం: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**జైపూర్ , ఆగస్టు 6,ప్రజావాణి:**సింగరేణి కాలరీస్ సంస్థ చరిత్రలో మరో సువర్ణ అధ్యాయం ఆవిష్కృతమైంది. ఒడిశా రాష్ట్రంలోని సింగరేణి నైనీ బొగ్గు గని నుండి లోడ్ చేసిన తొలి బొగ్గు రైల్వే రేక్ గురువారం ఉదయం మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి (ఎస్టీపీపీ) సురక్షితంగా చేరుకుంది. హిందోల్ రైల్వే సైడింగ్ నుంచి 59 వేగన్ల ద్వారా సుమారు 4,000 టన్నుల జి-10 గ్రేడ్ బొగ్గును 1,131 కిలోమీటర్ల మేర రవాణా చేసి ఇక్కడికి తీసుకొచ్చారు. వేరే రాష్ట్రంలోని సింగరేణికి చెందిన గని నుంచి తెలంగాణకు బొగ్గు తరలించడం సంస్థ చరిత్రలో ఇదే ప్రథమం. ఈ సందర్భంగా ప్లాంట్ ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.

అంతర్జాతీయ స్థాయిలో సింగరేణి విస్తరణ:

విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో సందేశం ద్వారా యాజమాన్యానికి, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర



విద్యుత్ అవసరాలకే తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. సింగరేణిని కేవలం తెలంగాణకే పరిమితం చేయకుండా దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో క్రిటికల్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలోకీ సంస్థ అడుగుపెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

థర్మల్ ప్లాంట్‌లో ఘన స్వాగతం:

ఎస్టీపీపీకి చేరుకున్న తొలి రైలు రేక్‌కు సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమలరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కోల్ యార్డ్‌లో అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ సిహెచ్.చిరంజీవి, జీఎం ఎం. నరసింహరావు, కార్మిక,అధికారుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.


విదేశీ పర్యటనలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో సందేశం ద్వారా యాజమాన్యానికి, కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకే తమ ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. సింగరేణిని కేవలం తెలంగాణకే పరిమితం చేయకుండా దేశీయంగా, అంతర్జాతీయంగా విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. రాబోయే రోజుల్లో క్రిటికల్, రేర్ ఎర్త్ మినరల్స్ రంగంలోకీ సంస్థ అడుగుపెడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

థర్మల్ ప్లాంట్‌లో ఘన స్వాగతం:

ఎస్టీపీపీకి చేరుకున్న తొలి రైలు రేక్‌కు సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమలరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన స్వాగతం పలికారు. అనంతరం కోల్ యార్డ్‌లో అన్‌లోడింగ్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ సిహెచ్.చిరంజీవి,జీఎం ఎం. నరసింహరావు,కార్మిక,అధికారులసంఘాలనాయకులు పాల్గొన్నారు


# రైతులను మోసం చేస్తే చర్యలు తప్పవు

- కొంతమంది మండి వ్యాపారస్తులపై మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి ఆగ్రహం





**అనంతపురం బ్యూరో ఆగస్టు 06 ప్రజావాణి** కాటా వద్ద కొంత మంది మండి వ్యక్తులు నిలబడి రైతులను తమ మండికి రావాలని, డబ్బులు ఎక్కువగా ఇస్తామని చెప్పి చివరికి మోసం చేస్తున్నారని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్ ను పరిశీలించి కొంతమంది మండి వ్యక్తుల రైతులను మోసం చేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో చైర్ పర్సన్ బల్లా పల్లవి కొంతమంది మండి వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ విషయంపై రైతుల నుంచి వరుసగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఇదే సమస్య గురించి ఇప్పటికే మూడోసారి మీ దృష్టికి తీసుకొస్తున్నాం. రైతులు తమకు నచ్చిన మండికి వెళ్లి, తమ సరుకును అమ్ముకుంటారు. ఇకపై ప్రతిరోజూ సాయంత్రం సమయంలో తప్పనిసరిగా మైక్ ద్వారా ప్రకటన చేయాలి. రైతులు తమకు నచ్చిన మండికి వెళ్లి తమ సరుకును అమ్ముకునే స్వేచ్ఛ కలిగి ఉంటారు. ఎవరూ రైతులను బలవంతం చేయకూడదు లేదా తప్పుదారి పట్టిస్తే మండి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని చైర్ పర్సన్ బల్లా పల్లవి హెచ్చరించారు.

# గుంతకల్లులో ఏకంగా టీడీపీ జెండాలు పట్టుకుని బాధితుల ఆందోళన

- డీఎస్సీలో అక్రమాలు జరిగాయనడానికి ఇంతకంటే సాక్ష్యం కావాలా?
- నిరుద్యోగ యువతకిచ్చిన నిరుద్యోగ భృతి హామీ అమలు చేయాలి
- లోకేష్ రాజీనామా చేసే వరకు ఉద్యమిస్తామని అనంత స్పష్టీకరణ

**అనంతపురం బ్యూరో ఆగస్టు 06 : మన ప్రజా వాణి** డీఎస్సీ--2025 నియామకాల్లో అక్రమాలు జరిగాయని, ఇందుకు నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాల్సిందేనని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థి, నిరుద్యోగుల సమస్యలతో పాటు డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అనంతపురంలోని మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం అయ్యాయి. తొలి రోజు దీక్షలో వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం, ట్రేడ్ యూనియన్



నేతలు, 1వ డివిజన్ నుంచి 13వ డివిజన్లకు చెందిన వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, యువత, నిరుద్యోగులు కూర్చుకున్నారు. దీక్షా శిబిరాన్ని అనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై మండిపడ్డారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు ఇస్తాం, లేకపోతే ప్రతి నెలా నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని చెప్పిన చంద్రబాబు రెండేళ్లు గడిచినా హామీని అమలు చేయలేదన్నారు. 25 నెలలకు గాను ఒక్కో నిరుద్యోగికి రూ.75 వేలు బకాయి పడ్డారని తెలిపారు. ఫీజురీయింబర్స్‌మెంట్ కింద రూ.9500 కోట్ల బకాయిలు తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగుల జీవితాలతో సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చెలగాటం ఆడారని మండిపడ్డారు. స్పోర్ట్స్ కోటా నియామకాల్లో అక్రమాలు జరిగాయని,బేరం పెట్టి పోస్టులను అమ్ముకున్నారని ఆరోపించారు. ఇందుకోసం ఏకంగా జీవోలను కూడా మార్చారని విమర్శించారు. ఇదే ఉమ్మడి అనంతపురం జిల్లాలోని గుంతకల్లు, కదిరిలో అర్హత ఉన్నా అభ్యర్థులకు టీచర్ పోస్టులు రాలేదని తెలిపారు. గుంతకల్లులో ఓ టీడీపీ నాయకుడి కుమార్తె పద్మావతి తనకు అన్యాయం జరిగిందని టీడీపీ జెండాలు పెట్టుకుని కుటుంబ సభ్యులతో మునిసిపల్ ఆఫీస్ ముందు నిరాహార దీక్ష చేస్తున్నారని తెలియజేశారు. కదిరిలో దివ్యాంగ అభ్యర్థికి అర్హత ఉన్నా పోస్టు రాలేదన్నారు. సదరు అభ్యర్థి తన వైకల్యానికి సంబంధించి మెడికల్ రీఎగ్జామ్ చేసుకుని వెళ్లినా పోస్టు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని చెప్పడానికి ఇంతకంటే సాక్ష్యం మరొకటి కావాలా? అని ప్రశ్నించారు. నారా లోకేష్ రాజీనామా చేసే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు.

# జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...

- ఆచార్య జయశంకర్ నివాళులర్పించిన ప్రభుత్వ విప్.
- ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.



**ఆగస్టు 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**ఆచార్య జయశంకర్ జయంతి 92వ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ ఆశయాలను సాధించాలని , ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రదాత ఆయనే అని కొనియాడారు. జీవితాంతం స్వరాష్ట్ర సాధన కోసం తప్పించిన తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ కి ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు.

# స్థలాల పరిశీలనతోనే ముగిసిన ఎంపీవో విచారణ..!

- రికార్డుల జోలికి వెళ్లలేదని ఫిర్యాదుదారుల ఆగ్రహం





**చిగురుమామిడి(మన ప్రజావాణి ప్రతినిధి ):** జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) ఆదేశాల మేరకు రేకొండ గ్రామపంచాయతీలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, అక్రమాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చిగురుమామిడి ఎంపీవో కిరణ్ కుమార్ గురువారం రోజున క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఫిర్యాదులో పేర్కొన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం సమీపంలోని బోరు, చెరువు కట్ట వద్ద మొక్కల ధ్వంసం,కాల్చిన చెట్లు తొలగింపు పేరుతో జరిగిన పనులను పరిశీలించారు.అయితే, ఫిర్యాదులో పేర్కొన్న గ్రామపంచాయతీ తీర్మానాలు, బిల్లులు, వౌచర్లు, మెజర్‌మెంట్ బుక్స్ (ఎం.బి.), బ్యాంకు లావాదేవీలు, అనుమతి పత్రాలు తదితర కీలక రికార్డులను పరిశీలించకుండానే విచారణ ముగించారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. క్షేత్రస్థాయి పరిశీలనతోనే సరిపెట్టి, రికార్డు ఆధారిత విచారణ నిర్వహించకుండా ప్రక్రియను ముగించారని వారు పేర్కొన్నారు.విచారణ అనంతరం ఎలాంటి విచారణ నివేదికను అందజేయకుండా, "20 రోజుల తర్వాత ఇస్తాం" అని మౌఖికంగా మాత్రమే తెలిపారని ఫిర్యాదుదారులు ఆరోపించారు. దీంతో విచారణ పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత అన్ని రికార్డులను స్వాధీనం చేసుకుని, జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో తిరిగి సమగ్ర, నిష్పక్షపాత విచారణ నిర్వహించి, అక్రమాలు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు కోరారు.

# గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులదే కీలక పాత్ర

- జెడ్పి డిప్యూటీ సిఓ సంజీవరావు.

**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 6.** గ్రామాల అభివృద్ధిలో ప్రజాప్రతిని కీలక పాత్ర అని జిల్లా పరిషత్ డిప్యూటీ సిఓ ఆకుల సంజీవరావు అన్నారు.గురువారం మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్,జంగిలి పోచాలు,పొనగంటి కుమార్, బొంగోలి సదయ్య గౌడ్,గుమ్మడి శ్రీనివాస్, తదితరులు గ్రామాల్లో కొద్దిచోట్ల లూప్ లైన్లు ఉన్నాయని విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయాలని,మిషన్ భగీరథ, త్రాగునీటి పైప్లైన్లు లీకేజీ ఉన్నాయని,కొన్నిచోట్ల ట్యాంకులు నిండడం లేదని, సమస్య తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి అధికారులను సూచించారు.జెడ్పి డిప్యూటీ సీఈవో ఆకుల సంజీవరావు మాట్లాడుతూ .. గ్రామాల్లో ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వపరంగా మూడు నెలల్లో ఉపాధి



హామీలో డబ్బులు జమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,సింగల్ విండో చైర్మన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశం పెడుతూ ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే బాధ్యత ప్రతి సర్పంచ్ పై ఉందని అన్నారు. అధికారులు అందుబాటులో ఉండి గ్రామాల సమస్యలు తీర్చాలని కోరారు.ఈ సమావేశంలో ఎంపీడీవో సాదినేని ప్రియాంక, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, తహసిల్దార్ ముస్త్యాల వాసంతి, వ్యవసాయ అధికారి



గిరి రామకృష్ణ, ఎంఈఓ ఇల్లందుల విజయ్ కుమార్,సర్పంచులు పోల్ దాసరి వనిత సాయికుమార్,పల్లె మాధవి నారాయణ,మిషన్ భగీరథ ఏ ఈ ప్రణవ్,పశు వైద్యాధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.కార్యదర్శులు బచ్చల ప్రసాద్,అలీ రామ్మోహన్,సూది రెడ్డి ప్రవళిక,జంజర్ల అమల, అమీనా భాను,ఝాన్సీ, గుమ్మడి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ జయంతి -- ప్రజాకవి గద్దర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 06 (జోగిపేట్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి :** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి, ప్రజాకవి గద్దర్ తొలి వర్ధంతి సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే ప్రజాకవి గద్దర్ తన పాటల ద్వారా సామాజిక చైతన్యాన్ని కలిగించి,ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ప్రజాకవిగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా చైర్మన్ డి బి నాగభూషణం, మాల మహానాడు నాయకులు మాల్లేశం మరియు బి ఆర్ ఎస్ నాయకులు కరుణకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు జయశంకర్ సారు అని తెలంగాణ సాధన తోపాటు ప్రజల కోసం తన గళం తో ఎన్నో గేయాలు పాడి ప్రజల హృదయల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు గద్దరన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చాపల వెంకటేశం, సార శ్రీధర్, దాసరి దుర్గయ్య, పరి పూర్ణం, రఫిక్, సటికే. రాజు, పల్లే వెంకట రమణ, వేణు గోపాల్, ఎర్రోళ్ల నర్సింలు, సంజీవులు ప్రజా సంఘాల నాయకులు దీన బందావ్ తదితరులు పాల్గొన్నారు.

# కురుబ సంఘం జిల్లా నూతన అధ్యక్ష ఎన్నిక

- ఈ నెల 08 తేదీన కనకదాస కళ్యాణ మండపంలో జరిగే అధ్యక్ష ఎన్నికకు భారీగా కురుబ కులస్తులు తరలి రావాలి పిలుపు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 06 మన ప్రజా వాణి** కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున ఆధ్వర్యంలో అనంతపురం నగర సమీపంలో ఉన్న కనకదాస కళ్యాణ మండపంలో శనివారం 8 వ తేదీ కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకోవడం జరుగుతుందని ఆధ్వర్యంలో కురుబ పెద్దలు సమక్షంలో అనంతపురం జిల్లా కురుబ సంఘం నూతన అధ్యక్షులుగా, అనంతపురం జిల్లా యువజన అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని కురుబ సంఘం నాయకులు డి, జగదీష్, ఆవుల కృష్ణయ్య నీళ్ల పాల రాజగోపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.8 వ తేదీన ఆదివారం కనకదాస కళ్యాణమండపంలో ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.కురుబ కులానికి పనిచేయడానికి ఆసక్తి ఉన్నటు వంటి ప్రతి కులస్తుడు బయలుదేరి కార్యక్రమమును విజయవంతం చేయాలని, పిలుపునిచ్చారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలోని కురుబ కులస్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు, యువజన అధ్యక్షులు పదవులను ఎన్నుకోవడం జరుగుతుందని వారు తెలిపారు.

# కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు





**శేరిలింగంపల్లి,ఆగస్ట్ 06(మన సమగ్ర ప్రజావాణి):-** శేరిలింగంపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో భారీ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది.శేరిలింగంపల్లి బీఆర్ఎస్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆశీస్సులతో,బీఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ యువ నాయకులు శ్రీకాంత్,డీజే నాని,సాయి,సచిన్,ఎన్ఎస్‌యూఐ నాయకులు నితిన్,రోహిత్‌తో పాటు ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ నాయకులు సాధ,శ్రేయ,మానస,నఫీసా భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు.కేటీఆర్ స్వయంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అందరూ ఐక్యంగా పనిచేసి క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని,రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కేటీఆర్ సమక్షంలో జరిగిన ఈ భారీ చేరికలతో శేరిలింగంపల్లిలో గులాబీ దళం మరింత బలపడగా,కాంగ్రెస్ శిబిరంలో రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యంకు ఘన సన్మానం




**కరీంనగర్, ఆగస్టు 6:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గ సభ్యులు ఘన సన్మానం నిర్వహించారు. గురువారం ఇందిరా గార్డెన్‌లో జరిగిన జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గ సమావేశంలో చిగురుమామిడి మండలం నుంచి జిల్లా కార్యవర్గంలో చోటు దక్కించుకున్న జిల్లా ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్, జిల్లా కార్యదర్శులు బడుకోలు దేవేందర్ రెడ్డి, సాంబారి బాబులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి పేద కుటుంబానికి, ప్రతి గ్రామానికి చేరేలా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త కంకణబద్ధులై అహర్నిశలు శ్రమించాలని కార్యవర్గ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్టీపీపీలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి ఉత్సవాలు

**జైపూర్ ,ఆగస్టు 6, ప్రజావాణి:** సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో (ఎస్టీపీపీ) తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం అధికారికంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈఅండ్ఎం) ఎం. తిరుమలరావు ముఖ్య అతిథులుగా హాజరై, ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**తెలంగాణ అభివృద్ధికి పునరంకితం కావాలి:**

ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆచార్య జయశంకర్ వహించిన పాత్ర వర్ణనాతీతమని కొనియాడారు. ఆయన తన జీవితాన్ని, ఆస్తిని



తెలంగాణ సాధనకే అంకితం చేశారని గుర్తుచేశారు. ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్లాంట్ ఆవరణలో డైరెక్టర్లు, అధికారులు కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఇతర అధికారులు, ఉద్యోగులు జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ ఈడీ సిహెచ్. చిరంజీవి, జీఎం ఎం. నరసింహరావు, జీఎం (ఈఅండ్ఎం) సూర్యనారాయణ రాజు, ఏజీఎంలు సుధాకర్ రెడ్డి, బి. శ్రీధర్, కార్మిక సంఘం నాయకులు వీరభద్రం, బాజీసైదా, సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు పంతులా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ ఘన నివాళ్లు




**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా ఆగస్టు06:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాదులు వేసిన మహానుభావుడు జయ శంకర్ అని చౌడాపూర్ మండల ఎంపీడీఓ సోమలింగం. డిప్యూటీ,ఎమ్ఆర్ఓ, సిమ్రిన్ షాపాలి కొనియాడారు అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే ఆయనకు ఇచ్చే నివాళి అని తెలిపారు. ప్రో॥జయ శంకర్ జయంతి సందర్భంగా చౌడాపూర్ మండలంలోని ఎంపీడీఓ.ఎమ్ఆర్ఓ,కార్యాలయంలో ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు తన వ్యక్తిగత,కుటుంబ జీవితాన్ని త్యాగం చేసి అహర్నిశలు తెలంగాణ కోసం పోరాటం చేసిన తీరు మరువ లేనిది అని అన్నారు. రాష్ట్రాన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చేర్మెన్ ఎల్పటి అశోక్ కుమార్. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్.గ్రామ సర్పంచ్ పరిగి నవీన్. వీరాపూర్ సర్పంచ్ మధుసూదన్ రెడ్డిఆత్మ కమిటీ డైరెక్టర్ సలీమ్.పిఎసిస్ డైరెక్టర్లు దామోదర్ రెడ్డి. వెంకటయ్య.ఎ ఎమ్ సి డైరెక్టర్ బొర్రా శ్రీను.షషిదర్ రెడ్డి.ఎమ్ఆర్ఓ,ఎంపీడీఓ కార్యాలయ అధికారులు. యువజన సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# మోడీ..అమిత్ షా పార్లమెంట్ కు రాకుండా తప్పించుకుంటుండ్రు...

- ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జికి ప్రధాని హోం మంత్రి బాధ్యత వహించాలి.
- యువతపై కర్కశంగా పోలీసులను ఉసిగొలిపి యువతను క్షమిస్తునని చెప్పడం సిగ్గు చేటు.
- ఆగస్టు 10న జైల్ భరో కు కార్మికులు,వ్యవసాయ కూలీలు,రైతులు సన్నద్ధం కావాలి.
- కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య.




**ఆగస్టు 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** ఢిల్లీలో ఈ పేపర్ లీకేజీని నిరసిస్తూ 23 రోజులు శాంతియుత దీక్ష చేస్తున్న విద్యార్థుల పై నిరుద్యోగు లపై కేంద్ర ప్రభుత్వం పోలీసుల ముసుగులో కిరాయి గుండాలను ఉసి గొలిపి విచక్షణ రహితంగా విద్యార్థులపై లాఠీ చార్జ్ చేసింది దీనికి హోం మంత్రి భాద్యత వహించాలని విద్యార్థులు నిరుద్యోగులు నిరసన వ్యక్తం చేయగా ప్రధాని మోడీ , కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంటుకు రాకుండా తప్పించుకుంటున్నారని మీరు యువతకు విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని , సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. గురు వారం రోజు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ మడుగు నరసింహ , బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నీట్ పేపర్ లీకేజ్ కి బాధ్యులైన వారి పై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న తరుణంలో చలో పార్ల మెంటు నిర్వహిస్తున్న విద్యార్థుల పై విచక్షణ రహితంగా లాఠీ చార్జీలు చేశారని అమ్మాయిలు అని చూడకుండా పోలీసుల ప్రవర్తన మరింత నిరంకుశంగా ఉందని వారన్నారు. విద్యార్థులు నిరుద్యోగుల మీద పోలీసుల దాడికి ఆదేశాలు ఇచ్చి దాడికి ఆదేశాలు ఇచ్చిన వారు ఎవరు అని దేశం మొత్తం ప్రశ్నిస్తుంటే ప్రశ్నకు జవాబు ఇవ్వకుండా ముఖం చాటేస్తున్నారని వారన్నారు. అదే కాకుండా జంతర్ మంతర్ వద్ద జరిగిన నిరసనను విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొన డాన్ని ప్రధాని కించ పరుస్తూ యువత పోరాటాన్ని క్షమిస్తున్నా నని వీడియో విడుదల చేయడం యువతను అవమానించడం తప్పు మరొకటి కాదని వారన్నారు. వెంటనే ప్రధాని హోం మంత్రి దేశ యువతకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అను కూలం గా కార్మిక రైతు ప్రజా వ్యతి రేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నది. ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించు కున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టాలని చూస్తుందని ఉన్నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టు బడిదారులకు మతోన్మా దుల వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడు కోవాలని దేశవ్యాప్తంగా ఆగస్టు 10న నిర్వ హిస్తున్నామని కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మద్దతు ఇస్తున్నదని తెలిపారు. అదేవిధంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్మికులు , వ్యవసాయ కూలీలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై జిల్లా వ్యాప్త కార్యక్రమాలు నిర్వహించిన ఆగస్టు 10న జరిగే జైల్ భరో కార్య క్రమాన్ని జిల్లా జయప్రదం కోసం కార్మికులు , వ్యవ సాయ కూలీలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు , కల్లూరి మల్లేశం , దాసరి పాండు , జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణా రెడ్డి,గుంటోజు శ్రీనివాసాచారి , జిల్లా కమిటి సభ్యులు కోమటి రెడ్డి చంద్రారెడ్డి , సిర్పంగి స్వామి , దయ్యాల నరసింహ , మాయ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా బోనాల వేడుకలు





**కోదాడ ఆగస్టు 6,ప్రజావాణి :** కోదాడ లోని ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్నేహలత బోనం ఎత్తుకొని విద్యార్థులకు మంచి భవిష్యత్తు కలగాలని దేవతను కోరుకున్నారు. దేవత ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండాలని దేవతను కోరుకున్నారు. విద్యార్థులకు సంస్కృతి,సాంప్రదాయ విలువలను తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి విషయంపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరం అన్నారు. ప్రతి పండుగ మానవతా విలువలను మరియు ఉన్నత విలువలను తెలియజేస్తాయన్నారు. విద్యార్థుల వేషధారణ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్డపాడు లోని అంగన్ వాడి కేంద్రానికి ఎలక్ట్రికల్ స్టవ్, వంట సామాగ్రి అందించిన ఎమ్మెల్యే గౌతు శిరీష

- తల్లి పాల వారోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష సహాయము చేసినందుకు అభినందనలు.

**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలో నీ పలాస మండలము లోని బొడ్డపాడు గ్రామము గ్రామము లోని అంగన్ వాడి కేంద్రానికి ఎలక్ట్రికల్ స్టవ్ ఆలాగే వంట సామాగ్రి సామానులు అందించిన ఘనత పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు దక్కుతుందని ఇక్కడ కూటమి నేతలు స్పష్టము చేశారు..తల్లి పాలు వారోత్సవాల సందర్భంగా నూతన వంట సామాగ్రి ప్రారంభోత్సవం. జరిగింది. ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు, బొడ్డపాడు గ్రామ



పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన "తల్లి పాలు వారోత్సవాలు" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అందించిన నూతన ఎలక్ట్రికల్ స్టవ్ మరియు ఇతర వంట సామాగ్రిని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బొడ్డు దుష్యంత్, స్కూల్ చైర్మన్ గర్తం తులసిరావు,స్కూల్ చైర్మన్ పోతనపల్లి గుణావతి, పంచాయతీ సెక్రటరీ బమ్మిడి రేవతిపతి, జుత్తు చిరంజీవి, నాయుడు మోహన్, మద్దిల ధర్మారావు మాస్టర్,గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్ దానమ్మ, పిల్లల తల్లులు,గ్రామ సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులతో కలిసి పాల్గొని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడం జరిగింది..

# ఏఎన్ఎం పోస్టుల భర్తీ, జీతాల పెంపు కోరుతూ

- ఆరోగ్య శాఖ మంత్రికి వినతిపత్రం






**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 06** హైదరాబాద్, రెగ్యులర్ ఏఎన్ఎం ఏ ఎన్ ఎం పోస్టుల నియామకాలను తక్షణమే చేపట్టాలని, పదోన్నతుల కారణంగా ఏర్పడిన ఏఎన్ఎం ఖాళీలను ఇదే నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని, అలాగే పెరుగుతున్న నిత్యావసరాల దృష్ట్యా ఏఎన్ఎంల జీతాలను పెంచాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఏఎన్ఎంల ప్రతినిధులు గురువారం హైదరాబాద్‌లో వినతిపత్రం సమర్పించారు. జి. రాంబాబు ఆధ్వర్యంలో మంత్రి దామోదర రాజనర్సింహను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన అనంతరం తమ సమస్యలను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. అదే రోజు హైదరాబాద్‌లోని ఎంహెచ్ఎస్ఆర్ బోర్డు కార్యాలయంలో బోర్డు జేడీ శ్రీమతి శ్వేత మొంగను కలిసి కూడా ఇదే డిమాండ్లతో మరో వినతిపత్రం సమర్పించారు. రెగ్యులర్ ఏఎన్ఎం పోస్టుల భర్తీని వేగవంతం చేయడం, ప్రమోషన్ల వల్ల ఖాళీ అయిన పోస్టులను ప్రస్తుత నోటిఫికేషన్‌లోనే చేర్చడం, జీవన వ్యయం పెరిగిన నేపథ్యంలో జీతాలను పెంచడం వంటి అంశాలపై అధికారులు సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జి. రాంబాబు, దుర్గం శ్రీనివాస్‌తో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# ముప్పై ఏడేళ్ల విద్యాసేవకు ఘన వీడ్కోలు

- కల్వచర్ల జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సరళప్రభాకర్‌కు గ్రామస్థుల ఘన సన్మానం

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 6.** రామగిరి మండలం కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రేడ్ టు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు గౌరీశెట్టి సరళప్రభాకర్ ప్రభుత్వ సేవ నుంచి ఇటీవల ఉద్యోగ విరమణ పొందగా,ఆమెకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. భారీ వర్షాల కారణంగా గతంలో వాయిదా పడిన వీడ్కోలు కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం పాఠశాల ఆవరణలో ఆత్మీయంగా నిర్వహించారు. గత ఏడాది కల్వచర్ల జెడ్పీహెచ్ఎస్‌లో ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించిన సరళప్రభాకర్,స్వల్ప వ్యవధిలోనే పాఠశాల అభివృద్ధి,విద్యార్థుల విద్యా ప్రగతి,క్రమశిక్షణ,విద్యా ప్రమాణాల పెంపునకు విశేష కృషి చేశారని పలువురు వక్తలు కొనియాడారు. దాదాపు 37 సంవత్సరాల సుదీర్ఘ విద్యా సేవలో గణిత బోధనలో



నైపుణ్యం,సమయపాలన, అంకితభావంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయురాలిగా ఆమె నిలిచారన్నారు. ఈ సందర్భంగా రామగిరి ఎంఈఓ ఏ. కొమురయ్య మాట్లాడుతూ...ఉద్యోగ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఐ.విజయ్‌కుమార్,ఏఏపీసీ చైర్మన్ బోనగాని హారికగౌడ్, రిటైర్డ్




ఎంఈఓ పి. సంపత్‌రావు,రిటైర్డ్ హెచ్ఎం తూమ్ శోభన్‌రావు, ప్రధానోపాధ్యాయులు హైమావతి,ఎస్.రామకృష్ణ, ఆకుల శ్రీనివాస్,డిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్క రాంకిషన్‌రావు,ఇన్‌చార్జి హెచ్ఎం డి.వనజ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు,బంధుమిత్రులు పాల్గొని పూలమాలలు, జ్ఞాపికలతో సరళప్రభాకర్‌ను సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యగీతిక కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత జయశంకర్కు ఘన నివాళి

**చిలుకూరు ఆగస్టు06(ప్రజావాణి):** తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతకర్తగా నిలిచిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా గురువారం స్థానిక పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాల యందు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రొఫెసర్ పుట్టపాక అంజయ్య హాజరై జయశంకర్ సార్ చిత్రపటానికి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో జీవితమంతా తెలంగాణ హక్కుల కోసం నీళ్లు నిధులు నియామకాల కోసం అంకిత భావంతో పోరాడని మనం వారి స్ఫూర్తిని అందిపుచ్చుకొని రాబోయే తెలంగాణ హక్కుల కోసం నీళ్లు నిధులు నియామకాల అంకిత భావంతో పోరాడని మనం వారి స్ఫూర్తిని అందిపుచ్చుకొని రాబోయే తరాలకు మరింత స్ఫూర్తిదాయకమైన తెలంగాణ ఫలాలను అందించడం కోసం వారి ఆసియా సంకల్పం కోసం కంకణ బద్ధులై ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారావు,కోదండ రామయ్య , కైలాస్ వెంకటేశ్వర్లు, అంకిరెడ్డి ,కస్తూరి అప్పారావు ,జానిమియా, రవికుమార్,వెంకటేశ్వర్లు,అమిదాబి,సత్యం, శాంసంగ్ మొదలగువారు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనారు.



# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ఆచార్య జయశంకర్‌కు ఘన నివాళి

- ప్రతి జిల్లా కేంద్రంలో జయశంకర్ విగ్రహం ఏర్పాటు చేయాలి:
- విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధిపెద్దపల్లి, ఆగస్టు 6** తెలంగాణ ఉద్యమానికి సిద్ధాంతపరమైన బాటలు వేసి, నాలుగు కోట్ల ప్రజల్లో ఉద్యమ చైతన్యాన్ని రగిలించిన మహనీయుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ అని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు భీమోజు సురేందర్ పేర్కొన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఆచార్య జయశంకర్ 92వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లోజు రాజు హాజరై, సంఘం



నాయకులతో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమోజు సురేందర్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలని, సమైక్యవాదుల చేతిలో నలిగిపోతున్న తెలంగాణకు న్యాయం జరగాలనే సంకల్పంతో జయశంకర్ ఉద్యమ సిద్ధాంతాన్ని రూపొందించారని అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో ఆచార్య జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన సేవలను భావితరాలకు చాటాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పాలోజు చారి, జిల్లా బీసీ సంఘం నాయకులు తాడూరి శ్రీమాన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నాగుల మల్యాల ప్రసాద్, కార్యదర్శి నూతి రవీందర్, మండల అధ్యక్షుడు రామోజు నరసింహాచారి, ప్రధాన కార్యదర్శి వాడకాపురం రమేష్, మాణిక్ చారి, కోటయ్య, రామ్మూర్తి చారి, రమేష్ చారి, భాస్కర్, ధనుంజయ్ చారితో పాటు విశ్వబ్రాహ్మణ మహిళలు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# జయశంకర్ ఆశయాలను భావితరాలకు చాటాలి...

- జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి.




**ఆగస్టు 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**గురువారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ 92వ జయంతి సందర్భంగా జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించి , పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిని స్ట్రేషన్ అధికారి అంజి రెడ్డి , జిల్లా అధికారులు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చందనాపూర్ గ్రామ వారాంతపు సంతను ప్రారంభించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.



- తోట్ల తిరుపతి యాదవ్.

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** ఈరోజు రామగిరి మండలం చందనాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రతి వారానికి ఒకసారి నిర్వహించే వారాంతపు సంతను గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ తో కలిసి మంతని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట్ల తిరుపతి యాదవ్ కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సంతలో కూరగాయలు పండ్లు కిరాణ వస్తువులు వ్యవసాయానికి అవసరమైన వస్తువులు ఇతర నిత్యవసర సరుకులు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు గ్రామ ప్రజలు చుట్టూ ఉన్న గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అన్వర్ చందనాపూర్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య ఎరుకలు ఓదెలు తదితరులు పాల్గొన్నారు

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం

- "ఫీజుల బకాయి - బీజేపీ లడాయి" కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి

**ప్రజావాణి, ఆగస్టు 06 హనుమకొండ:**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంటెస్టెడ్ కాండిడేట్ శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారతీయ జనతా యువమోర్చా హనుమకొండ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ గారి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ఇంజనీరింగ్, డిగ్రీ కాలేజీలలో నిర్వహించిన "ఫీజు బకాయి -- బీజేపీ లడాయి" నిరసన కార్యక్రమంలో శ్రీమతి రావు పద్మ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. "కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈరోజు తెలంగాణ యువతకు శాపంగా మారింది. ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక, ఉద్యోగ ఇంటర్వ్యూలకు వెళ్లలేక విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు రాక, డిగ్రీ, ఇంజనీరింగ్



విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక ఉన్నత విద్య ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మాట దాటవేసారు" అని విమర్శించారు. తన హక్కుల కోసం, న్యాయమైన డిమాండ్ల కోసం ప్రశ్నించిన నిరుద్యోగులను, విద్యార్థులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రిమినల్స్‌గా ముద్ర వేయడం అత్యంత దారుణమని ఆమె మండిపడ్డారు. తెలంగాణ విద్యార్థులు, నిరుద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ మరియు బిజెవైఎమ్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రతి



అర్హులైన విద్యార్థికి ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వంపై నిరంతర ఒత్తిడి తీసుకువస్తామని, విద్యార్థుల విద్యా భవిష్యత్తు భద్రత కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ పోరాటంలో విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు శ్రీరాం రెడ్డి, బండి భాస్కర్, రాము గౌడ్, బిజెవైఎమ్ జిల్లా నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామాభివృద్ధి



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 6.**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నాగారం గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని కమాన్ పూర్ మండలం నాగారం సర్పంచ్ పొనగంటి కుమార్ అన్నారు.గురువారం నాగారం గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.పలు అభివృద్ధి పనులకు తీర్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ... నాగారంలో చేయాల్సిన పనులను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో అభివృద్ధి చేస్తానని అన్నారు.అలాగే అభివృద్ధి పనులకు ప్రతి వార్డు సభ్యుడు తమతో ఉండి పాలుపంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి అల్లి రామ్మోహన్ తో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పలువురు సర్పంచ్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.

# మన ప్రజావాణి వార్త కథనానికి స్పందన...!

- ఎర్ర బండ చేను ప్రాంతాన్ని పరిశీలించిన ఎన్ఎస్పి అధికారులు
- బాధితులకు చుట్టుపక్క ఉన్న సర్వే నెంబర్లను గుర్తించిన అధికారులు...?
- నేలకొండపల్లి తాహసిల్దార్ కు అందిన దరఖాస్తు
- సమగ్ర సర్వేలో హద్దులు నిర్ణయించి... సర్వే నెంబర్ గుర్తించి న్యాయం చేస్తాం
- బాధిత కుటుంబాలకు తహసిల్దార్ రాంప్రసాద్ హామీ
- ఎన్ ఎస్ పి భూసేకరణ అవార్డు రికార్డులు అందుబాటులో లేవా...?
- ఈసారైనా బాధిత కుటుం బాలకు భరోసా కలిగే నా...?
- మన ప్రజావాణి సమగ్ర ప్ర త్యేక కథనం...3

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని నేలకొండపల్లి రెవెన్యూ పరిధిలోని ఎర్రబండ చేను ప్రాంతంలో ఉన్న సుమారు ఎకరం 10 కుంటల వ్యవసాయ భూమికి సంబంధించిన సర్వే నెంబర్లు గుర్తించలేక బాధిత కుటుంబం ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. గతంలో ఇదే భూమిని గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు అక్కి అబ్బులయ్య సైదమ్మ తన భూమి ని ఇద్దరు కుమారులకు రాతపూర్వకంగా రాసిచ్చినప్పటికీ ప్రస్తుతం సంబంధిత సర్వే నెంబర్లు గుర్తించలేకపోతున్నారని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక సారు..! కొంచెం సర్వే నెంబర్లు భూమి వివరాలు తెలపండి...? భూమి వివరాలు కుటుంబ సభ్యుల మనోవేదన పై వరుసగా వార్తా కథనాలు ఇటీవల ప్రచురితమైన నేపథ్యంలో


జనరల్ న్యూస్

మంగళవారం , ఆగస్టు 04, 2026

సారూ....! కొంచెం సర్వేనెంబర్లు భూమి వివరాలు తెలపండి...?

- హక్కుదారులు మరణించారు వారసులకు తప్పని ఇబ్బందులు...?
- ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన జాడ లేని సర్వే నెంబర్లు..?
- తండ్రి మరణం 45 ఏ ళ్ళ క్రితం వృద్ధాప్యంలో తల్లి...?
- సర్వే నెంబర్లు భూమి వివరాల కోసం ఓ కుటుంబం వెతుకులాట...?
- ఫీల్డ్ లో ఉన్నారు... భూమి రికార్డులు కనిపించకపాయే...?
- ఏ హక్కులు లేకపోతే గతంలో క్వారీకి లీజ్ కి ఎలా ఇచ్చారో...?
- నేలకొండపల్లి లో సర్వే నెంబర్ల వ్యవహారం చిత్రం... భలే విచిత్రం...?

ఎన్ఎస్పి ఏఈ మదీన జె ఈ రుత్విక్ లు సిబ్బంది చెరువు మాదారం 4ఎల్ ఓటి ఛానల్ ను క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించి భూమికి సంబంధించిన వివరాలపై కుటుంబ సభ్యులు సమక్షంలో ఆరా తీశారు. ఈ భూమికి మూడు వైపులా ఉన్న సర్వే నెంబర్లను అధికారికంగా గుర్తించారని సమాచారం. ఇరిగేషన్ శాఖ అధికారులు గురువారం క్షేత్రస్థాయిలో భూమిని పరిశీలించారు. అయితే పరిశీలన అనంతరం ఈ భూమికి ఒకవైపున 562/1/1 700/ఆ 701 ఉన్నట్లు అధికారికంగా గుర్తించారు.చుట్టుపక్కల భూముల సర్వే నెంబర్లు మాత్రం కనిపిస్తున్నాయని అధికారులు బాధితులకు తెలిపారు. దీంతో బాధిత కుటుంబం మరింత ఆందోళన వ్యక్తం చేస్తోంది. తరతరాలుగా సాగు చేస్తున్న భూమిని అనుభవిస్తున్నప్పటికీ అధికారిక రికార్డుల్లో సర్వే నెంబర్లు లేకపోవడంతో పూర్తి హక్కులతో వినియోగించుకునే పరిస్థితి లేకుండా పోయిందని సంక్షేమ పథకాలు కూడా అందని దుస్థితిపై కుటుంబ సభ్యులు మనోవేదన చెందుతున్నారు.ప్రభుత్వం రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశాలు జారీ చేయడంతో రీ సర్వే పనులు మండల వ్యాప్తంగా



జోరుగా కొనసాగుతుందని సమాచారం. ప్రధానంగా ప్రభుత్వ రీ సర్వేలోనైనా బాధిత కుటుంబాలకు న్యాయం దక్కాలని పలువురు స్థానికులు ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ ఎన్ఎస్పి అధికారులు దృష్టి కేంద్రీకరించి పాత రెవెన్యూ రికార్డులు, ఫీల్డ్ మ్యాపులు, సెటిల్‌మెంట్ పత్రాలు, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువల భూసేకరణ అవార్డు వివరాలు పరిశీలించి న్యాయం చేయాల్సిన అవసరం ఉన్నదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కాగా నే లకొండపల్లి మండలంలో భూ సేకరణ మ్యాపుల సమాచారం అవార్డు వివరాలు లేకపోవడం విశేషం. ఎన్ఎస్పి కి సంబంధించిన పలు రికార్డులు అందుబాటులో లేవని తెలిసింది. గతంలో సదరు బాధితులకు చెందిన భూమిని ఓ క్వారీ యజమానికి లీజుకు ఇచ్చినట్లు అనంతరం మరో క్వారీ యజమాని రంగంలోకి దిగినట్లు ఆ తర్వాత మరో క్వారీ యజమాని వచ్చినట్లు తెలిసింది. ఇప్పటికైనా రెవెన్యూ ఇరిగేషన్ శాఖ రికార్డులను సమగ్రంగా పరిశీలించి సంబంధిత భూమికి చెందిన అసలు వివరాలు వెలుగులోకి తీసుకొచ్చి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. కాగా గురువారం స్థానిక నేలకొండపల్లి తహసీల్దార్ రాంప్రసాద్ కు బాధితులు మరో వినతిపత్రం అందజేసి న్యాయం చేయాలని కోరారు ఈ సందర్భంగా తహసిల్దార్ స్పందిస్తూ సమగ్ర సర్వేలో సమాచారం అందించి రెవిన్యూ రికార్డులు పరిశీలించి బాధిత కుటుంబానికి ఆ భూమికి సంబంధించిన సర్వే నెంబర్లు సరిహద్దులు నిర్ణయించి న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారు. దీంతో బాధిత కుటుంబాల సభ్యులు తాహసిల్దార్ కు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామంలో పందులు కనిపిస్తే కఠిన చర్యలు




**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 6.**కమాన్ పూర్ మండలం కమాన్ పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పందులు కనిపిస్తే దాని యజమాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ హెచ్చరించారు.ఇటీవలే పలువురు గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ కు పందుల స్వైర విహారం పై ఫిర్యాదు చేశారు.తమ ఇండ్లలో చొర బడుతున్నాయని తెలిపారు.దీంతో గురువారం రోజున కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలో తిరుగుతున్న పందులను పట్టించి వేరే చోటికి తరలించారు.అలాగే గ్రామంలో పందులు విచ్చలవిడిగా తిరిగితే వారి యజమానులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.సర్పంచ్ ఆదేశాల మేరకు వాటిని పట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాము,సిబ్బంది మంగ సంతోష్ ఉన్నారు.

## కరెంట్ అధికారుల నిర్లక్ష్యానికి యువకుడు బలి.






**మఠంపల్లి ఆగస్టు 6 (ప్రజావాణి)**కరెంట్ అధికారుల నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి చెందిన సంఘటన రామచంద్రపురంలో జరిగింది. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన మాలోతు మణికంఠ (16) తండ్రీ కేవలా పొలంలో నాట్లు వేయిస్తుండగా పక్క పొలంలోని మాలోతు అంజయ్య (35) తండ్రి మీటియా అనే వ్యక్తి మాలోతు మణికంఠకు ఫోన్ చేసి పొలానికి పిలిపించి కరెంట్ వైర్లు కిందకి వేలాడుతున్నాయి, నువ్వు నా ట్రాక్టర్ మీద కూర్చుని చేతులు పైకి ఎత్తు నేను ఫోటో తీస్తాను. కరెంటు డిపార్ట్మెంట్ వాళ్లకు పంపిద్దామని చెప్పి మాలోతూ అంజయ్య మాలోతూ మణికంఠ ను పిలిపించాడు. కరెంటు గురించి తెలియని మాలోతూ మణికంఠ మాలోతు అంజయ్య ట్రాక్టర్పై కూర్చొని చేతులు పైకి ఎత్తగానే కరెంటు వైర్ చాలా కిందికి ఉండడంతో చేతులకు తగిలి వెంటనే కరెంట్ షాక్ తగిలి కింద పడిపోయాడు. కింద పడిపోయిన మణికంఠ ను పక్కకు తీసి చూడగా కరెంటు షాక్ తగిలిన వెంటనే చనిపోయాడని తెలిసింది. విషయం తెలుసుకున్న మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కరెంట్ సమస్య గురించి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన కరెంటు ఏఈ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామంలో కరెంటు గురించి ఎప్పుడు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని ఏఈ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రామచంద్రపురం గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. మణికంఠ మరణంతో రామచంద్రపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**రాయికల్; ఆగస్టు 06(ప్రజావాణి):**జగిత్యాల జిల్లా రాయికల్ మండల పరిధిలో ఖాళీగా ఉన్న 10 అంగన్వాడీ టీచర్ పోస్టుల భర్తీకి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ జయప్రద ఒక ప్రకటనలో తెలిపారు.మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో గ్రామానికి ఒకటి చొప్పున 7 పోస్టులు మంజూరు కాగా వాటి వివరాలు:శ్రీరాంనగర్ - ఓసి,వీరాపూర్ - బీసీ-సి, వస్తాపూర్ - ఓసి/మాజీ సైనికులు, భూపతిపూర్- బీసీ-ఈ,రామారావుపల్లి - బీసీ-బి,మంక్యానాయక్ తండా- ఎస్టీ, రామాజీపేట - ఈడబ్ల్యూఎస్ రాయికల్ మున్సిపల్ పరిధిలో 3 పోస్టులు మంజూరయ్యాయి. వాటిలో 8వ వార్డులో 2 పోస్టులు -ఒకటి ఈడబ్ల్యూఎస్, మరొకటి బీసీ-డి, 9వ వార్డులో బీసీ-ఏ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కలిగిన మహిళలు మాత్రమే అర్హులని,తేది:01-07-2026 నాటికి 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయసు ఉండాలని, అభ్యర్థి సంబంధిత అంగన్వాడీ కేంద్రం పరిధిలోని గ్రామపంచాయతీ లేదా పట్టణ వార్డు స్థానికురాలై ఉండాలన్నారు.దరఖాస్తులను ఈ నెల 21వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరిస్తామన్నారు.ఎంపిక ప్రక్రియ రిజర్వేషన్ సంబంధిత వివరాలను ఆయా గ్రామ పంచాయతీల నోటీస్ బోర్డులపై అంగన్వాడీ సూపర్వైజర్లు అనూహ్య, పద్మావతి, మమత ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అతికించారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను తేదీ:27-08-2026 నుండి 05-09-2026 లోపు జగిత్యాల ఐసీడీఎస్ కార్యాలయంలో తప్పనిసరిగా వెరిఫికేషన్ చేయించుకోవాలని సీడీపీఓ సూచించారు.అర్హులైన మహిళలు చివరి తేదీలోగా దరఖాస్తు చేసుకుని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి



**జైపూర్, ఆగస్టు 6, ప్రజావాణి:** స్థానిక మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో శ్రీపతి బాపు రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సేవలు, చూపిన సిద్ధాంత మార్గం అమూల్యమైనవని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ జి. భాగ్యలక్ష్మి, ఏపీవో బి. బాలయ్య, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రావతి, జూనియర్ అసిస్టెంట్ ఐ. తిరుపతి, ఈసీ రాజమౌళి, కాన్కూర్ పంచాయతీ కార్యదర్శి బి. శ్రావణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు భావితరాలకు ఆదర్శం



**చిలుకూరు ఆగస్టు 06(ప్రజావాణి):** తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆశయాలు భావితరాలకు ఆదర్శప్రాయమని చిలుకూరు ఎంపిడివో ముక్కపాటి నరసింహారావు అన్నారు. గురువారం ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆయన చేసిన పరిశోధనలు, ఉద్యమం, త్యాగం చిరస్మరణీయమని, సమాజ అభివృద్ధి కోసం విద్య, సామాజిక చైతన్యం, ప్రజాసంక్షేమం ఎంతో కీలకమని ఆయన బోధించిన విలువలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కల్పన వంటి అంశాలలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలకు జవాబుదారీతనంతో సేవలందిస్తూ అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిబద్ధతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ముక్కపాటి నరసింహారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కంచర్ల గ్రామానికి రాత్రి బస్సు సౌకర్యం

● సర్పంచ్ సామల్ల దేవరాజ్



**వీర్నపల్లి ఆగస్టు 6 ప్రజావాణి:** కంచర్ల గ్రామానికి రాత్రి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ సామల్ల దేవరాజ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు సిరిసిల్ల డిపో మేనేజర్ వినతిపత్రం ఇచ్చారు. రాత్రి బస్సులు లేక విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు, ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎం డి చాంద్ పాషా డిపో మేనేజర్ తెలియజేశారు వినతిని స్వీకరించిన డిపో మేనేజర్ రేపటి నుండి వనపల్లి రాత్రి బస్సును కంచర్ల మీదుగా నడుపుతామని హామీ ఇచ్చారు. రాత్రి బస్సు ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు ఆర్ టి సి డిపో అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అందోల్ నియోజకవర్గ అధ్యక్ష పదవికి జోగ్యల్ల రాజు రాజీనామా



తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అందోల్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొనసాగుతున్న జోగ్యల్ల రాజు తన పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. తనకు ఇప్పటివరకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, జర్నలిస్టు మిత్రులకు, సంఘ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షునిగా పనిచేసిన కాలంలో జర్నలిస్టుల సంక్షేమం, సంఘ బలోపేతం, సభ్యత్వ నమోదు, వివిధ సేవా కార్యక్రమాల నిర్వహణలో తన వంతు కృషి చేశానని జోగ్యల్ల రాజు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల అభ్యున్నతికి తన సహకారం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ రాజీనామా లేఖను సంఘ రాష్ట్ర నాయకత్వానికి సమర్పించినట్లు సమాచారం.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య జయశంకర్ చేసిన కృషి మరువలేనిది



**రాయికల్: ఆగస్టు06(ప్రజావాణి)** :తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర మనుమయ సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సంఘం సభ్యులు నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మానాల వెంకటి, ప్రధాన కార్యదర్శి కొమురోజు వెంకట రాములు,కోశాధికారి మానాల శ్రీహరి, సభ్యులు పిప్పోజీ మహేందర్ బాబు, గట్టిపెల్లి నరేష్ కుమార్, పాలిక రవీందర్, శ్రీగద్దె రాజు, గొల్లపల్లి వెంకటరమణ,సుతారి కిషన్,చింతల అజయ్ కుమార్, మగ్గిడి మురళి, కొత్తపల్లి లింగమూర్తి, కిషన్, అంజయ్య, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తాజ్పూర్ గ్రామాన్ని సందర్శించిన జిల్లా అధికారులు...

- గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటి పరిశీలన.
- గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి డిపిఓ డిఎల్పిఓ.



**ఆగస్టు 06 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం రోజు జిల్లాస్థాయి అధికారులు డిపిఓ శ్రీనివాస్ రెడ్డి , డిఎల్పిఓ శ్రీకాంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలు , వాటికి సంబందించిన వివరాలు పరిశీలించడానికి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. అందులో భాగంగా గ్రామ సర్పంచ్ గ్రామంలో పర్యటించిన జిల్లా స్థాయి అధికారు లను శాలువాలతో సత్కరించి ఆహ్వా నించడం జరిగింది. ఈ సందర్భంగా వారు గ్రామంలోని డంపింగ్ యార్డు ను సందర్శించి నాలుగు రకాల చెత్త సేకరణను పరిశీలించిన అనంతరం వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కల పెంపకాన్ని , సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని సర్పంచ్ ని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ స్వంత ఖర్చులతో పునరుద్దరణ చేయబడిన గ్రామ ఎంపియుపి పాఠశాలను సందర్శించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే విదంగా విబి జీరామ్ జలసిరి కార్యక్రమంలో భాగంగా కొత్తగా నిర్మాణం జరుగుతున్న ఇంటింటికి ఇంకుడు గుంతలను పరిశీలించి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారికి అవసరమైన ప్రతి సమాచారాన్ని గ్రామ సర్పంచ్ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించినందుకు గాను జిల్లా స్థాయి అధికారులకు గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్ , గ్రామ పంచాయతి కార్యదర్శి నర్సింగ్ రావు , ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ , వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ , మహ్మద్ గాలిబీ యాకుబ్ , బొమ్మారపు రామక్రిష్ణ , లక్ష్మి బాలరాజు , బీట్కూరి మహేష్ , వరిగంటి మానస నాగరాజు , షేక్ అహ్మద్ , యఫ్ ఏ రామస్వామి , ఆశ కార్యకర్త , కారోబార్ , గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత చేప పిల్లల పథకానికి 116 కోట్లు ప్రకటన

- నిధుల కేటాయింపు పట్ల సీఎం డిప్యూటీ సీఎం మంత్రులకు కృతజ్ఞతలు
- మామిడి వెంకటేశ్వర్లు
- జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** 2026 – 27 సంవత్సరానికి మత్స్యకారులకు ప్రభుత్వం ఉచిత చేప పిల్లల కొరకు 116 కోట్లు బడ్జెట్ ను ప్రకటించిన సందర్భంగా జిల్లా మత్య పారిశ్రామిక సహకార సంఘం – ఖమ్మం జిల్లా అధ్యక్షులు మామిడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ అభివృద్ధి మంత్రి వాకటి శ్రీహరి ముదిరాజ్ కృషితో రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిధులు కేటాయించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఖమ్మం జిల్లా లోని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లకు జిల్లా మత్స్యకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఈ ప్రభుత్వానికి మత్స్యకారుల మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధి కొరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను విడుదల చేస్తుందని తెలుపుతూ ఆగిపోయిన ఇన్సురెషన్ పాలసీని పొడిగిస్తున్నట్లు తెలిపారు . మరియు మత్స్యకారుల అభివృద్ధి కొరకు మోటార్ సైకిల్స్ , వలలు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు . ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రాన్ని మత్స్య సంపదలో ముందించుతామని తెలిపారు . ఈ కార్యక్రమంలో జిల్లా మత్య పారిశ్రామిక సహకార సంఘం ఖమ్మం డైరెక్టర్లు కన్నబోయిన శ్రీనివాసరావు , ఆత్మకూరు వీరబాబు , మత్స్య సొసైటీలఅధ్యక్షులు ఎస్కే కాసిం , మద్దుల నాగేశ్వరరావు , తురక వెంకన్న , చెన్న బోయిన వెంకటేశ్వర్లు , శీలం శ్రీను , బొమ్మన పోయిన వెంకయ్య , ముద్రబోయిన రాంబాబు , పిట్టల కొండయ్య , పిట్టల బుచ్చయ్య , పంగా వెంకన్న మరియు కార్యదర్శులు షేక్ నాగులు మీరా , తౌడ బోయిన కృష్ణ , బోయిన రామయ్య , దొండా దుర్గయ్య , పల్లెబోయిన వెంకట్రామయ్య చింతల సంపత్ కుమార్ ధరావత్ శ్రీను పులి బుజ్జి సత్యనారాయణ తోటపల్లి సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..





**ప్రజావాణి,నెల్లికుదురు:** మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి,బడి తండాల పరిధి అంగన్వాడి సెంటర్లలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు.

బ్రాహ్మణ కొత్తపల్లిలో.. ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ విజయలక్ష్మి సూపర్వైజర్ ఎన్.సరిత ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు జరగా సర్పంచి చిర్ర యాకాంతం గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తల్లులకు గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పిస్తూ తల్లి పాలు పిల్లలకు తొలి టీకా వంటివన్నారు. ముర్రుపాలు పిల్లలకు పుట్టిన గంటలోనే కట్టించాలని సూచించారు. డబ్బా పాలు వద్దని తల్లిపాలే ముద్దని చెప్పారు. తల్లిపాలతో పిల్లలకు స్థూలకాయం వంటివి రావని, బ్యాక్టీరియా వంటివి చేరకుండా కాపాడుతాయన్నారు. అనంతరం పిల్లలకు కమ్యూనిటీ బేస్ ఈవెంట్ అక్షరాభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల ఉపేందర్, వార్డు సభ్యులు మురళీకృష్ణ యాదవ్, అంగన్వాడీ టీచర్లు శ్రీ జ్యోతి, డి కవిత,ఎం కవిత,మెడికల్ ఆఫీసర్ స్వాతి,ఆశా వర్కర్లు మహిళలు పాల్గొన్నారు.

బడితండాలో...బడి తండాలో సూపర్వైజర్ జలగం సునీత ఆధ్వర్యంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలు జయశంకర్ జయంతి కార్యక్రమానికి సర్పంచి బిలావతు ధనమ్మ అమృనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు గర్భిణీలకు బాలింతలకు అవగాహన కల్పిస్తూ తల్లిపాలే పిల్లలకు శ్రీరామరక్ష అన్నారు. శిశువు పుట్టిన అనంతరం ముర్రుపాలను పట్టించాలని ఇవి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని పెంచి తొలి టీకా తరహాలో పనిచేస్తాయన్నారు. తల్లి పాల1000 రోజుల ప్రాముఖ్యతపై వివరించారు. ఆరు మాసాల పాటు క్రమం తప్పకుండా పాలను పిల్లలకు ఇవ్వాలని సూచించారు. అంతక మునుపు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాధనలో జయశంకర్ పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, వి,కవిత,అరుణ మహిళలు పాల్గొన్నారు.

# కోటగిరి,పోతంగల్ సెక్టార్లలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

- మహిళా ఆరోగ్య మే సమాజ ఆరోగ్యం.
- సిడిపిఓ నందిని.
- తల్లిపాల శక్తి ఏమిటో పోచారం ద శ్రీనివాస్ రెడ్డి గారే నిదర్శనం.
- ఏపిఎం భాస్కర్.
- ముర్రె పాలు బిడ్డకు తొలి రక్షణ కవచం(టీకా).
- పీఎచ్ఎన్ఓ కృష్ణవేణి.
- తల్లిపాలు బిడ్డలకు అమృతం.
- ఐసిడిఎస్ సూపర్వైజర్లు కొమరవ్వ,వెంకటరమణమ్మ.





**కోటగిరి/ప్రజావాణి:**–తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటేనే ఆరోగ్య సమాజం నిర్మాణం అవుతుందని బోధన్ ఇంచార్జ్ ఐసిడిఎస్ సిడిపిఓ నందిని పేర్కొన్నారు.నేటి వరకు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆరోగ్యంగా ఉన్నారంటే అది ఆయన చిన్నప్పుడు తల్లిపాలు తాగడం వల్లనేనని,ఈ విషయం ఆయన ప్రతి వేదికపై చెబుతూ ఉంటారని ఉమ్మడి కోటగిరి మండలం ఐకెపి ఎపిఎం భాస్కర్ గుర్తు చేశారు.ముర్రె పాలు బిడ్డకు తొలి రక్షణ కవచం,పుట్టిన గంటలోపు తల్లి ముర్రె పాలు తాగించడం అంటే బిడ్డకు సహజ టీకా వేసినట్టేనని వర్ని మండల పీఎచ్ఎన్ఓ కృష్ణవేణి అన్నారు.తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానమని కోటగిరి పోతంగల్ మండలాలకు చెందిన ఐసిడిఎస్ సూపర్వైజర్లు కొమరమ్మ,వెంకటరమణ అన్నారు.తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా కోటగిరి,పోతం గల్ సెక్టార్ పరిధిలోని గర్భిణులు,బాలింతలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో గురు వారం పోతంగల్ మండల కేంద్రంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బోధన్ ఇంచార్జ్ సీడీపీఓ నందిని ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.అనంతరం గర్భిణులకు శ్రీమంతం,చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిం చారు.ఈ సందర్భంగా సిడిపిఓ నందిని,పీఎచ్ఎన్ఓ కృష్ణ వేణి,ఐకేపి ఏపిఎం భాస్కర్,సూపర్వైజర్లు కొమరమ్మ వెంకటరమణ మాట్లాడుతూ.బిడ్డ పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి.తల్లి పాలు ఇవ్వడం వల్ల తల్లీబిడ్డల మధ్య అనుబంధం పెరుగు తుందన్నారు.బిడ్డకు 2 గంటలకు ఒకసారి పాలు ఇవ్వాలనీ. పోతపాలు తాగించడం వల్ల బిడ్డ బలహీనపడతాడని అన్నారు.పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి ముర్రె పాలు తాగించాలనీ.బిడ్డను వెచ్చగా తల్లి వద్ద ఉంచాలనీ.శిశువు పుట్టిన దగ్గర నుండి 2 సం.ల వయస్సు వరకు బిడ్డ జీవితంలో 100 0 గోల్డెన్ డేస్ అని.ఈ సమయంలో తీసుకునే పోషకాహార మే బిడ్డ భవిష్యత్తును నిర్ణయిస్తుంది అన్నారు.తల్లిపాలు తాగించడం వల్ల రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా ఉంటాయని తెలిపారు.బాలింతలు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలనీ,గర్భంతో ఉన్నప్పుడు మంచి విషయాలు వినడం,రామాయణం,మహాభారతం వంటి ఆధ్యాత్మిక సినిమాలు చూడాలన్నారు.బిడ్డకు పాలిచ్చేట ప్పుడు పాటలు,శ్లోకాలు చెబుతూ బిడ్డను నిమరాలి అని సూచించారు.గర్భిణులు,బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో ఒకపూట సంపూర్ణ భోజనం తప్పనిసరిగా చేయాలనీ అన్నారు.5 సం.ల వరకు పిల్లలను అంగన్వాడీలో చేర్పిస్తే ఆటపాటల ద్వారా వారు విద్యను నేర్చుకుంటారని అన్నారు.ఎన్ఎఫ్హెచ్ఎస్ సర్వే ప్రకారం 100 మందిలో 57 శాతం మంది మాత్రమే ముర్రె పాలు తాగిస్తున్నారని,ఇంకా చాలా మందిలో అవగాహన తక్కువగా ఉందని అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి సంధ్యారాణి హన్మండ్లు,వార్డ్ మెంబర్ సంధ్య,ఏఎన్ఎం శివభాయి, ఐకెపి.సిసి.సాయిబాబా,కోటగిరి,పోతంగల్ మండలాలకు చెందిన అంగన్ వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు, గర్భిణులు,బాలింతలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చింతలూరు అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు



**రాయికల్, ఆగస్టు 06(ప్రజావాణి)** :రాయికల్ మండలం చింతలూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ వనిత రమేష్ నాయక్ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు, అంగన్వాడీ పిల్లలు ప్రతిరోజు అంగన్వాడీలో అందించే ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని కోరారు. అదేవిధంగా పిల్లల వయస్సుకు అనుగుణంగా బరువు, ఎత్తు ఉండేలా పౌష్టికాహారాన్ని మాత్రమే తినిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీంద్రారెడ్డి, ఉప సర్పంచ్ నర్సయ్య, అంగన్వాడీ టీచర్ మమత, ఆశా వర్కర్ శైలజ,గర్భిణులు, బాలింతలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఇంటింటికి పంపిణి చేసిన ప్రణవ్

- ప్రతి గడపకు సంక్షేవ ంం-ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ఇదే ప్రజాపాలన లక్ష్యంవొడితల ప్రణవ్
- ఇల్లందకుంట మండలంపరిధిలోని గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి పంపిణీ చేసిన ప్రణవ్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన,గృహ ప్రవేశంలో పాల్గొన్న ఇంచార్జి
- గ్రామాల్లో ఉన్న సమస్యల కు పరిష్కారం చూపెడుతున్నాం.





**జమ్మికుంట ఆగస్టు 6 (ప్రజావాణి)**ప్రజలకు ఉపయోగపడే సిఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజలకు త్వరగా అందజేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గడపకు సంక్షేమాన్ని,ప్రతి ఇంటికి అభివృద్ధి ఫలాలు ప్రజాపాలన ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం రోజున ఇల్లందకుంట మండల పరిధిలోని ఇల్లందకుంట మండలంచిన్న కోమటిపల్లిటేకుర్తిబూజునూరు, రాచపల్లి మల్లన్న పల్లిశ్రీ రాముల పల్లికనగర్తిలక్ష్మాజీ పల్లిమల్యాలవాగొడ్డు రామన్న పల్లి గ్రామాల్లో 24 చెక్కులను దాదాపు ఎనిమిది లక్షలు విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను నేరుగా ఇంటి,ఇంటికి వెళ్లి లబ్ధిదారు లకు అందజేశారుఅనంతరం ప్రణవ్ మాట్లాడుతూ పట్టణాల్లో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు ప్రజలు తమ వద్దకు తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందిస్తున్నామనిపార్టీ కార్యకర్తలకునాయకులకు ఇదే సూచన చేశామని తెలిపారు ప్రజలకు సంక్షేమంఅభివృద్ధి విషయంలో రాజీపడమనిఈ సంద ర్భంగా శ్రీరాములపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు గృహప్రవేశంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ ఛైర్మెన్ రామారావుమండల అధ్యక్షుడు పెద్ది కుమార్ జిల్లా అధికార ప్రతినిధులుడైరక్టర్లువివిధ గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులుప్రజా ప్రతినిధులుకాంగ్రెస్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జననేత పెద్ది సేవలు చిరస్మరణీయం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటానికి నివాళులు



**చెన్నారావుపేట ఆగస్టు 6 ప్రజావాణి** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివగత పెద్ది సుదర్శన్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామ ప్రజలు కొనియాడారు. గురువారం నల్లబెల్లి గ్రామంలో పెద్ది సుదర్శన్ రెడ్డి ఎడోవ రోజు కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన మృతి నియోజకవర్గానికి తెలంగాణకి తీరని లోటని, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడని నాయకులు, మహిళలు స్మరించుకున్నారు.?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మొర్రి కట్టయ్య, మాజీ ఎంపీటీసీ మొగిలి కేశవ రెడ్డి, అల్లంనేని వాసు,బుర్ర నర్సమ్మ, గోపగాని లక్ష్మీ, మేడి ఉపేంద్ర, శేషమ్మ, బుడిగే యాదమ్మ, బుడిగే సారమ్మ, పల్లె వసంత, రామగోని ఉమా, బుర్ర అరుణ, మేడి రజిత, లింగాల స్వరూప, బుర్ర అనిత, జాటుతూ సునీత, భూక్యా సాలమ్మ, కోటగిరి ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పుసాక గ్రామపంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు...

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ వరస. మంగమ్మ



**బూర్గంపాడు, ఆగస్టు 6 (ప్రజావాణి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామపంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శిశువులకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించాలని, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశువు ఆరోగ్యవంతంగా ఎదుగుతాడని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. తల్లిపాలు తల్లి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వర్స మంగమ్మ, ఉప సర్పంచ్ పోదాం సుధాకర్, వార్డు సభ్యుడు కొరసా.వెంకటేశ్వర్లు, అజ్మీర. బాబురావు, బూర్గంపాడు మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వరస లక్ష్మయ్య, అంగన్వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో 9 తేదిన ఉచిత కంటి వైద్య శిబిరం

- పోస్టర్లను విడుదల చేసిన బిజెపి నాయకులు



**అనంత పురం బ్యూరో ఆగస్టు 06 మన ప్రజా వాణి :**ఆగస్టు 9వ తేదీన ఆదివారం అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్‌లో నిర్వహించనున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్లను ఈరోజు ఘనంగా విడుదల చేశారు.
బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ పోస్టర్లను బీజేపీ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్ ,రాష్ట్ర సెల్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, సేవా దృక్పథంతో నగర ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అశోక్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకుని ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారుఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఆగస్టు 9వ తేదీ న ఉదయం 9.00 గంటల నుండి కంటి పరీక్షలు ప్రారంభమవుతాయని, పరీక్షలు చేయించుకునేవారు ముందుగా వచ్చి తమ పేర్లు నమోదు చేసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్షలు ఆపరేషన్లు ఓ సంస్థ సహకారంతో వైద్యుల సూచన మేరకు ఆపరేషన్ అవసరమైన వారికి కడప జిల్లాలోని పుష్పగిరి ఆసుపత్రిలో పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని చెప్పారు. అనంతపురం నుండి కడప వరకు రవాణా, వసతి, భోజన సదుపాయాలు కూడా ఉచితంగా కల్పించబడతాయని తెలిపారు. నగర ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మరిన్ని వివరాలకు 70932 27885, 6301815453 ఈ నెంబర్లకు ఫోన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని తన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ మల్లారెడ్డి బోయ లక్ష్మణ్, మిట్ట రాజా, వాల్మీకి కుళ్ళాయప్ప, చక్రధర్ యాదవ్,చంద్రశేఖర్, అనిల్, సాయి వివేక్, నాగేంద్ర, కాటమయ్య, రఘు,దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ ఆటపాటలే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి.

- సోంపూర్ పోచిరాం మాదిగ.
- కోటగిరిలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతి.



**కోటగిరి/ప్రజావాణి:**-తెలంగాణ ఉద్యమానికి గద్దర్ ఆట పాటలే ఊపిరి పోషాయని ఎమ్మార్పీఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ సోంపూర్ పోచిరాం మాదిగ పేర్కొన్నారు.గురువారం కోటగిరి మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి గద్దర్ 3వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు గద్దర్ చిత్రపటానికి పూల మాలలు వేసి,రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సోంపూర్ పోచిరాం మాట్లాడుతూ.తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమంలో గద్దర్ తన గొంతు తోనే సమాజంలో విప్లవ జ్వాలలు రగిలించారని,ఆయన పాటలే ఉద్యమానికి ఊపిరి పోషాయని గుర్తు చేశారు.గద్దర్ ఆశయ సాధనే తమ లక్ష్యమని ఎమ్మార్పీఎస్ నాయకులు ఈ సందర్భంగా తెలి పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పేగు లాలయ్య మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం శ్రీనివాస్,గవ్వల అశోక్,నితిన్,అబ్బయ్య,పోశెట్టి,లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు దామర చెరువు తూము సమస్యను పరిష్కరించిన ఇరిగేషన్ అధికారులు

- బిఆర్ఎస్ ఆందోళనలతో దిగివచ్చిన ఇరిగేషన్ అధికార యంత్రాంగం.
- రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇరిగేషన్ శాఖ చర్యలు.





**కోటగిరి/ప్రజావాణి:**-మండల కేంద్రంలోని దామర చెరువు తూము షట్టర్ సమస్యను ఇరిగేషన్ అధికారులు ఎట్టకేలకు పరిష్కరించారు.బుధవారం దామెర చెరువు దుస్థితిపై ఆందోళన చేపట్టడంతో పాటు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఇరిగేషన్ అధికారులు తక్షణమే స్పందించారు.గురువారం ఇరిగేషన్ డిఈ మహమ్మద్ రఫీ, ఏఈ రవికుమార్ ఆధ్వర్యంలో ఇరిగేషన్ సిబ్బంది లష్కర్లు చెరువు వద్దకు చేరుకొని తూము షెటర్ను పరిశీలించి.జెసిబి యంత్రాలతో షెటర్ను బయటకు తీసే పనులు చేశారు.ఎట్ట కేలకు ఇరిగేషన్ అధికారులు కురుకుపోయినా షెటర్ను పైకి లేపడంతోపాటు ఆయకట్టు రైతులకు నీరు వచ్చేలా ఏర్పా టులు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.సుమారు నాలుగు గంటల పాటు జెసిబి యంత్రాలతో ఇరిగేషన్ అధికారులు ప్రయత్నించి తూము షట్టర్ సమస్యను పరిష్కరించారు.బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమాలతో ఇరిగేషన్ అధికారులు దిగిరావడంతో బిఆర్ఎస్ నాయకులకు,ప్రజాప్రతినిధులకు ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.మునుమందు బీఆర్ఎస్ నాయకులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రతి ఒక్కరికి అండగా ఉండాలని రైతులు కోరారు.ఇరిగేషన్ అధికారులు మహమ్మద్ రఫీ,రవికుమార్ మాట్లాడుతూ.చెరువు నిర్వహణను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని.రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు.

# ముర్రుపాలు ముద్దు - ఇతర పానీయాలు వద్దు



**రాయికల్; ఆగస్టు 06 (ప్రజావాణి):**తల్లిపాల వారోత్సవాల షెడ్యూల్ ప్రకారం గురువారం రాయికల్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 9 నెలల గర్భిణులు మరియు ప్రసూతి అయిన బాలింతలను ఆసుపత్రి సిబ్బంది సందర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ రేవతి, ఆర్‌బీఎస్కే మేడం మాట్లాడుతూ మురుపాల ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డకు పాలు పట్టే విధానాన్ని బాలింతలకు ఆచరణాత్మకంగా చూపించారు. పుట్టిన బిడ్డ ఎక్కువ సేపు నిద్రలో ఉంటుంది కాబట్టి బిడ్డను తట్టి లేపి ప్రతి రెండు గంటలకు ఒకసారి పాలు పట్టాలని సూచించారు.డబ్బా పాలు, తేనె కానీ ఇతర పానీయాలు కానీ పట్టకూడదని, బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తప్పనిసరిగా తల్లిపాలు మాత్రమే పట్టాలని తెలియజేశారు. తల్లిపాలు అనేది దేవుడి వరమని అన్నారు.ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ సుధారాణి, ఒడ్నాల రజిత, సృజన డీజీఓ, అంగన్వాడీ టీచర్లు సుజాత, రమాదేవి, వనిత, పద్మ, ఉమాదేవి, రజిత, సుమలత, పుష్పలత, సింధూరి, రాధిక, రాజేశ్వరి, ఏఎన్ఎంలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

- పోటీ ప్రపంచంతో పోటీపడాలి.
- పరీక్ష ఫలితాలలో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవాలి.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజావాణి):**-విద్యార్థినీ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, పోటీ ప్రపంచంలో పోటీ పడాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం వెంకటాపూర్ మండలం జవహర్ నగర్ గ్రామంలో సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో 2 కోట్ల 30 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవనం, అదనపు తరగతి గదులు, ప్రయోగశాల భవనాలను, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి కంప్యూటర్ విద్య ఎంతో అవసరమని, ప్రపంచంలో మానవుడు తలుచుకుంటే సాధ్యం కాంతి ఏమీ లేదని అన్నారు. గొప్ప చదువులు చదివి సమాజానికి ఉపయోగపడే పనులు చేయాలని, ప్రతి ఒక్కరికి సంస్కారం, ధ్యానం ఎంతో అవసరమని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయులు నూతన విద్యా బోధన చేసి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. రానున్న పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలోనే విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు విద్యను బోధించాలని, ప్రభుత్వం విద్య కోసం ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తిన ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రపంచంలో మహిళలు ఏమి తక్కువ కాదని, మహిళలు గొప్ప పదవులు నిర్వహించి ప్రపంచంలో అగ్రగామిలో నిలిచారని అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల పరిసర ప్రాంతాలలో ఒక్క మొక్కను నాటి వాటిని సంరక్షించుకునే బాధ్యత తీసుకోవాలని, చెట్లతోనే అహల్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యాబోధన పై పిల్లలకు అందిస్తున్న ఆహారంపై పరిశీలించడానికి ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని మంత్రి అన్నారు. అంతకుముందు పాలంపేటలోని రామప్ప దేవాలయం వద్ద ప్రసాద్ పథకం రూ.61.99 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన గడువులోగా నాణ్యత ప్రమాణాలతో పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, టూరిజం, డిఈ నటరాజ్, ఏ ఈ విజయ్, ఈ ఓ సిద్ధార్థ రెడ్డి, డి ఈ అరుణ్ కుమార్, ప్రత్యేక అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 30 న హసన్ టాక్లికి మంద కృష్ణ మాదిగ రాక



**బీర్కూర్ /బాన్సువాడ :**కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని హసన్ టాక్లీ గ్రామంలో సాహిత్య సామ్రాట్, లోక్ షాహిర్ అన్నాభావు సాఠె నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఈనెల 30 వ తేదీన చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సామజిక ఉద్యమ నాయకులు, ఎంఆర్పీయస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ విచ్చేస్తున్నట్లు హసన్ టాక్లీ గ్రామ సర్పంచ్ నక్కేవార్ దత్తు పేర్కొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని తన నివాసంలో ఎంఆర్పీయస్ కామారెడ్డి జిల్లా ఇంచార్జి మంథని సామ్యేల్ మాదిగ నేతృత్వంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేయవలసిందిగా ఆహ్వానించినట్లు సర్పంచ్ దత్తు తెలియజేశారు. మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం అంటే వారిని స్మరించుకున్నట్లేనని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రతినిధులు నక్కేవార్ లాలు, బక్కావార్ సాయిలు, నక్కేవార్ మారుతి, సాయినాథ్, బోయి సతీష్, అంకుష్ తదితరులు ఉన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగియనివ్వొద్దు

### చెల్లుబాటు అయ్యే లైసెన్స్‌తోనే వాహనాలు నడపాలి
### వాహనదారులకు జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీమోహన్ సూచన




**తిరుపతి, ఆగస్టు 6 (ప్రజావాణి):** వాహనదారులు తమ డ్రైవింగ్ లైసెన్స్ గడువు తేదీని ఎప్పటికప్పుడు పరిశీలించుకుని, గడువు ముగియకముందే పునరుద్ధరించుకోవాలని తిరుపతి జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీమోహన్ సూచించారు. వృత్తి, వ్యాపార పనుల్లో బిజీగా ఉండటం వల్ల పలువురు వాహనదారులు లైసెన్స్‌ను సకాలంలో పునరుద్ధరించుకోవడం లేదని, దీనివల్ల అనుకోని సమయంలో చట్టపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన కీలక తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ప్రమాదం జరిగిన సమయంలో డ్రైవర్‌కు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే, బీమా సంస్థ నష్టపరిహారం చెల్లించే బాధ్యతపై ప్రభావం పడే అవకాశం ఉందని కోర్టు స్పష్టం చేసిందన్నారు. అయితే ప్రతి కేసు వాస్తవ పరిస్థితులు, బీమా పాలసీ నిబంధనలు, వర్తించే చట్టాల ఆధారంగా నిర్ణయించబడుతుందని తెలిపారు. అందువల్ల వాహనదారులు ఎల్లప్పుడూ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటం అత్యంత ముఖ్యమన్నారు.

**ఇంటి నుంచే లైసెన్స్ పునరుద్ధరణ**

డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగిసిన తేదీ నుంచి ఒక సంవత్సరం లోపు పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకునే వారికి సాధారణంగా కొత్త డ్రైవింగ్ పరీక్ష అవసరం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా ఒకసారి వినియోగించే సంకేతపదం ధృవీకరణ అనంతరం సారథి పరివాహన్ పోర్టల్ ద్వారా నిర్ణీత రుసుము చెల్లించి ఇంటి నుంచే దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. అయితే లైసెన్స్ గడువు ముగిసి ఒక సంవత్సరం దాటిన తర్వాత పునరుద్ధరణకు దరఖాస్తు చేసుకునే వారు నిర్ణీత రుసుముతో పాటు వర్తించే జరిమానా చెల్లించాల్సి ఉంటుం దని, సంబంధిత రవాణా శాఖ కార్యాలయానికి హాజరై డ్రైవింగ్ పరీక్షకు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు.

**పత్రాలు తప్పనిసరిగా వెంట ఉంచాలి**

వాహనం నడిపే సమయంలో ప్రతి వాహనదారుడు తన డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహన రిజిస్ట్రేషన్ పత్రం, కాలుష్య నియంత్రణ ధ్రువపత్రాన్ని తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా రవాణా అధికారి సూచించారు. లైసెన్స్ గడువు ముగిసినట్లయితే వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని, అవసరమైతే సమీప మీ సేవా కేంద్రం ద్వారా కూడా సేవలు పొందవచ్చని తెలిపారు.

"సురక్షితమైన డ్రైవింగ్‌కు నైపుణ్యంతో పాటు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కూడా తప్పనిసరి. గడువు ముగియకముందే లైసెన్స్‌ను పునరుద్ధరించుకుని, సురక్షిత ప్రయాణానికి సహకరించాలి" అని కొర్రపాటి మురళీమోహన్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు.

కావాలంటే ఇదే వార్తను ??"బ్రేకింగ్ న్యూస్" శైలిలో చిన్నగా, లేదా ??పేపర్‌లో మొదటి పేజీకి సరిపోయే మరింత ఆకర్షణీయమైన హెడ్డింగ్‌తో కూడా మార్చి ఇస్తాను.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!



ఏప్రిల్ 2026 ముగియడంతో, కార్ల తయారీ సంస్థలు తమ విక్రయ గణాంకాలను విడుదల చేశాయి. హ్యుందాయ్, టాటా, మహీంద్రా, కియా సానుకూల రీతిలో కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించాయి. గత నెలలో, దాదాపు అన్ని కార్ల బ్రాండ్లు 2026 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే అమ్మకాలలో గణనీయమైన వార్షిక వృద్ధిని నమోదు చేశాయి. దేశీయ మార్కెట్‌లో టాటా మోటార్స్, మహీంద్రా వరుసగా రెండవ, మూడవ స్థానాలను పటిష్టంగా నిలబెట్టుకున్నాయి. అయితే హ్యుందాయ్ ఈ నెలలో ఇప్పటివరకు తన అత్యుత్తమ ప్రదర్శనతో మహీంద్రాతో ఉన్న అంతరాన్ని తగ్గించుకుంది. మరోవైపు కియా ఇండియా ఏప్రిల్ నెలలో రెండవ తరం కియా సెల్టోస్, సోనెట్‌లకు లభించిన భారీ డిమాండ్?తో కంపెనీ చరిత్రలోనే అత్యధిక హోల్‌సేల్ విక్రయ గణాంకాలను నమోదు చేసింది. 1. మారుతి సుజుకి అమ్మకాలు: మొదట మారుతి సుజుకి గురించి మాట్లాడుకుంటే, ఏప్రిల్ 2026లో కంపెనీ దేశీయంగా 187,704 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసింది. ఇది సుజుకి చరిత్రలోనే అత్యధిక నెలవారీ అమ్మకాలు. హ్యాచ్‌బ్యాక్‌లు, సెడాన్‌లు, ూఖఒల వంటి వైవిధ్యభరితమైన వాహనాల శ్రేణితో ఈ కార్ల తయారీ సంస్థ విక్రయాల పరంగా మార్కెట్‌లో తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. కంపెనీకి కాంపాక్ట్, మిడ్-సైజ్ సెగ్మెంట్ అమ్మకాలు 80,659 యూనిట్లుగా ఉన్నాయి. అదే సమయంలో మారుతి "ఆల్టో ఖ10", "వాగన్‌ఆర్", "హా-ప్రెస్సో" వంటి చిన్న కార్లు 16,066 యూనిట్ల విక్రయాలకు దోహదపడ్డాయి. మరోవైపు, ఈ నెలలో మారుతి ఇ-విటారా కూడా 2,006 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఇందులో దాదాపు 85 శాతం అమ్మకాలు దాని పెద్ద 61ని౫్ట్ర బ్యాటరీతో కూడిన వేరియంట్ నుంచే వచ్చాయి. 2. టాటా మోటార్స్ అమ్మకాలు: దేశీయ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ విషయానికి వస్తే, ఏప్రిల్ 2026లో ఈ సంస్థ తన రెండవ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సమయంలో కంపెనీ వాహన -ఎముఖీ) 30.5 శాతం వృద్ధి నమోదైంది. ఏప్రిలమ్మకాలు ఇప్పుడు దానెక్సాన్, పంచ్ వంటి మోడళ్లకు ఉన్న బలమైన డిమాండ్?తో టాటా మోటార్స్ అమ్మకాలు మరింత ఊపందుకుంటున్నాయి. ఈ మోడలో మొత్తం జుఎ (ఎలక్ట్రిక్ వాహనాల) విక్రయాలు 9,150 యూనిట్లుగా నమోదయ్యాయి. 3. మహీంద్రా ఇ మహీంద్రా అమ్మకాలు: ఏప్రిల్ 2025లో విక్రయించిన 52,330 యూనిట్లతో పోలిస్తే, ఏప్రిల్ 2026లో మహీంద్రా ఇ మహీంద్రా 56,331 యూనిట్ల దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ఇది గతేడాదితో పోలిస్తే 8 శాతం పెరుగుదలను సూచిస్తుంది. అయితే మార్చి 2026లో విక్రయించిన 60,272 యూనిట్లతో పోలిస్తే, కంపెనీ అమ్మకాలు 6.5 శాతం తగ్గాయి. కంపెనీ గత నెలలోనూ తన మూడో స్థానాన్ని నిలబెట్టుకుంది. టాటా మోటార్స్‌తో దాని అంతరం స్వల్పంగానే ఉంది. దీంతో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న తీవ్రమైన పోటీ యథాతథంగా కొనసాగుతోంది. ఈ సంస్థ విక్రయాల వృద్ధికి ప్రధానంగా దాని ూఖఒ శ్రేణి ఊతమిస్తోంది. ఇందులో మహీంద్రా స్కార్పియో, థార్, శఖఒ రేంజ్ వంటి మోడళ్లు అమ్మకాలను ముందుకు తీసుకెళ్తున్నాయి. 4. హ్యుందాయ్ మోటార్స్ అమ్మకాలు: దక్షిణ కొరియా వాహన తయారీ సంస్థ హ్యుందాయ్, ఏప్రిల్ 2026లో దేశీయంగా 51,902 యూనిట్ల అమ్మకాలను నమోదు చేసి, తన నాలుగవ స్థానాన్ని నిలబెట్టుకుంది. హ్యుందాయ్ క్రెటా, వెన్యూ, ఎక్స్టెర్ వంటి కీలక మోడళ్లు కంపెనీ అమ్మకాల గణాంకాలలో కీలక పాత్ర పోషించాయి. అంతేకాకుండా, హ్యుందాయ్ గ్రాండ్ ఆ10 నియోస్, ఆ20 వంటి హ్యాచ్‌బ్యాక్‌లకు ఉన్న గిరాకీ కూడా స్థిరంగా కొనసాగింది.

గత నెలలో, హ్యుందాయ్ వెన్యూ అద్భుతమైన పెర్ఫార్మెన్స్?ను కనబరిచింది. 12,420 యూనిట్లతో హ్యుందాయ్ చరిత్రలోనే అత్యధిక నెలవారీ దేశీయ అమ్మకాలను నమోదు చేసింది. ప్రధానంగా ఈ మోడల్ ఇటీవల పొందిన 5-స్టార్ భారత్ చీజ్యూూ భద్రతా రేటింగ్ కారణంగానే ఇది సాధ్యమైందని హ్యుందాయ్ మోటార్ పేర్కొంది. 5. టయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్: టయోటా అమ్మకాల గణాంకాలను క్లావిస్ కూడా మొత్తం విక్రయాలను పెంపొందించడంలో తన వంతు తోడ్పాటును కొనసాగించింది.

# శ్రీ పరశురామేశ్వర స్వామివారిని దర్శించుకున్న శివ స్వామీజీ



### ఘనంగా స్వాగతం పలికిన ఆలయ చైర్మన్, కార్యనిర్వహణాధికారి

**విజయవాడ, ఆగస్టు 6 (ప్రజావాణి):** శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానాన్ని పరమ పూజ్య శ్రీ శ్రీ శివ స్వామీజీ దర్శించుకున్నారు. విజయవాడకు చెందిన శివశక్తి పీఠం నుంచి స్వామీజీ స్వామివారి దర్శనార్థం ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు, కార్యనిర్వహణాధికారి స్వామీజీకి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్న శివ స్వామీజీకి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చైర్మన్ బత్తల గిరి నాయుడు, కార్యనిర్వహణాధికారి స్వామీజీతో భేటీ అయి ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యత, ఆధ్యాత్మిక విశేషాలను వివరించారు. అనంతరం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానం విశిష్టతను తెలియజేసే పుస్తకాన్ని స్వామీజీకి బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు ఆగస్టు 21 లేదా 28నా పండితులు ఏం చెబుతున్నారు?





పరమ పవిత్రమైన శ్రావణ మాసంలో సిరులు కురిపించే వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు తప్పకుండా ఆచరిస్తారు. సాధారణంగా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం సంప్రదాయం. అయితే ఈ ఏడాది శ్రావణ మాసంలో 5 శుక్రవారాలు ఉన్నాయి. ఈ సందర్భంగా వరలక్ష్మీ వ్రతం ఎప్పుడు ఆచరించాలి అనే విషయంలో కొంత గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలో అసలు వరలక్ష్మీ వ్రతం గురించి శాస్త్రం ఏమి చెబుతోంది? ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని ఎప్పుడు ఆచరించాలి? పండితులు ఏమి చెబుతున్నారు? తదితర ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

**వరలక్ష్మీ వ్రతం విశిష్టత**

ఏడాది మొత్తం మహిళలు ఎదురు చూసే వరలక్ష్మీ వ్రతం శ్రావణ మాసంలోనే వస్తుంది. ఈ సందర్భంగా మహిళలు వరాలు ప్రసాదించే వరలక్ష్మీదేవిని కలశంలో ఆవాహన చేసి, షోడశోపచార పూజ, అష్టోత్తర శతనామ పూజలు, తోరపూజ, ముత్తైదువులకు వాయనాలు ఇవ్వడం, తాంబూలదానం మొదలైన కార్యక్రమాలతో ఈ వ్రతాన్ని నిర్వహిస్తారు. కుటుంబ అభివృద్ధి, సుమంగళితనం, సంతాభివృద్ధి, సిరిసంపదలు, యోగక్షేమాల కోసం సుమంగళి స్త్రీలు ఈ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. అయితే ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతం తేదీపై కొంత గందరగోళం నెలకొన్న నేపథ్యంలో ఏ రోజు ఈ వ్రతాన్ని ఆచరించాలి? పండితులు ఏమి చ? అనే వివరాలు ఇప్పుడు చూద్దాం.

**పౌర్ణమి ముందు శుక్రవారం**

తెలుగు పంచాంగం ప్రకారం సాధారణంగా శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండవ శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని స్కంద పురాణంలో వివరించి ఉంది. అయితే ఈ ఏడాది శ్రావణ మాసంలో 5 శుక్రవారాలు రావడం వల్ల వరలక్ష్మీ వ్రతం విషయంలో కొంత సందిగ్ధత నెలకొంది.

**రెండో శుక్రవారమా! పౌర్ణమి ముందు శుక్రవారమా!**

ఆగస్టు 21, శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం. సాధారణంగా ఎవరైనా ఈ రోజునే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. అయితే ఆగస్టు 28, పౌర్ణమి తిథి, శ్రావణ మాసం మూడో శుక్రవారం రెండూ కలిసి రావడం వల్ల ఈ గందరగోళం ఏర్పడింది. పౌర్ణమికి ముందు శుక్రవారం అయినా పౌర్ణమితో కూడిన శుక్రవారం అయిన ఒకటే అని శాస్త్రం చెబుతోంది. ఈ క్రమంలో ఆగస్టు 28 నే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు.

**ఈ ఏడాది ప్రత్యేకం**

శ్రీ వరలక్ష్మీ వ్రత నిర్ణయంలో ఈ ఏడాది కొంత ప్రత్యేకత ఉంది. శ్రావణ పౌర్ణమి తిథి శుక్రవారాన్ని స్పృశించడం వల్ల ధర్మనిర్ణయంలో పేర్కొన్న 'నోపాంతే భార్గవాదినే' అనే నియమం ప్రకారం పూర్ణిమ తిథి వచ్చిన శుక్రవారం రోజునే వరలక్ష్మీ వ్రతం ఆచరించవచ్చనే నియమం వర్తిస్తుంది. ఆ ప్రకారంగా చూస్తే ఆగస్టు 28 నే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పంచాంగ కర్తలు స్పష్టం చేస్తున్నారు. అయితే ఇక్కడ ఒక విషయాన్ని తప్పక గుర్తుంచుకోవాలి.

**శృంగేరి పీఠంలో ఇలా**

శృంగేరి శ్రీ శారదా పీఠం సంప్రదాయంలో వరలక్ష్మి వ్రతానికి సంబంధించిన ప్రధాన పూజలు, వ్రతం సాయంకాలం ఆచరిస్తారు. అయితే ఆగస్టు 28 న పూర్ణిమ తిథి సాయంత్రానికి లేనందున ఈ సంప్రదాయాన్ని అనుసరించి సాయంకాలం వ్రతం ఆచరించే వారు ఆగస్టు 21, రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు. ఉదయం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించే వారు మాత్రం ఆగస్టు 28, మూడో శుక్రవారం రోజునే వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నారు. ఈ విధంగా ఈ సంవత్సరం రెండు ఆచరణ విధానాలు ఉండడం వలన కొంత ప్రత్యేకత నెలకొంది.

**అన్ని శుక్రవారాలు ఆచరణ యోగ్యమే!**

అయితే ఈ సందర్భంగా ఒక విషయం గుర్తుంచుకోవాలి. శ్రావణ మాసంలో వచ్చే ఏ శుక్రవారం రోజైనా వరలక్ష్మీ వ్రతం నోచుకోవడం శాస్త్ర సమ్మతమే! కాబట్టి అనవసర గందరగోళాలు, భయాలు పక్కన పెట్టి మనకు వీలు కుదిరిన శుక్రవారం రోజు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిద్దాం. భక్తితో చేసే పూజలు స్వీకరించడానికి, వరాలు కురిపించడానికి ఆ సిరుల తల్లి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. కావాల్సిందల్లా నిర్మలమైన భక్తిశ్రద్ధలు మాత్రమే!

**మనం కూడా ఈ ఏడాది వరలక్ష్మీ వ్రతాన్ని**

పండితులు, పంచాంగ కర్తలు చెప్పిన సూచనలుఅనుసరించి సాయంకాలం వ్రతం ఆచరించే వారు ఆగస్టు 21, రెండవ శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలని పండితులు చెబుతున్నారు. ఉదయం వరలక్ష్మీ వ్రతాన్ని పాటిస్తూ జరుపుకుందాం. ఆ శ్రీలక్ష్మీదేవి అనుగ్రహంతో సిరిసంపదలు పొందుదాం.

**ఓం శ్రీ మహాలక్ష్మి దేవ్యై నమః**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఆసియాలో బెస్ట్ టెస్ట్ కెప్టెన్ కోహ్లీ..



క్రికెట్‌లో టెస్టు ఫార్మాట్‌కు ఎంతో ప్రత్యేకత ఉంది. వన్డే, టీ20లతో పోలిస్తే టెస్టుల్లో మ్యాచులు గెలవడం భిన్నం. ఆట సాగే ఐదు రోజులు ఆధిపత్యం చలాయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఒక్కోసారి ఒక సెషన్ ఆట గమనాన్నే మార్చేస్తుంది. అయితే కొందరు సారథులు మాత్రం.. జట్టుకు వరుసగా విజయాలు అందిస్తూ రికార్డులు క్రియేట్ చేశారు. వెస్టిండీస్‌తో రెండో టెస్టులో గెలవడం ద్వారా పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్.. తన జట్టును 8 వరుస ఓటముల తర్వాత విదేశీ గడ్డపై టెస్టు మ్యాచులో గెలిపించాడు. ఈ జాబితాను పరిశీలిస్తే, భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. విరాట్ కోహ్లీ నేతృత్వంలో టీమిండియా ఏకంగా 40 టెస్టు మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. దీంతో రన్ మెషిన్.. ఆసియాలోనే అత్యంత విజవంతమైన సారథిగా నిలిచాడు. ఈ లిస్ట్‌లో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ 27 విజయాలతో రెండో స్థానంలో ఉన్నాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మిస్బా-ఉల్-హక్ 26 విజయాలతో మూడో స్థానంలో నిలవగా, టీమిండియా మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 21 విజయాలతో నాలుగో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఆ తర్వాత శ్రీలంక దిగ్గజాలు సనత్ జయసూర్య (18), మహేల జయవర్ధనే (18) సంయుక్తంగా తదుపరి స్థానాల్లో ఉన్నారు.ఇక టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ సారథ్యంలో భారత్.. 12 టెస్టు మ్యాచులలో విజయం సాధించింది.

# వన్డే వరల్డ్ కప్ రేసులో భువీ, షమీ





టీమిండియా సీనియర్ పేసర్లు భువనేశ్వర్ కుమార్ , మహమ్మద్ షమీలు 2027 వన్డే ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకుంటారా అనే విషయంపై జోరుగా చర్చ జరుగుతోంది. కొందరు వారికి ఆ సామర్థ్యం ఉందని పేర్కొంటున్నారు. మరికొందరేమో అది సాధ్యం కాదని పేర్కొంటున్నారు. తాజాగా ఇదే విషయంపై టీమిండియా మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా మాట్లాడాడు. వన్డే ప్రపంచకప్ ప్రణాళికల్లో భాగం కావాలంటే వీరిద్దరూ రంజీ ట్రోఫీ వంటి సుదీర్ఘ ఫార్మాట్లు ఆడటం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్‌లో ఆర్సీబీ విజయాలో భువీ కీలక పాత్ర పోషించినప్పటికీ, కేవలం టీ20లలో 4 ఓవర్లు బౌలింగ్ చేయడం ద్వారా వన్డే ప్రపంచకప్‌కు సిద్ధం కావడం సాధ్యపడదన్నాడు.భువనేశ్వర్ జనవరి 2024 నుంచి ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు, అలాగే డిసెంబర్ 2023 నుంచి లిస్ట్-ఎ మ్యాచ్‌లు ఆడలేదని చోప్రా గుర్తు చేశాడు. వన్డే క్రికెట్‌లో మ్యాచ్‌కు 10 ఓవర్లు బౌలింగ్ చేయడంతో పాటు 50 ఓవర్ల పాటు ఫీల్డింగ్ చేయాల్సి ఉంటుందని చెప్పాడు. అందుకు తగిన ఫిట్‌నెస్ సాధించాలంటే రంజీ మ్యాచ్‌లు ఆడటం తప్పనిసరి అని విశ్లేషించాడు. బీసీసీఐ సెలెక్టర్లు భువీని వరల్డ్ కప్ రేసులో ఉంచాలనుకుంటే, ఇప్పటి నుంచే అతడిని జట్టులోకి తీసుకుని వరుస సిరీస్‌లలో అవకాశం ఇవ్వాలని సూచించాడు. మరోవైపు, మహమ్మద్ షమీ పరిస్థితి భువీ కంటే కాస్త మెరుగ్గా ఉందని చోప్రా పేర్కొన్నాడు. షమీ ఇటీవలే రంజీ ట్రోఫీలో పాల్గొని 37 వికెట్లు పడగొట్టాడని, త్వరలో దులీప్ ట్రోఫీలో కూడా ఆడనున్నందున అతనికి ఫిట్‌నెస్ పరంగా మెరుగైన అవకాశం ఉందని చెప్పాడ. అయినప్పటికీ, ఐపీఎల్‌లో వ్యక్తిగత ప్రదర్శనల విషయానికి వస్తే షమీ కంటే భువనేశ్వర్ కుమారే కొంత ముందంజలో ఉన్నాడని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. రాబోయే వెస్టిండీస్ వన్డే సిరీస్ ద్వారా టీమిండియా మేనేజ్‌మెంట్ ఆలోచనలపై స్పష్టత వస్తుందని ఆకాశ్ చోప్రా అన్నాడు. సెలెక్టర్లు ఈ ఇద్దరిలో ఒకరిని మాత్రమే ఎంపిక చేసే అవకాశం ఉందని, అసలు ఇద్దరినీ తీసుకోకపోతే వారి కెరీర్ ముగిసినట్లేనని వివరించాడు. కాగా, భువనేశ్వర్ కుమార్ భారత్ తరఫున చివరిగా జనవరి 2022లో వన్డే ఆడగా, షమీ చివరిసారిగా గతేడాది జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో కనిపించాడు.

# ఐదుగురు ఆటగాళ్లను వదిలేయనున్న సీఎస్‌కే




ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తీవ్రంగా నిరాశపర్చింది. పేలవమైన ఆటతీరుతో 14 మ్యాచ్‌ల్లో 6 మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 8వ స్థానంలో నిలిచింది. ఆటగాళ్ల గాయాలు.. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ గైర్హాజరీతో పాటు ఓవర్‌సీస్ ఆటగాళ్ల వైఫల్యం సీఎస్‌కే పతనాన్ని శాసించింది. బౌలింగ్ వైఫల్యం కూడా జట్టు ఓటములకు కారణమైంది.ఈ క్రమంలోనే వచ్చే సీజన్‌కు ఈ బలహీనతల్లేని బలమైన జట్టును సిద్ధం చేయడంపై సీఎస్ ఫోకస్ పెట్టింది. ఐపీఎల్ 2027 మినీ వేలం ఈ ఏడాది నవంబర్‌లో లేదా డిసెంబర్ తొలి వారంలో జరిగే అవకాశం ఉంది. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను సీఎస్‌కే వదిలేయాలనుకుంటుంది. ముఖ్యంగా ఐదుగురు ఆటగాళ్లను సీఎస్‌కే రిలీజ్ చేయనుంది.ఐపీఎల్ 2027 సీజన్‌లో మహేంద్ర సింగ్ ధోనీ ఆడుతాడా? లేదా? అనేదానిపై క్లారిటీ లేదు. అటు ఫ్రాంచైజీ కానీ ఇటు ధోనీ కానీ స్పష్టత ఇవ్వలేదు. మోకాలి గాయం కారణంగా ఐపీఎల్ 2026 సీజన్‌లో ధోనీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. ప్రస్తుతం ధోనీ వయసు 45 ఏళ్ల. వచ్చే ఏడాది అతను ఆడటం కష్టంగానే కనిపిస్తోంది. సీఎస్‌కే మెంటార్‌గా ధోనీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. అదే జరిగితే.. సీఎస్‌కే రిలీజ్ లిస్ట్‌లో ధోనీ పేరు ముందువరుసలో ఉండనుంది.బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబేకు సీఎస్‌కే ఉద్వాసన పలకవచ్చు. హార్దిక్ పాండ్యా కోసం సీఎస్‌కే తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఇప్పటికే ట్రేడ్ డీల్ కోసం చర్చలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. హార్దిక్ కోసం శివమ్ దూబేను వదులుకునేందుకు సీఎస్‌కే సుముఖత వ్యక్తం చేసినట్లు కూడా తెలిసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శివమ్ దూబే ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. 13 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేసినా.. బౌలింగ్‌లో 5 ఓవర్లు మాత్రమే వేసి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఆల్‌రౌండర్ పాత్రను సరిగ్గా పోషించడం లేదు.తరుచూ గాయాలతో ఇబ్బంది పడే ఖలీల్ అహ్మద్‌కు కూడా సీఎస్‌కే గుడ్‌బై చెప్పే అవకాశం ఉంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై ఓటములకు ఖలీల్ అహ్మద్ ప్రధాన కారణమయ్యాడు. గాయంతో సీజన్ మధ్యలోనే తప్పుకున్న అతను ఐదు మ్యాచ్‌లు 8.60 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి మరో ఇండియన్ పేసర్‌ను తీసుకోవాలనే ఉద్దేశంలో సీఎస్‌కే ఉంది.రూ.14.20 కోట్ల భారీ ధరతో జట్టులోకి వచ్చిన ఈ యువ ఆల్‌రౌండర్ అంచనాలను అందుకోలేకపోయాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో 6 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 45 సగటుతో 90 పరుగులే చేశాడు. బౌలింగ్‌లో 2 ఓవర్లు వేసి 12.50 ఎనామీతో పరుగులిచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే అతన్ని వదిలేసి ఇండియన్ ఆల్‌రౌండర్‌ను కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది. ఈ సౌతాఫ్రికా యువ బ్యాటర్‌ను కూడా సీఎస్‌కే వదిలేయనుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన బ్రెవిస్ 18.88 సగటుతో 151 పరుగులే చేశాడు. అతని వైఫల్యం జట్టు పతనాన్ని శాసించింది. ముఖ్యంగా మిడిలార్డర్‌ను బలహీనంగా మార్చింది. ఈ క్రమంలోనే అతన్ని వేలంలోకి వదిలేసి కత్తిలాంటి ఓవర్‌సీస్ ఆటగాడిని కొనుగోలు చేయాలని సీఎస్‌కే భావిస్తోంది.

# శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయం



శ్రీలంకతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు ముందు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. సరిగ్గా వామప్ మ్యాచ్‌కు ముందు రోజు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చేతి వేలికి గాయమైంది. నెట్ సెషన్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తుండగా.. శుభ్‌మన్ గిల్ బొటన వేలికి బంతి బలంగా తాకింది. దాంతో నొప్పితో శుభ్‌మన్ గిల్ విలవిలాడాడు. బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను ఆపేసి ఫిజియోల సాయంతో ప్రథమ చికిత్స చేయించుకున్నాడు.సుదీర్ఘ విరామం తర్వాత టీమిండియా రెడ్ బాల్ ఫార్మాట్‌కు సిద్ధమైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2027లో భాగంగా రెండు టెస్ట్‌ల సిరీస్ కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లింది. మంగళవారమే అక్కడికి చేరుకున్న భారత్.. బుధవారమే తమ సన్నహకాలను ప్రారంభించింది. గురువారం నెట్ సెన్సేషన్‌లో శుభ్‌మన్ గిల్ తీవ్రంగా బ్యాటింగ్ సాధాన చేశాడు. అయితే బొటన వేలికి గాయం కావడంతో మెడికల్ సాయం తీసుకున్నాడు. శుభ్‌మన్ గిల్ గాయం పెద్దదా? చిన్నదా? అనేది తెలియాల్సి ఉంది.ఇప్పటికే భారత జట్టును గాయాల బెడద వేధిస్తోంది. నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, జస్‌ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ గాయాలతో ఈ పర్యటనకు దూరమయ్యారు. సాయి సుదర్శన్ ఫిట్‌నెస్ నిరూపించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో దేశవాళీ పేస్ సెన్సేషన్ అకిబ్ నబీకి తొలిసారి టీమిండియా పిలుపు దక్కింది. వాషింగ్టన్ సుందర్ స్థానంలో సరాన్ష్ జైన్ జట్టులోకి వచ్చాడు. శుక్రవారం నుంచి శ్రీలంక ఎలెవన్‌తో కొలంబో వేదికగా భారత జట్టు మూడు రోజుల ప్రాక్టీస్ మ్యాచ్ ఆడనుంది. ఈ సన్నాహక మ్యాచ్‌కు గిల్ దూరమయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆగస్ట్ 15 నుంచి తొలి టెస్ట్ ప్రారంభం కానండగా.. ఆగస్ట్ 23 నుంచి రెండో టెస్ట్ జరగనుంది. ఈ రెండు టెస్ట్‌ల సిరీస్ టీమిండియాకు అత్యంత కీలకం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఆశలు సజీవంగా ఉండాలంటే..ఈ సిరీస్ గెలవడం టీమిండియాకు ముఖ్యం. శుభ్‌మన్ గిల్ దూరమైతే భారత విజయవకాశాలపై ప్రభావం పడనుంది. ప్రస్తుతం జట్టులో అత్యంత నిలకడగా టెస్ట్‌ల్లో రాణించే ఏకైక బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మాత్రమే.

# వాలీబాల్ అభివృద్ధికి బ్లాక్‌హాక్స్ ప్రణాళిక

విజయవాడ : జాతీయ స్థాయిలో నాణ్యమైన వాలీబాల్ క్రీడాకారులను తయారు చేసేందుకు పీవీఎల్ ఓపెన్ ట్రయల్స్, అండర్-21 ఆటగాళ్ల సెలక్షన్స్‌తో పీవీఎల్ ఫ్రాంఛైజీ హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ముందుకొచ్చింది. గురువారం విజయవాడలోని వీఆర్ సిద్ధార్థ యూనివర్సిటీలో నిర్వహించిన ట్రయల్స్‌కు అండర్-21 విభాగంలో 105 మంది, పీవీఎల్ ఓపెన్ విభాగంలో 40 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఓపెన్ ట్రయల్స్‌లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను ఈనెల 17న గోవాలో జరిగే ఆటగాళ్ల వేలం జాబితాలో చేర్చనున్నారు. పీవీఎల్ ఓపెన్ ట్రయల్స్ ప్రారంభోత్సవానికి ఏపీ క్రీడా శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్, శాప్ చైర్మన్ ఎ.రవి నాయుడు , కెఎస్‌జి వ్యవస్థాపకుడు, హైదరాబాద్ బ్లాక్ హాక్స్




యజమాని అభిషేక్ రెడ్డి కంకణాల, వాలీబాల్ క్రీడాకారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

మన ప్రజావాణి తెలుగు డైలీ
శుక్రవారం, ఆగస్టు 07, 2026



# చకచకా రాకా మూవీ షూటింగ్

## మెటర్నిటీ బ్రేక్‌లో దీపికా పడుకొణె

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పడుకొణె ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూ కుటుంబంతో సమయం గడుపుతున్నారు. అయితే ఆమె మెటర్నిటీ బ్రేక్ కారణంగా అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'రాకా' షూటింగ్‌కు ఆటంకం ఏర్పడుతుందనే ప్రచారం జరుగుతున్న వేళ, చిత్రబృందం అందుకు పూర్తి భిన్నంగా ముందుకు సాగుతున్నట్లు సమాచారం. సినీ వర్గాల సమాచారం ప్రకారం, దీపికా మెటర్నిటీ బ్రేక్‌ను ముందుగానే దృష్టిలో పెట్టుకుని చిత్రబృందం షూటింగ్ షెడ్యూల్‌ను ఎంతో కచ్చితంగా ఎ÷-లాన్ చేసింది. ఆమె అందుబాటులో ఉన్న సమయంలోనే ఎక్కువ భాగం సన్నివేశాలను పూర్తి చేయడంతో ప్రస్తుతం షూటింగ్ ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగుతోంది. దీపికా విరామంలో ఉన్న రోజుల్లో ఇతర ప్రధాన నటీనటులతో చిత్రీకరణ నిర్వహిస్తూ ఒక్క రోజు కూడా వృథా కాకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం దీపికా పడుకొణెకు సంబంధించిన షూటింగ్ దాదాపు పూర్తయినట్లు సమాచారం. చిన్న సన్నివేశాలు మాత్రమే ఉండగా, వాటిని తర్వాతి దశలో చిత్రీకరించే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆమె వ్యక్తిగత జీవితానికి, సినిమా నిర్మాణానికి మధ్య ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మేకర్స్ పక్కా ప్లానింగ్ చేసినట్లు తెలుస్తోంది. 'రాకా' సినిమాలో దీపికా పడుకొణె పాత్ర కథకు అత్యంత కీలకమని సమాచారం. ఆమె పాత్ర చుట్టూనే కథలో ప్రధాన మలుపులు తిరుగుతాయని టాక్ వినిపిస్తోంది. అందుకే షూటింగ్ ప్రారంభ దశలోనే ఆమె సన్నివేశాలకు ప్రాధాన్యం ఇచ్చి పూర్తి చేసినట్లు తెలుస్తోంది. భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో 'రాకా' ఒకటిగా నిలిచింది. భారీ తారాగణం, హై టెక్నికల్ స్టాండర్డ్స్, భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. షూటింగ్ అనుకున్న షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుండటంతో, సినిమా విడుదల కూడా నిర్ణయించిన సమయానికే జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

-------------




# నవంబర్ 6న రామాయణ విడుదల

## అధికారికంగా ప్రకటించిన చిత్ర బృందం




నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ స్థాయిలో తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'ను ప్రకటించినప్పుడే రెండు భాగాల విడుదల ఎప్పుడనేది చిత్రబృందం వెల్లడించింది. ఈ ఏడాది దీపావళి కానుకగా.. మొదటి భాగాన్ని, వచ్చే ఏడాది దీపావళికి రెండో పార్ట్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ తెలిపారు. తాజాగా మొదటి భాగం అధికారిక విడుదల తేదీని చిత్ర నిర్మాణ సంస్థ ప్రకటించింది. నవంబర్ 6న రామాయణను ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలుపుతూ పోస్ట్ పెట్టింది అదే రోజున రణ్‌బీర్ కుమార్తె రాహా పుట్టినరోజు కావడంతో ఈ తేదీ ఆయనకు మరింత ప్రత్యేకం కానుంది. ఇక ఈసినిమాలో మండోదరి పాత్రలో కాజల్ కనిపించనున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఈ చిత్రం గురించి మాట్లాడారు. ఇది ఎంతో గొప్పగా రూపొందుతోందని.. ప్రపంచదేశాలకు మన సంస్కృతిని తెలియజేయడానికి రామాయణ సరైన కథ అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందే కథలను సృష్టించగల సామర్థ్యం భారతీయ సినిమాకు ఉందని చెప్పారు. రూ.4000కోట్లతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో రాముడిగా రణ్‌బీర్ నటించగా.. సీతగా సాయిపల్లవి, రావణుడి పాత్రలో యశ్ కనిపించనున్నారు. ఇటీవల ట్రైలర్‌ను విడుదల చేయగా అది విజువల్ వండర్‌గా యూట్యూబ్ ట్రెండిగ్‌లో నిలిచింది.

## 'వారణాసి'కి తప్పని లీకుల బెడద..

# భారీ యాక్షన్ క్లిప్ లీక్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వారణాసి'. ఈ సినిమాకు సంబంధించిన ఓ భారీ యాక్షన్ సన్నివేశం తాలూకు వీడియో క్లిప్ ఒకటి సోషల్ మీడియాలో లీకైంది. ఆగస్టు 8న మహేశ్ బాబు పుట్టినరోజుకు కొద్దిరోజుల ముందే ఈ వీడియో బయటకు రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వారణాసి ఘాట్స్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో మహేశ్ బాబు రక్తసిక్తమైన రూపంలో కనిపిస్తున్నారు. ఈ వీడియో ఫుటేజ్ చూసి అభిమానులు ఒకవైపు ఉత్సాహంతో ఊగిపోతూనే, మరోవైపు భద్రతా వైఫల్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఈ వీడియో క్లిప్ అసలైనదేనా? కాదా? అనే విషయంపై చిత్రబృందం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ ప్రాజెక్టుకు లీకుల బెడద ఇదే మొదటిసారి కాదు. గతంలో సినిమా సెట్స్‌కు సంబంధించిన ఫొటోలు, కీలకపాత్రధారి పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్, చివరికి అనౌన్స్‌మెంట్ మెటీరియల్‌కు సంబంధించిన భాగాలు కూడా అధికారిక ప్రకటనకు ముందే ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. తాజా లీక్‌తో ఈ సమస్య మరోసారి తెరపైకి వచ్చింది. సెట్‌లో మరింత కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని అభిమానులు కోరుతున్నారు. రాజమౌళితో మహేశ్ బాబు చేస్తున్న ఈ తొలి చిత్రం ఒక గ్లోబ్-స్పానింగ్ అడ్వెంచర్‌గా ఉండబోతోంది. ఇందులో ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పవిత్ర నగరం కాశీలో ప్రారంభమయ్యే ఈ కథ, టైమ్ ట్రావెల్ నేపథ్యంతో అంటార్కిటికా, ఆఫ్రికా, ప్రాచీన రోమ్ వంటి ప్రాంతాలకు సాగుతుందని రాజమౌళి గతంలోనే వెల్లడించారు. ఇప్పటికే సినిమా షూటింగ్ 80 శాతం పూర్తయినట్లు సమాచారం. ప్రధాన యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కూడా ముగిసింది. కీలక భాగాలను ఐమ్యాక్స్ కెమెరాలతో చిత్రీకరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం చిత్రీకరణ, పోస్ట్-ప్రొడక్షన్ పనులను ఏకకాలంలో జరుపుతూ, 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# గత సినిమాలతో గుణపాఠం నేర్చుకున్నా

## ప్రేక్షకులు ఆదరించే కథలకు ప్రాధాన్యం ఇస్తా: వరుణ్ తేజ్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన వరుస ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన గత సినిమాల పరాజయాలపై వరుణ్ తేజ్ ఎంతో నిజాయితీగా స్పందించారు. 'మట్కా', 'ఆపరేషన్ వాలెంటైన్', 'గాండీవధారి అర్జున' వంటి చిత్రాలు ఎందుకు ఆశించిన ఫలితాన్ని అందుకోలేక పోయాయో తనదైన విశ్లేషణ చేశారు. భారీ అంచనాల మధ్య విడుదలైన 'మట్కా' సినిమాపై మొదటి నుంచే ప్రేక్షకుల్లో పెద్దగా ఆసక్తి కనిపించలేదని వరుణ్ తెలిపారు. ట్రైలర్ విడుదలైన తర్వాత వచ్చిన స్పందన చూసి, తన నుంచి ప్రేక్షకులు అలాంటి సీరియస్ కథలను ఆశించడం లేదనే విషయం అర్థమైందన్నారు. సినిమాలోని కంటెంట్ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే స్థాయిలో లేకపోవడం కూడా పరాజయానికి ప్రధాన కారణమని ఆయన అంగీకరించారు. రొటీన్‌కు భిన్నంగా కొత్త తరహా సినిమాలు చేయాలనే ఉద్దేశంతో 'మట్కా', 'గాండీవధారి అర్జున', 'ఆపరేషన్ వాలెంటైన్' వంటి చిత్రాలు చేశానని వరుణ్ చెప్పారు. అయితే ఆ సినిమాలు కేవలం ఒక వర్గం ప్రేక్షకులకు మాత్రమే నచ్చాయని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయని వెల్లడించారు. ఒక సినిమా చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కలిసి చూసి ఎంజాయ్ చేయగలిగేలా ఉండాలి. ప్రేక్షకులు థియేటర్‌కు వస్తే ముందుగా వినోదాన్నే ఆశిస్తారు. ఆ బేసిక్ పాయింట్‌ను నేను మిస్ అయ్యాను అని వరుణ్ తేజ్ అన్నారు.

గత వైఫల్యాలు తనకు విలువైన పాఠాలు నేర్పాయని, ఇకపై వినోదానికి పెద్దపీట వేసే కథలను ఎంచుకుంటానని చెప్పారు. తన కొత్త చిత్రం 'కొరియన్ కనకరాజు' పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉంటుందని వరుణ్ తేజ్ ధీమా వ్యక్తం చేశారు.



# కింగ్ జాకీ క్వీన్.. మూవీపై ఆసక్తికర అంశం

## అనుష్క కోసం 12 ఏళ్ల క్రితం రాసిన కథగా ప్రచారం

ఈ శుక్రవారం విడుదల కానున్న తెలుగు చిత్రాల్లో 'కింగ్ జాకీ క్వీన్ ' ఒకటి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించిన ఈ పీరియాడిక్ క్రైమ్ డ్రామాపై సినీ వర్గాల్లో మంచి అంచనాలు ఉన్నాయి. ఈ చిత్రానికి మరో ప్రత్యేకత ఏమిటంటే.. ప్రముఖ దర్శకుడు కిరణ్ కుమార్ చివరిసారిగా దర్శకత్వం వహించిన సినిమా ఇదే కావడం. దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తి తరేజా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి నిర్మించారు. ఈ నేపథ్యంలో తాజాగా జరిగిన ప్రమోషనల్ కార్యక్రమంలో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా వెల్లడించిన ఆసక్తికర విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ..

దర్శకుడు కిరణ్ కుమార్ ఈ కథను దాదాపు 12 ఏళ్ల క్రితమే సిద్ధం చేశారని వెల్లడించారు. అప్పట్లో ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో తెరకెక్కించాలని భావించిన కిరణ్ కుమార్, కథానాయిక పాత్ర కోసం స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టిని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రూపొందించారట. అయితే వివిధ కారణాలతో ఆ ప్రాజెక్ట్ అప్పట్లో సెట్స్‌పైకి వెళ్లలేదు. దీంతో సినిమా నిలిచిపోయినా, దర్శకుడు మాత్రం కథను వదిలిపెట్టకుండా కాలానికి అనుగుణంగా మార్పులు చేస్తూ మరింత బలోపేతం చేశారని తెలిపారు. మొదట అనుష్క కోసం రాసిన పాత్ర, కాలక్రమేణా మార్పులు చెంది ఇప్పుడు నటి యుక్తి తరేజా పోషిస్తున్న పాత్రగా రూపుదిద్దుకుందని సమాచారం. దీంతో ఎన్నో ఏళ్లుగా దర్శకుడు మనసులో ఉన్న కథ చివరకు 'కింగ్ జాకీ క్వీన్' రూపంలో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సినిమాతో మరో ఆసక్తికర అంశం కూడా ఉంది. ప్రముఖ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల సోదరుడు శశి ఓదెల ఈ చిత్రంతో హీరోగా సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. తొలి చిత్రంతోనే పీరియాడిక్ క్రైమ్ డ్రామా వంటి విభిన్న కథను ఎంచుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక హీరో దీక్షిత్ శెట్టి కీలక పాత్రలో నటిస్తుండగా, యుక్తి తరేజా కథానాయికగా కనిపించనున్నారు.

# ది ప్యారడైజ్ టీజర్ రిలీజ్..

## ఊర మాస్ లుక్ లో విశ్వరూపం చూపించిన నాని!



నాచురల్ స్టార్ నాని, మాస్ డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ది ప్యారడైజ్'. 'దసరా' వంటి కల్ట్ బ్లాక్‌బస్టర్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ నుంచి తాజాగా అదిరిపోయే టీజర్ విడుదలైంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో నెవర్ బిఫోర్ లుక్‌తో విశ్వరూపం చూపించారు. ప్రచార చిత్రం చూస్తుంటే బాక్సాఫీస్ వద్ద పెద్ద జాతరే జరగబోతోందని అర్థమవుతోంది... విడుదలైన టీజర్ మామూలుగా లేదు. 1980ల కాలం నాటి బ్యాక్‌డ్రాప్‌లో, సమాజంలో అణచివేతకు గురైన వర్గం తమ ఉనికి కోసం చేసే పోరాటానికి నాయకుడిగా నాని కనిపిస్తున్నారు. "ఈ దేశం ఎవరిది? ఈ జాగా ఎవరిది?" అంటూ కత్తులు పట్టుకుని నాని అరిచే అరుపులు మాస్ ఆడియన్స్‌కు ఫుల్ మీల్స్ అని చెప్పాలి. ఇక కండలు తిరిగిన దేహంతో, జడల జుట్టుతో నాని ఇంటెన్స్ అవతార్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. టీజర్‌కి బిగ్గెస్ట్ హైలైట్ మాత్రం ఆ చివర్లో నాని చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్. "ఇరుగు దృష్టి, పొరుగు దృష్టి.. నల్లి గుట్లోన్ దృష్టి, బెదురు గుట్లోన్ దృష్టి..చెడు చూపులన్నీ పోవాలి అన్నీ దూరం కావాలిథూ థూ థూ!అంటూ నాని చెప్పిన తీరు థియేటర్స్ లో పూనకాలు పుట్టించేలా వుంది. ఇక ఆ కలెక్షన్ కింగ్ మోహన్ బాబు గారి స్టైల్, డైలాగ్ చెప్తే ఎలాంటి బేస్ ఉంటుందో, సేమ్ అదే వైబ్‌తో నాని థియేటర్లలో దద్దరిల్లేలా చేశారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com